A-000355

Vc

30th August, 1982

Book - I

(Monday)

8 Bhadra, 1904 S. E.

# THE ANDHRA PRADESH

## LEGISLATURE ASSEMBLY DEBATES

### OFFICIAL REPORT

### CONTENTS


| | | | Pages |
|---|---|---|---|
| 1. | Oral Answers to Questions | ... | 1 |
| 2. | Matter Under Rule 329 | ... | 26 |
| | re : Raid by a gang of robbers on a lorry at Bitragunta Check Post | | |
| | re : Firing on the R. T. C. Staff at Cuddapah. | ... | 28 |
| 3. | Oral Answers to Questions | ... | 33 |
| 4. | Short Notice Questions and Answers | ... | 44 |
| 5. | Business of the House | ... | 54 |
| 6 | Matters under Rule 329 | ... | 56 |
| | re : Irregularities committed by the management of Geetha Vignana Samithi, Nalgonda | | |
| | re ; Dis-respect shown to an Advocate at Chittoor District. | ... | 58 |
| | re : Confiscation of hands by the Co-operative Bank at Thungathurthi, | ... | 70 |
| 7. | Calling Attention Matters | ... | 73 |
| | re : Raid by C. I of Police on the Tribal Village of Bhadrachalam Taluk. | | |
| | re : Non-allotment of Houses at Bodabanda, Yousufguda | ... | 75 |
| 8. | Business of the House | ... | 76 |
| 9. | Papers laid on the Table | ... | 77 |
| 10. | Announcement re : Change of Party. | ... | 77 |
| 11. | Annual Financial Statement (Budget) for 1982-83 Demands for Grants - Administration of Justice Police Administration - Jails administration Fire-Services-Treasury and Accounts-Administration. Pensions - Loans to Government servants and other Miscellaneous loans - Stationery and Printings. | ... | 78 |
| 12. | Extension of time for filling the nominations for Railway Users Advisory Committee. | ... | 92 |
| 13. | Annual Financial Statement (Budget) for 1982-83 Demands for Grants-Administration of Justice etc. (continued). | ... | 92 |



Printed by the Director of Printing, Government of Andhra Pradesh

1987

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

### PRINCIPAL OFFICERS

| | | |
|---|---|---|
| Speaker : | ... | |
| Deputy Speaker : | ... | Sri A Eswara Reddy |
| Panel of Chairmen : | ... | 1. Smt. D. Indira<br>2. Sri D. K.Samarasimha Reddy<br>3. Sri B. Niranjana Rao<br>4. Sri V. Sobhanadreswara Rao<br>5. Sri K. Govinda Rao<br>6. Sri C. N. Reddy |
| Secretary : | ... | Sri E. Sadasiva Reddy |
| Joint Secretary : | ... | Sri D. L. Narasimham |
| Deputy Secretary : | ... | Sri M. Ramanadha Sastry |
| Assistant Secretaries : | ... | 1. Sri S. Purnananda Sastry<br>2. Sri M. Viswanatham<br>3. Sri J. V. Ramana Murthy<br>4. Sri P. Bashaiah<br>5. Sri A. V. G. Krishna Murthy<br>6. Sri M. V. Hanumantha Rao<br>7. Sri N. Pattabhirama Rao<br>8. Sri Habeeb Abdur Rahman |
| Chief Reporter : | ... | Smt. M. V.S. Jayalakshmi |

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
# DEBATES OFFICIAL REPORT

Thirty third Day of the Twelfth Session of the
Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
## MONDAY THE 30th AUGUST, 1982

The House met at Half-Past Eight of the Clock.
(Mr Deputy Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS.

### ALLOTMENT OF HOUSE SITES TO WEAKER SECTIONS IN JANNARAM VILLAGE KOTHAGUDEM. TQ.

321

*9066 (F) -Q.- Sarvasri B. Sitaramaiah (Shujatnagar), Nallappa Reddy, Sreenivasul Reddy (Venkatagiri) .- Will the Minister for Social Welfare be pleased to state :

(a) whether it is a fact that allotment of house sites to the weaker sections has been pending since four years, in Jannaram village, Kothagudem taluk in Khammam district;

(b) whether it is a fact that land acquisition proceedings have been pending with the Tahasildar Kothagudem :

(c) if so, the stage of acquisition proceedings; and

(d) when pattas for house sites will be distributed ?

సాంఘిక సంక్షేమ, హరిజన సంక్షేమ శాఖల మంత్రి (శ్రీ కె. రంగారావు):-

(ఎ) [illegible].

(సి) జన్నారం గ్రామంలోని సర్వే నెంబరులోని 5 ఎకరాల భూమిని సేకరించే నిమిత్తం ముసాయిదా నోటిఫికేషను, ముసాయిదా డిక్లరేషను 3-8-1977న ప్రచురించారు. 8-[illegible]-1981న అవార్డు విచారణ నోటీసును జారీ చేశారు. భూమి యజమాని హైకోర్టులో నం. 1507/82 రిట్ పిటిషను దాఖలుచేసి, భూసేకరణ ప్రొసీడింగులపై స్టే ఉత్తర్వు పొందారు.

(డి) హైకోర్టులో రిట్ పిటిషను పరిష్కారం అయినవెంటనే పట్టాలు, ఇండ్ల స్థలాలు పంపిణి చేస్తారు.

---

*An Asterisk before the name indicates Confirmation by the Members.

శ్రీ బి. సీతారామయ్య :- హైకోర్టులో స్టే పొందిన తరువాత ఆ స్టే వెకేట్ చేయించడానికి కాని ఆ రిట్‌ను ఎర్లియర్‌గా పోస్టు చేయించి డిస్పోజ్ చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

శ్రీ కె. రంగారావు :- రిట్ రాగానే పేరావైజు రిమార్క్సు తయారుచేసి గవర్నమెంటు ప్లీడరుకు పంపించడం జరిగింది. ఇంకా ఆ కేసు విచారణకు రాలేదు. వచ్చినవెంటనే గవర్నమెంటు తగిన చర్య తీసుకొని డిస్పోజ్ చేయడానికి ప్రయత్నం చేస్తారు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :- 1977లో నోటిఫికేషను అయిందని అన్నారు. 1982లో వారు స్టే తెచ్చేవరకు మీరు ఏమిచేస్తున్నారు? స్టే వచ్చిన వెంటనే కౌంటర్ ఎఫిడవిట్ ఫైల్‌చేసి స్టే వెకేషనుకు పెట్టారా? ఎప్పుడు పెట్టారు?

శ్రీ కె. రంగారావు : 1982లో స్టే తీసుకొని రావడం జరిగింది. 3-3-82న వారు స్టే తీసుకొని వచ్చారు. తరువాత వెంటనే 21-7-82న ఎఫిడవిట్ దాఖలు చేయడం జరిగింది. ఇంకా కోర్టుకు విచారణకు రాలేదు. వచ్చిన వెంటనే తప్పకుండా ఈ కార్యక్రమం పూర్తిచేస్తాము.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :- 1977లో డ్రాఫ్ నోటిఫికేషను పబ్లిష్ చేశారని చెప్పారు. డి అండ్ డి ఎప్రూవ్ అయింది, పబ్లిష్ అయింది. ఎవార్డు స్టేజికి 5 సంవత్సరాలు ఎందుకు పట్టింది? 1977లో పబ్లిష్ చేస్తే 1982 వరకు ఎవార్డు పాస్‌చేసి పట్టాలు ఇవ్వకుండా వారు స్టే తెచ్చేవరకు ఎందుకు నిలిపారు?

శ్రీ కె. రంగారావు :- ఇందులో చాలా ప్రొసీజరు ఉంది. వారికి తెలుసు. ముందు బెనిఫిషరీస్ వెరిఫికేషను జరగాలి. తరువాత లాండు ఇనస్పెక్షను జరగాలి. ఆ తరువాత డి అండ్ డి డిక్లరేషను కావాలి. తరువాత ఎవార్డు నోటీసు ఇవ్వడానికి కొంత టైము పడుతుంది. నోటీసు అయిన తరువాత ఎవార్డు పాస్ చేయడానికి కొంత టైము పడుతుంది. ఎప్పుడైతే ఎవార్డు నోటీసు వారి దగ్గరకు వెళ్ళిందో అప్పుడు వారు కోర్టుకు వెళ్ళి స్టే తీసుకొని రావడం జరిగింది. ఫార్మాలిటీసు అబ్జర్వ్ చేసే సందర్భంలో కొంత ఆలస్యం జరిగి ఉండవచ్చును, ఆలస్యం జరిగింది. అయితే నోటీసు ఇచ్చిన తరువాత మాత్రమే వారు స్టేకు వెళ్లాలి. నోటీసు ఇచ్చిన తరువాత వారికి కొంత టైము ఇవ్వాలి. ఇచ్చిన తరువాత ఎవార్డు పాస్ చేయడానికి అవకాశం ఉంటుంది. ఈ సమయంలో వారు స్టే తీసుకొని వచ్చారు. తొందరలో ఇళ్ల స్థలాలు

ఇవ్వాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంది. ఉద్దేశపూర్వకంగా ఈ కార్యక్రమం అలస్యం చేయడం జరుగలేదని నేను గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ కె. వి. ఆర్. ఎస్. పద్మనాభరాజు (ఉత్తరాపల్లి) :- ఇటువంటి కేసులు ఆంధ్రప్రదేశ్‌లో చాలా ఉన్నాయి. కోర్టుకు వెళ్ళిన తరువాత 10 సంవత్సరాలు, 12 సంవత్సరాలకు కాని స్టేలు వెకేట్ కావడం లేదు. అటువంటప్పుడు ఆల్టర్‌నేటివ్ సైటు తీసుకొనడానికి ప్రభుత్వం ఏమైనా ప్రయత్నం చేస్తున్నదా? కలెక్టర్సును అడిగితే స్టే ఉండగా రెండవ సైటుకు వెళ్లకూడదని అంటున్నారు. అటువంటి ఇన్‌స్ట్రక్షన్సు ఏమైనా ఉన్నాయా? లేకపోతే ఆల్టర్‌నేటివ్ సైటు తీసుకోవాలని ప్రభుత్వం ఏమైనా ఆదేశాలు ఇసుందా?

శ్రీ కె. రంగారావు :- కోర్టులో ఆలస్యం జరుగుతున్న మాట వాస్తవమే. అందుకే గవర్నమెంటు ప్రత్యేకంగా ఒక గవర్నమెంటు లాయరును, ఇద్దరు అసిస్టెంట్సును ఈ సంవత్సరం నియమించడం జరిగింది. ప్రత్యేకంగా అడిషనల్ జడ్జి ఈ కార్యక్రమం నిర్వహించడానికి ఇవ్వడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఎక్కడైనా కోర్టుకు వెళ్ళితే అక్కడ ఆల్టర్‌నేటివ్ సైటుకు వెళ్లకూడదనే ఇనస్ట్రక్షన్సు గవర్న మెంటు జారీ చేయలేదు. అటువంటి ఆదేశాలు మా డిపార్టుమెంటునుంచి కాని గవర్న మెంటునుంచి కాని ఏమీ వెళ్ళలేదని మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్) :- చాలా సందర్భాలలో హై కోర్టుకు వెళ్ళి స్టే ఆర్డర్సు తీసుకొని రావడం జరుగుతున్నది. దాని పర్యవసానంగా హరిజనులకు, గిరిజనులకు, బలహీన వర్గాలకు ఇళ్ళ స్థలాలు దొరకడంలో ఆలస్యం జరుగుతున్నది. కనుక న్యాయస్థానాలకు వెళ్లకుండా చేయటకు అవసరమైతే కానిస్టిట్యూషనులో మార్పు చేయుటకు రికమెండు చేస్తారా? న్యాయస్థానానికి వెళ్లకుండా మన చట్టంలో మార్పులు తీసుకొని రావడానికి ప్రయత్నం చేస్తారా? ఇప్పుడు స్టే ఆర్డర్సు తీసుకొని వచ్చిన వాటిని వెంటనే వెకేట్ చేయడానికి ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటుందా?

శ్రీ కె. రంగారావు : గౌరవసభ్యులు శ్రీ విఠల్‌రెడ్డిగారు చెప్పినట్టు కాన్‌స్టిట్యూషనల్‌గా ఈ విధంగా అవకాశం కల్పించడానికి ఏమైనా అవకాశం ఉంటే ప్రభుత్వానికి అభ్యంతరం లేదు. దానిని తప్పకుండా పరిశీలన చేస్తాము. లీగల్‌గా అన్ని కేసులు ఒకే రోజున పరిష్కారం అయ్యే అవకాశం ఉందని నేను అనుకోవడం లేదు. అందుచేత అది అవసరం లేదని నేను అనుకొంటున్నాను. ప్రభుత్వం కూడా త్వరగా ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే అభిప్రాయంతో ఉంది. ప్రభుత్వానికి ఆలస్యం చేయాలనే ఉద్దే

శం లేదు. ఆల్టర్‌నేటివ్ సైటుకోసం వెళ్ళినా లీగల్ లిటిగేషను క్రియేట్ చేగాటమునేది గౌరవసభ్యులందరికి తెలుసు. అటువంటి అవకాశం కలిగించడానికి ఏ మాత్రం అవకాశం ఉన్నా తప్పకుండా ప్రభుత్వం తీవ్రంగా ఆలోచనచేసి చర్య తీసుకొంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. సీతారామయ్య : స్టే పిటీషనుకు కౌంటరు ఎఫిడవిట్ ఫైలు చేసారని అన్నారు. ఎఫిడవిట్ ఫైలు చేసిన తరువాత హియరింగు కోసం ప్రెస్ చేయుటలేదు. దానికి కారణమేమిటి?

శ్రీ కె. రంగారావు . పేరావైజు రిమార్కులు తయారుచేసి కౌంటరు ఎఫిడవిట్‌తో సహా సబ్‌మిట్ చేయడం జరిగింది. గవర్నమెంటు ప్లీడరుకు మేము లెటర్సు పంపించినాము తొందరగా ఎక్స్‌పిడైట్‌చేసి కేసులను డిస్పోజు చేయడానికి చర్యలు తీసుకోవాలని చెప్పి. వారు ప్రయత్నం చేస్తున్నారు. చాలా కేసులు ఉండడంవల్ల కోర్టులో తొందరగా రావడమనేది జరగడం లేదు. మళ్ళీ తొందరగా ఎక్స్‌పిడైట్‌చేసి డిస్పోజు చేయడానికి చర్యలు తీసుకోవాలని గవర్నమెంటు ప్లీడరుకు వ్రాస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. సీతారామయ్య : స్టే పిటిషనుకు కౌంటరు ఎఫిడవిట్ ఫైలు చేసారా లేక రిట్‌పిటిషనుకు కౌంటర్ ఎఫిడవిట్ ఫైలు చేసారా?

శ్రీ కె. రంగారావు : మాకు ఉన్న సమాచారం ప్రకారం పేరావైజు రిమార్కులు తయారు చేసి ఎఫిడవిట్ దాఖలు చేసారు. స్టే వెకేట్ చేయాలని దాని అర్థం. స్టే వెకేట్ చేసి డిస్పోజ్ చేయాలని దాని ఉద్దేశం అని నేను అనుకుంటున్నాను.

**Mr. Sitaramaiah is a lawyer. He knows very well than myself.**

## AMOUNT SANCTIONED TO SC, ST AND BC. STUDENTS IN HOSTELS UPTO SECONDARY SCHOOL LEVEL

**322—**

***9961— (M) — Q —Smt G Dhanasuryavathi (Nidumolu,) Smt. M Swarajyam, (Thungathurthy.) Sri K, Satyanarayana, (Repalle) Sri M. Omkar (Narasampet) :—Will the Minister for Social Welfare be pleased to state.**

(a) the amount spent monthly on each boarder of S.C.S.T. and B.C. hostels upto Secondary School level;

(b) the amount sanctioned for each college student who is a boarder of the student managed hostal every month ;

(c) the scholarship amount given to each S.C. S.T. and B.C. students up-to secondary school level who is not a boarder ;

(d) the scholarship amount given to each S.C. S.T. and B.C. student at college level who is not a boarder ; and

(e) the fecility given for E.B.C. student at Secondary School and College level as a hostel boarber and non-hosteler ?

సాంఘిక సంక్షేమ హరిజన సంక్షేమ శాఖల మంత్రి శ్రీ కె. రంగారావు :-

(ఎ. బి. సి. డి. ఇ) సమాధానం సభా సమక్షంలో ఉంచబడింది.

THE INFORMATION IS PLACED ON THE TABLE OF THE HOUSE

(a) The amount spent monthly on each boarder of SC ST and BC hostels upto Secondary School level ?

A—

The amount spent monthly on each boarder of SC, ST and BC hostel upto Secondary School level is as follows :

1. Diet charges — Rs. 85/— per month.
2. Cosmetic charges — Rs. 4/— p.m. per boy boarder
   Rs. 5/— p.m. per girl boarder upto VIIth class.
   Rs. 10/— p.m. per girl boarder of VIIIth class and above.

(b) The amount sanctioned for each college student who is boarder of the student managed hostal every month?

A—

Rs. 135/— p.m. is sanctioned for the boarders of Scheduled Caste, Scheduled Tribe and Backward Class students in student managed hostels;

(c) The scholarship amount given to each SC, ST and BC student upto secondary school level who is not a boarder?

The scholarships are given to each SC, ST and BC student upto Secondary School level who is not a boarder is as follows :

| SC | ST | BC |
|---|---|---|
| 1) RS. 30/-p a. per boarder to the students studying in Ist and IInd Classes. This amount is being paid in the shape or two pairs of dresses, stationary etc. | For Class I-Rs. 20/-p.a. per student. For classes II to VIIth-Rs. 50/-p.a. per student. For Classes VIIIth to Xth.-Rs. 70/- p. a. per student. | I & II Class Rs. 30/-p.a. III & IVth Class Rs. 45/-p.a. Vth to VIIIth Class-Rs. 50/-p.a. IX & X Class-Rs. 70/-p.a |
| 2) Rs. 45/-p a. to the students studying in classes IIIrd to VIIIth classes. | | |
| 3) Rs. 85/-p.a. to the students studying in classes IXth & Xth classes. | | |

(d) The scholarship amount given to each SC, ST and BC student at college level who is not a boarder ?

A—

Non-Residential scholarships to Post-matric SC & ST students are sanctioned towards maintenance charges at the rate prescribed in Government of India Post-matric scholarships Regulations which are as follows :

| Course of study | Year of course of study. | Rate of maintenance allowance Day Scholars Boys | Rate of maintenance allowance Day Scholars Girls |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |

(Rs. per month)

Group A :

| | | | | |
|---|---|---|---|---|
| 1. | Medical/Engineering | 1 st Year | 100 | 110 |
| | | 2nd Year and thereafter | 100 | 115 |
| 2. | B.Sc., (Agri)/B.V.Sc. | 1st Year | 100 | 110 |
| | | 2nd Year and thereafter | 100 | 115 |
| 3. | Higher Technical and professional studies | 1st Year | 75 | 85 |
| | like Degree and Post-graduate Courses in Agriculture and Verinary Science. | 2nd Year and thereafter | 75 | 90 |

Group 'B'

| | | | |
|---|---|---|---|
| Degree and Diploma level Courses in Indian Medicine, B.A., M & S and comparable courses in Ayourvedic, Unani Tibbia and Homoeopathic system of medicine. | 1st Year | 100 | 110 |
| Diploma and comparable course in engineering technology, architecture, medicine diploma level courses in printing technology and courses for overseas, draftman, surveyor. | 2nd Year and thereafter. | 105 | 120 |
| Commercial pilot Licence, Diploma and higher courses in hostel management, catering technology and applied nutrition. | | | |

| | | | |
|---|---|---|---|
| Degree and post-graduate course in nursing and Pharmacy. | 1st year | 100 | 100 |
| | 2nd Year and | | |
| Wireless and television operators, sound recording and sound engineering motion picture, photography, film direction film editing, film acting, screenplay writing. | there after | 105 | 120 |
| Degree/post graduate diploma Courses in business administration, charted and cost/works Accountancy. | | | |
| Post graduate courses in Science subject. | | | |
| Group–'C' | | | |
| Certificate course In Engineering technology, architecture and medicine. | | | |
| Diploma and certificate courses in agriculture, veterinary science Indian Fisheries, Dairy Development, Hygienic and Public Health, Sanitary Inspectors Courses, Courses for Rural Services, Cooperation and Community Development; Sub-Officers' Courses at the National Fire Service College, Nagpur. | 1st Year | 100 | 100 |
| | 2nd Year and thereafter | 105 | 115 |
| Degree/post graduate Diploma and post graduate courses in Teacher's Training, Library Science and Physical Education, music fine arts and law; Craft instructors | | | |

triniang course; Certificate course in Hotel Management, Catering Technology and Applied Nutrition.

Post graduate courses in arts and commerce subjects.

Group 'D':

| | | | |
|---|---|---|---|
| General Courses upto Graduate level (2nd year and onward) | 2nd year and thereafter | 70 | 85 |

Group 'E':

| | | | |
|---|---|---|---|
| Classes X and XIII in 10+2 system, Intermediate Course and first year of general courses upto graduate level | 1st Year | 50 | 60 |
| | 2nd Year | 55 | 70 |
| | 1st year of general courses. | | |

Blind students will be given an additional amount of Rs.25/ p.m. as "Readers" charges in the first year and Rs. 35/- p.m. in second and subsequent years.

Fees :

Scholars will be paid enrolment/registration, tuition, games Union, Library, magazine, medical examination and such other fees compulsory payable by the scholar to the Institution or University / Board. Refundable deposit like caution money, security deposit will, however, be excluded.

Study tour :

Study tour charges upto a maximum of Rs. 100/- p.a. limited to the actual expenditure incurred by the student on train/bus fares, tonga charges etc., will be paid to the scholars studying professional and technical courses. provided that the head of the Institution certifies that the study tour is essential for the scholar for the completion of his/her course of study.

Thesis Typing/Printing charges :

Thesis typing/printing charges upto a maximum of Rs. 100/-

will also be paid to research scholars on the recommendation of the Head of the Institution.

The rates of non-residential scholarships for B.C. College students aie as follows :

| Course of Study | Non-Residential scholarships (Rs. per annum) |
|---|---|
| 1. Intermediate Course, Arts. Commerce and Science | 80/- |
| 2. Graduate Degree Course | |
| B.A., B.Com , B.Sc , B.Lit. | 120/- |
| III. Post Graduate Courses | |
| M.A , M.Com., M.Sc., M.Lit. M.Phil , & Ph.D. Courses. | 200/- |
| IV. Professional Courses | |
| 1. Polytechnic Courses L.C.E., L.E.E., L.E.Cs. L.M.E. | 200 |
| 2. Engineering & Technological Courses B.E., M.E., B.Tech., M.Tech. | 250 |
| 3. Medical Courses M.B.B.S., B.V.M.S.., B.A.M.S., | 250 |
| a) Diploma courses in Dental surgery and Nursary | 100 |
| 4. Agricultural, Veternary, | |
| Fine Arts & Archtecture | |
| a) B.Sc., (Agriculture) B.V.SC., B.Arch., M.Sc. (Agri) M.V.SC., | 250 |

| | | |
|---|---|---|
| | b) Diploma courses in printing Sculpture, commercial Arts & photography | 100 |
| 5. | Low Courses L.L.B., and LL.M. | 200 |
| V. | Education Services, Training Courses | |
| a) | B.Ed., M.Ed., | 200 |
| b) | Physical Eucation Graduated Courses | 120 |
| c) | Physical education diploma | 100 |
| d) | Secondary Grade Basic Training | 100 |
| VI. | Oriental Languages | |
| a) | Diploma I & II years in Oriental languages | 80 |
| b) | B.O L., etc., I & II years | 80 |
| | -do- III years & above | 80 |
| c) | (1) Sanskrit courses Sastri | 120 |
| | (2) -do- Acharya | 200 |

e) The facility given for E.B.C. student at Secondary School and College level as a hostel boarder and non hosteler?

The facilities given for E.B.C. student at Secondary School level and college level as hostel boarder and non-hostler are as follows :

E.B.C Scholarships at Secondary School level : From IV to VIII classes at the rate of Rs. 50/-p.a. and at the rate of Rs. 70/-p.a. from Classes IX to X.

E.B.C. Scholarships at University Collage Level :

| Category of courses, | Students staying in hostels attached to Universities and Colleges (per month) | Students staying in non-attached hostels (per month) | Day scholars (per annum) |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |

| | | | | Amount Sanctioned to SC, ST and BC. Students in Hostels upto Secondary School Lovel |
|---|---|---|---|---|
| | | Rs | Rs. | Rs |
| 1. | Intermediate I and II years | 185/- | 135/- | 80/- |
| 2. | Degree I, II & III years | 185/- | 135/- | 120/- Arts course |
| 3. | Post-graduate courses I and II years | 200/- | 135/- | 1st year 120/- II year 200/- Science Course: I & II years 200/- |
| 4. | Higher Technical and professional courses like B E., M.B.B.S., B Tech., B.Sc., (Agri), B·V.Sc., I and II.III, IV year | 200/- | 135/- | 250/- |
| 5. | M.phil Course | 200/- | —— | —— |
| 6. | Diploma courses in Medicine and Engineering like Polytechnic, Indian Medicine. | 185/- | 135/- | I Rear 100/- II Year 200/- |
| 7. | Certificate courses in Engg. Medicine, Technology and Architecture. | 185/- | 135/- | 100/- |

Students staying in the attached hostels of categories (3)and (4) above alone are eligible for pocket money @ Rs 25/-per month for 10 months in a year. The students coming under category (5) are however eligible for pocket money of Rs. 25/-per month for 18 months duration of the entire course.

The residential scholarships undei column 2 and 3 are tenable for a period 10 months in on academic year and the and the amount of scholarship is limited to the actual mess charges or the rates specified above which ever is less and for non-residenential scholars the amount is tenable per annum.

The scholarships for M.Phil. students will be tenable for 18 months.

శ్రీ ఎమ్. ఓంకార్ (నర్సంపేట) : ఇందులో ఉంచిన సమాచారం ప్రకారంగా హాస్టలుతో లేనటువంటి ఎస్. టి., ఎస్.సి., బి.సి., విద్యార్థులకు ఇచ్చే స్కాలర్ షిప్స్ చాలా తక్కువగా ఉన్నాయి. దానిని పెంచాలని తీవ్రమైన ఆందోళన జరుగుతున్నది. ఈ సంవత్సరం ఎంత పెంచడానికి నిర్ణయిస్తున్నారు? నిర్ణయించకపోతే ఎంత పెంచుతారు? ఇసిబిసి విద్యార్థులకు గతసంవత్సరం దాదాపుగా ఇవ్వలేదు. అంతకుముందు ఇచ్చారు. గత సంవత్సరం ఇవ్వలేదు. గతసంవత్సరం అప్లికేషన్సు ఈ రోజుకు కూడా పెండింగులో ఉన్నాయి. వారికి గతసంవత్సరానిది, ఈ సంవత్సరానిది ఎట్టేట్టు చూస్తారు? ఈ సందర్భంలో మూడుసార్లు స్ట్రయిక్సు చేసారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హాస్టలులో ఉన్నవారికి మీరు ఇస్తున్న స్టయిఫండు చాలడంలేదు. ఆ దృష్ట్యా దానిని పెంచాలని అన్నారు. మీరు ఏమి నిర్ణయం తీసుకున్నారు?

శ్రీ కె. రంగారావు : డేస్ స్కాలర్సుకు ఇచ్చే స్కాలర్‌షిప్ ఇంతవరకు పెంచాలనే నిర్ణయం చేయలేదు. ఆందోళన చేస్తున్న మాట వాస్తవం. తక్కువగా ఇస్తున్న మాట కూడా వాస్తవం. ఈనాడు ఉన్న ఆర్థికపరిస్థితుల దృష్ట్యా వారికి పెంచడం అనేది జరుగలేదు. ఆ ఆలోచన లేదని మనవిచేస్తున్నాను. ఇసిబిసి విద్యార్థుల విషయం గౌరవసభ్యులు ఎడ్యుకేషను మినిష్టరుగారిని అడిగితే వారు వివరంగా చెబుతారు. అది మా సబ్జెక్టు కాదు. హాస్టల్సు విషయంలో ఆందోళన చేసారు. అంతకు ముందు 8వ తరగతి నుంచి 7వ తరగతివరకు రు. 50లు, 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు రు. 75 లు ఉండేది. వారి ఆందోళన ఫలితంగా పరిస్థితులు పరిశీలన చేసి యూనిఫారంగా రు. 85 లు చొప్పున పెంచడం జరిగింది. కనుక ఆ తరువాత ఆందోళన అనేది ఏమీ లేదు. ఆ విధమైన చర్య తీసుకున్నామని మనవి చేస్తున్నాను.

కొరటాల సత్యనారాయణ విద్యార్థుల ఆందోళన ఫలితంగా హాస్టలులో ఉన్న విద్యార్థులకు మనం రెండుసార్లు పెంచాము. నాన్‌రెసిడెన్షియల్ విద్యార్థులకు తక్కువగా ఇస్తున్నారు. హాస్టల్సులో ఖాళీలేక అవకాశం లేకపోవడంవల్ల వారు చేరలేదు. హాస్టలులో ఉన్నవారికి 8వ తరగతి నుండి 10వ తరగతివారికి రు 70 లు నెలకు ఇస్తున్నారు. 9 నుంచి 10వ తరగతివారికి నాన్‌రెసిడెన్షియల్ వారికి సంవత్సరానికి రు. 85 లు ఇస్తున్నారు. వారికి అది ఏ విధంగా సరిపోతుంది? వారు తమ పిల్లలను స్కూలుకు పంపించడం లేదని మనం అనుకొంటున్నాము. ఏ విధంగా పంపించగలరు? వారికి మనం నామినల్‌గా ఇస్తున్నాము తప్ప ఇంకొకటి కాదు. ఇంతకుముందు ఈ విషయాలన్ని వచ్చినప్పుడు మేము ఆలోచిస్తున్నాము. త్వరలో ప్రకటిస్తున్నామని చెప్పారు. ఇప్పుడు ఆర్థికపరిస్థితులనుబట్టి మేము చేయలేకపోతున్నామని అంటున్నారు. దాదాపు రాష్ట్రంలో రెసిడెన్షియల్ హోల్డర్సు ఎంతమంది ఉన్నారో

అంతకన్నా ఎక్కువ సంఖ్యలో నాన్‌రెసిడెనిషియల్ బోర్డర్సు ఉన్నారు. ఇప్పుడు వీరి విషయం ఇప్పటికైనా ప్రభుత్వం తీవ్రంగా పరిశీలించి వెంటనే పెంచుతుందా? పెంచ డానికి ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ కె. రంగారావు : షెడ్యూల్డు క్యాస్టు విద్యార్థులకు సంబంధించి దాదాపు 90% విద్యార్థులకు వసతిని కల్పించాము. హాస్టల్సులో కాని బోర్డింగు హోమ్సులో కాని ఎటాచ్డు హాస్టల్సులో కాని ఎకామొడేషను దొరుకుతున్నది. 10%, ఎకామొడేషను లేని మాట వాస్తవం. మేము డేస్ స్కాలర్సుకు ప్రైవేటు ఉండి చదువుకునేటప్పుడు భోజనపుసంబంధి సంబంధించి ఇవ్వడం లేదు. ఆ ఉద్దేశంతో వారికి ఇవ్వడం లేదు. బుక్కు పుస్తకాలు, పెన్నులు మొదలైనవి, కొనుక్కోవడానికి ఉపయోగిస్తుందనే ఉద్దేశంతో ఇస్తున్నాము. ఇది తక్కువ అనే విషయం వాస్తవం. షెడ్యూల్డు క్యాస్టు విద్యార్థులందరికి హాస్టలు వసతి కల్పించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంది. ఎకామొడేషను లోపంవల్ల ఇది జరుగు తున్నది. ఆర్థిక వనరులను దృష్టిలో ఉంచుకొని తప్పకుండా గౌరవసభ్యులు చెప్పినట్లు ఆలోచనచేసి వారికి సాధ్యమైనంతవరకు సహాయం చేయడానికి చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. నిరంజనరావు (మల్లేశ్వరము) : మంత్రిగారు ఇసిబిసిల విషయంలో మాకు సంబంధం లేదు. విద్యాశాఖ మంత్రిగారికి సంబంధం అని అన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు. కనుక ఈ శాసనసభా కాలం ముగిసేలోపల ఇసిబిసి లకు ఎవరు ఇస్తారో ఒక ప్రకటన చేస్తారా?

శ్రీ బి. వెంకట్రాం : ఇసిబిసి స్కాలర్‌షిప్స్ అండర్ ఎడ్యుకేషను డిపార్టు మెంటే ఉన్నాయి. ఇప్పుడు వారే ఇస్తున్నారు.

శ్రీ ఎమ్. ఓంకార్ : ఎడ్యుకేషను డిపార్టుమెంటువారు ఇస్తున్నారనే సంగతి తెలుసుకొని రాముడు లేని రాజ్యంగా తయారైంది. గతసంవత్సరం ఇసిబిసిల యొక్క అప్లికేషన్సు ఇంతవరకు డిస్పోజాఫ్ కాలేదు. ఈ రోజుకు కూడా డిస్పోజాఫ్ కాకుండా ఉన్నాయి. ఈ సంవత్సరానిది దేవునికెరుక.

శ్రీ బి. వెంకట్రాం : మీ రిపోర్ట్సు సంగతి నాకు తెలియదు కాని ఇటీవల మొన్న నాగార్జున యూనివర్శిటి వైస్‌ఛాన్సలర్ వస్తే నేను తెలుసుకున్నాను. ఇతర యూనివర్శిటీల వైస్‌ఛాన్సలర్సులను కనుక్కున్నాను.

They said "We have disposed of the applications. There is no problem".

అన్నారు. ఆ ప్రోబ్లం ఏమైనా ఉంటే నాకు పాస్ ఆన్ చేస్తే.

I will certainly look into it.

శ్రీ సి హెచ్. పరశురామనాయుడు (పార్వతీపురము) : హాస్టల్సులో ఎకామొడేషను లేకపోవడంవల్ల రాష్ట్రంలో బాలాపుంది వెనుకబడిన తరగతులవారు నాన్ రెసిడెన్షియల్ బోర్డర్సుగా ఉన్నారు. వారికి రు. 30 లు స్కాలర్‌షిప్ గతి అవుతున్నది. హాస్టల్‌లో ఉండే బోర్డర్సుకు ఇచ్చే భోజన సదుపాయ ఎలవెన్సును వారికి కూడా ఎందుకు ఇవ్వడం లేదు. పునకు ఎకామొడేషను లేక వారికి హాస్టల్సులో వసతి కలుగజేయలేకపోతున్నాము. వారికి మెయిన్‌టెనెన్సుకు అవసరమైన రు. 80 లు, రు. 135లు రేటున ఎందుకు ఇవ్వరు?

శ్రీ కె. రంగారావు : బి.సి. విద్యార్థుల గురించి వివరాలు కావాలంటే ఆ శాఖకు సంబంధించిన మినిస్టరుగారికి గౌరవసభ్యులు ఒక ప్రశ్న వేస్తే వారు తప్పకుండా తగిన సమాధానం చెప్పగలరు.

శ్రీ ఎన్. చంద్రమౌళి (చీరాల) : స్కూలు స్టేజిలో ఎస్.సి., బి.సి., ఎస్ టి బోర్డర్సుకు ఇచ్చే సదుపాయాలలో డిఫరెన్స్ కనిపిస్తున్నది. కాలేజీ లెవెల్‌లో విద్యార్థుల మేనేజిమెంటు హాస్టల్సులో తేడా కనిపిస్తున్నది? దానికి కారణమేమిటి?

శ్రీ కె. రంగారావు : డిఫరెన్సు ఏమీ లేదు. వారు సరిగా చూసారో లేదో. ఎస్.సి., ఎస్.టి., బి.సి., విద్యార్థులకు సంబంధించి కాలేజీలలో కాని స్టుడెంట్సు మేనేజ్డు హాస్టల్సులో కాని మెస్‌ఛార్జెస్ కాని అన్నీ యూనిఫారంగా ఉన్నాయి. మీరు మళ్ళీ ఒకసారి చూడండి. అటువంటి డిఫరెన్స్ లేవు. ఆ విధంగా జరగడానికి అవకాశం లేదు.

శ్రీ ఎస్. రామచంద్రరెడ్డి (నక్రకల్) : మంత్రిగారు సమాధానం చెబుతూ 10% ఎస్ సి లు మాత్రమే నాన్‌రెసిడెన్షియల్ బోర్డర్సుగా ఉన్నారని అన్నారు. అది నిజం కాదు. ఆ 10%కు స్కాలర్‌షిప్ రూపంలో బోర్డర్సుకు ఇచ్చే గ్రాంటు ఇచ్చి వారికి చదువుకునే అవకాశం కల్పిస్తారా?

మొత్తం హరిజన, గిరిజన విద్యార్థులు ఎవరూ మిగిలిపోకుండా మిగిలిన వారందరికి బోర్డింగ్ గ్రాంటు ఇచ్చి చదువుకునే వసతి కల్పిస్తారా?

శ్రీ కె. రంగారావు ; భోజన విషయం ఇప్పుడు సాధ్యం కాదు కాని చదువుకునే వసతి మాత్రం కలుగజేస్తాము.

## CONSTITUTION OF HANDICRAFTS DEVELOPMEMT CORPORATION

322-

*881—Q—Sri G. Mallikharjuna Rao (Gurgala) :- Will the Minister for Small Scale Industries be Pleased to state :

(a) whether the Government have decided to constitute Handicrafts Development corporation ; and

(b) if so, when it will be started ?

Minister for small scale Industries

(Sri. V. Venkateswara Rao)

(a) yes Sri.

(b) The A. P. Handicrafts Development Corporation Limited has been incorporated under companies Act 1956 on 10-11-1982. and the Corporation is functioning from 27-1-1982.

క్వశ్చన్ నెం. 323

శ్రీ జి. మల్లికార్జున రావు : ఈ కార్పొరేషను క్రింద ఏఏ వృత్తులు వస్తాయో తెలియజేస్తారా?

శ్రీ వి. వెంకటేశ్వర రావు; హస్త కళలకు చెందిన వృత్తులన్నీ ఈ కార్పొరేషను క్రిందికి వస్తాయి. నిర్మల్ ఇండస్ట్రీ మొదలైనవి దీనిక్రిందకు వస్తాయి.

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు (వుయ్యూరు) ; మంత్రిగారి సమాధానంలో హస్త కళలకు సంబంధించినవన్నీ వస్తాయని అంటున్నారు. హ్యాండిక్రాఫ్ట్స్ కార్పొరేషను రిజిస్టరు చేసామని, ఫంక్షను చేస్తున్నదని అంటున్నారు. అది ఏఏ రకంగా ఈ ఎయిడ్ ఇవ్వ బోతున్నది? ఏమి చేస్తున్నది ఎవరికి తెలియడం లేదు, కనుక 2, 3 రోజులలో ఆ కార్పొరేషనుకు సంబంధించిన యాక్టివిటీసు ప్రోగ్రాం స్టయిక్లోస్టయిల్ చేయించి సభ్యులందరికి సరఫరా చేయిస్తారా?

శ్రీ వి. వెంకటేశ్వర రావు ; చేయిస్తాము.

శ్రీ బి. మచ్చేంద్ర రావు (సికింద్రాబాద్-కంటోన్మెంట్) ; హ్యాండిక్రాఫ్ట్స్ డెవలప్మెంటు కార్పొరేషను చేసారని అన్నారు. దానిలో మెంబర్సు ఎవరు? ఛైర్మేన్ ఎవరు? ఛైర్మన్ స్టేటస్ ఏమిటి? దానిలోని సభ్యుల అధికారాలేమిటి?

శ్రీ వి. వెంకటేశ్వరరావు ; శ్రీ శివలాల్, ఎమ్.ఎల్.ఎ., దీనికి చైర్మన్.

Additional Director of Industries Mr. B. Kalyanayya, Member.

Joint Secretary to Govt., Finance & Planning—Member

Joint Secretary, Industries & Commerce, Member

Mr. B.N. Waghry, Retired V. C. and M.D., A.P. State Trading Corporation—Member

Sri Venkateswara Rao M.L.A., Member

Sri Gouri Shankar, Member

Joint Commissioner, Ministry of Commerce, New Delhi, Member

Sri R. Kuppu Rao, Managing Director.

## SEPERATION OF RECORDS OF COMPOSITE MADRAS SEATE RELATING TO ANDHRA AREA

324-

*9062 Sarvasri N. Raghava Reddy, (Nakrekal), M. Omkar, Smt. G. Dhanasuryavathi; Sri. K. Satyanarayna. Smt. M. Swarajyam — Will the Minister for Employment and Archieves be pleased to state :

(a) whether it is a fact that the Records of Composite Madras State relating to Andhra area from 1857 to 1920 have not been separated so far ;

(b) If so, the reasons therefor ;

(c) whether it is also a fact that the said Records are very essential for the compitation of the entire record relating to Telugu History and smooth running of administration and also for rasearch purpose ; and

(d) if so, the steps taken for the seperation and bringing them back to A.P. State Archives ?

ఉపాధి కల్పన, అభిలేఖ, పురావస్తుశాఖ మంత్రి శ్రీ పి. జనార్ధనరెడ్డి

(ఎ) అవునండీ.

(బి) 1920 నుండి 1953 వరకు ఆంధ్రప్రాంతానికి చెందిన రికార్డులను, మామూలు రికార్డుల ప్రతులను వేరుచేసి 1961లో అంతర్‌రాష్ట్ర-సహాసభలో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బదిలీ చేయడం జరిగింది. ఏమైనప్పటికి, 1920కి పూర్వపు రికార్డులను బదిలీచేసే విషయం తమిళనాడు ప్రభుత్వంతో సంప్రదించడం జరిగింది.

(సి) లేదండీ

(డి) సమాధానమే వర్తిస్తుంది.

శ్రీ ఎమ్. ఓంకార్ ; ఆంధ్ర రాష్ట్రం ఏర్పడి ఎంతకాలం అయింది. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడి ఎంతకాలం అయింది. ఇంకా సంపాదిస్తున్నాం అని చెప్పడంలో అర్థం ఏమి ఉంది? మద్రాసు రాష్ట్ర ప్రభుత్వానికి ఈ రికార్డ్సుతో ఏ రకమైన ఉపయోగమూ లేదు. అది మన తెలుగుప్రజలకు మాత్రమే ఉపయోగం. 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. 1956లో మనకు ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. ఇన్ని సంవత్సరాలు అయిన తరువాత కూడా దానిని తీసుకోకపోవడం చాలా అన్యాయం. ఇప్పటికైనా 1982 సంవత్సరాంతానికి ఈ రికార్డ్సును వేరుచేసి మీరు తీసుకొని వస్తారా? అక్కడ చేనికవి సెపరేటుగానే ఉన్నాయి. వాటిని తీసుకొని వస్తారా?

శ్రీ పి. జనార్ధనరెడ్డి (మంత్రి) : 1920 కి ముందు ఏవైతే రికార్డ్సు ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించి ఉన్నాయో అవి తెప్పించడం జరిగింది. ఆర్కైవ్స్ హిస్టారికల్ కమిషనువారు 1954 సంవత్సరంలో ఒక విషయం చెప్పారు. ఉమ్మడిగా ఉన్న రికార్డ్సును సెపరేటుగా తీయకూడదని అన్నారు. అందువల్ల తీయడం జరగడం లేదు. కాని ఏవైతే రికార్డ్సు సెపరేటుగా ఉన్నాయో అవన్నీ తెప్పించడం జరిగింది.

శ్రీ ఎమ్. ఓంకార్ : కృష్ణా, గుంటూరు వగైరా జిల్లాలకు సంబంధించి ఉమ్మడి రికార్డు ఎట్లాగ అవుతుంది. సమస్యను మంత్రిగారు సరిగా అర్థం చేసుకోలేక పోయారు. 1857 నుంచి 1920 వరకు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా చేసి నటువంటి మహత్తరపోరాటం, ఇంకా అనేక చారిత్రాత్మక అంశాలు ఇమిడి ఉన్నాయి. అక్కడ ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఎన్ని జిల్లాలైతే తెలుగువి ఉన్నాయో వాటికి సంబంధించిన రికార్డును తీసుకొని రావడం గురించి చెబుతున్నాము. దీనికి ఉమ్మడి

రికార్డ్సుకు సంబంధం లేదు. మీరు మద్రాసు ప్రభుత్వాన్ని మెప్పించి తీసుకొని రావడంలో ఉంది. ఇంతవరకు జరిగిన లోపం ఏమిటంటే మన రాష్ట్రంలో వచ్చిన పరిపాలకులు ఎవరికి దీనిమీద శ్రద్ధ లేకపోయింది. ఈ రోజువరకూ ఎవరికి దీనిమీద పట్టింపు జరుగలేదు. అశ్రద్ధ చేసారు. అందువల్ల జరుగలేదు. ఇప్పుడైనా మీరు ఈ నాలుగు మాసాలలో ఈ రికార్డులంతా తీసుకొని వస్తారా?

శ్రీ పి. జనార్ధన రెడ్డి : ప్రతి జిల్లా కలెక్టరేటులో ఉన్నటువంటి రికార్డ్సును తెప్పించడం జరిగిందని మనవిచేస్తున్నాను. ఏవైతే సెక్రటేరియట్‌లో కామన్ రికార్డ్సు ఉంటాయో వాటి గురించి ఈ మధ్య మా కమీషనరుగారు వెళ్ళి ఆ గవర్నమెంటుతో మాట్లాడారు. ఉమ్మడివి అయినా ఎక్కువ జి. ఓలు ఉంటే వాటిని తీసుకొని రావడానికి ఆ గవర్నమెంటుతో మాట్లాడడం జరిగిందని మనవిచేస్తున్నాను.

00. A.M. శ్రీ బి. సుచీంద్రరావు : తమిళనాడు ప్రభుత్వం ఎన్నిసార్లు అడిగినా మన కమీషనరుగారు వెళ్ళలేదు. లేటెస్టు కరెస్పాండెన్సు గురించి మంత్రిగారు చెబుతారా?

శ్రీ పి. జనార్ధనరెడ్డి : మే 1982లో కమిషనరుగారు వెళ్ళారు.

శ్రీ ఎం. ఓంకార్ : గత సంవత్సరం మంత్రిగారికి నేను ఒక సూచన చేశాను. ఫోటోస్టాట్ కాపీలు తీసుకోమన్నాను. కాకపోతే కొంత డబ్బు ఖర్చు అవుతుంది. మనం ఎన్నోకోట్లు ఖర్చుపెడుతున్నాము. వాటిలో దీనికి కూడా కొంత అవుతుంది. అక్కడ ఈ రోజువరకు డైరెక్టరుపోస్టు ఖాళీగానే ఉన్నది. డిప్యూటీ డైరెక్టరు ఒకరూ లేరు. జాయింట్ డైరెక్టరు పోస్టు క్రియేటే కాలేదు. ఇప్పటికైనా ఈ లోటుపాట్లు భర్తీచేస్తారా?

శ్రీ పి. జనార్ధనరెడ్డి : అధ్యక్షా, కమీషనరుగారు అనుభవజ్ఞులు. వారు వెళ్ళినారు. మే నెలలోనే వెళ్ళినారు. ముఖ్యమైన రికార్డ్సు ఏవో చూసిన తరువాత వారితో మాట్లాడి మనకు సంబంధించిన రికార్డ్సు తేవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. వెంకటరామయ్య (గుత్తి) : ఈ ఆర్కీవ్స్ చాలా ముఖ్యమైనది. మన ఆర్కీవ్సు డిపార్టుమెంటులో అన్ని దుమ్ముకొట్టి పోతున్నాయి. అక్కడ ఎవరికి ఇంటరెస్టు లేదు. ఎన్‌తూజియాజమ్ లేదు. రికార్డ్సు చెడిపోతున్నాయి. దీనిని స్ట్రీమ్‌లైన్ చేసి ఆర్కీవ్సుని కాపాడడానికి కట్టుదిట్టాలు చేస్తారా?

శ్రీ పి. జనార్ధనరెడ్డి : గౌరవనీయులైన వెంకట రామయ్యగారు పొరబాటు

పడుతున్నారు. ఇక్కడ రికార్డ్సు సుంచిగా సుంచెయిస్ ఉత్తరుత్వులను సుటవి చేస్తున్నాను.

## LEASING OUT THE FISHING RIGHTS TO CHIRALA FISHERMEN CO-OPERATIVE SOCIETY

325

*10003 Q.— Sri P. Janardana Reddy (Kamalpur) – Will the Minister for Fisheries be pleased to state:

(a) Whether it is a fact that fishing rights in all the villages of the Chirala taluk have been leased out to the Chirala Fisherman Co-opertative Society; and

(b) if so, whether there is any proposal with the Government to lease out each village to the local fisherman's society for the benefit of the poor fisherman?

మత్స్యపరిశ్రమలశాఖమంత్రి (శ్రీ బి సమ్మయ్య) :

(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్లా) :- తాలూకా స్థాయిలో సహకార సంఘాలు ఏర్పాటు చేసుకుని ఏరియా ఆఫ్ ఆపరేషను తాలూకా అంతా పెట్టుకున్న వారికి ఆ తాలూకా మొత్తం పైన చేపలు పట్టుకోడానికి అవకాశం ఇచ్చినట్లు ఆ జిల్లా సేల్సు ఆఫీసరు చెబుతున్నారు. వారు వెళ్ళి గ్రామాల పైన దాదాపు ఒత్తిడి చేసి వారిదగ్గర డబ్బు లాగుతున్నారు. అందుకొరకు ప్రతిగ్రామానికి చేపలు పట్టుడునే వృత్తిలో ఉన్నవారందరు సహకార సంఘాలు ఏర్పాటు చేసుకుంటే వాళ్ళకే ఆ చెరువులో చేపలు పట్టుకునే అధికారం ఇస్తారా?

శ్రీ బి. సమ్మయ్య :- అధ్యక్షా, ఇప్పుడు ఉన్నటువంటి పద్ధతి ప్రకారంగా గ్రామపంచాయితీ కంట్రోలులో ఉన్నటువంటి టాంక్సు అన్నీ కూడా ఆ గ్రామ పంచాయితీ అథారిటీస్ డివిజనల్ పంచాయితీ ఆఫీసరు గారు అధ్వర్యంలో ఒక రేటు ఫిక్సప్ చేసి దాని ప్రకారంగా కనుక సొసైటీస్ ఒప్పుకోకపోతే దానిని ఆక్షన్ చేయడం జరుగుతున్నది. ఓపెన్ ఆక్షనులో సొసైటీస్ కానివారు ఇతరులువచ్చినా కూడా హైయస్టు బిడ్ పెట్టినవారికి ఇవ్వడం అనేది అక్కడ ఉన్నటువంటి ప్రొసీజరు. చీరాల తాలూ

కాకి సంబంధించినంతవరకు అక్కడ పందిళ్ల పల్లి గ్రామంలోపల పందిళ్లమ్మ అనే అనే టాంకును ఫిషర్‌మెన్ కోపరేటివ్ సొసైటీస్‌కి ఇవ్వడం జరిగింది. కాని మిగతా, స్వర్ణ, కారంచేడు, సంపరావులేరు అటువంటి గ్రామాలకు సంబంధించినటువంటి చెరవులు ఉన్నాయి. ఆ చెరవులు మాత్రం ఓపెన్ ఆక్షన్ పెట్టడం జరిగింది. ఎందుకంటే డివిజినల్ పంచాయితీ ఆఫీసరు ఫిక్స్ చేసినటువంటి ఎమవుంటును అక్కడ ఉన్నటు వంటి సొసైటీలు ఒప్పుకోకపోవడం వల్ల ఓపెన్ ఆక్షన్ పెట్టడం జరిగింది. ప్రతి గ్రామానికి ఒక సొసైటి ఏర్పాటు చేసి ఆ సొసైటి వాళ్ళకే అక్కడనే లీజుకి ఇవ్వడం అనేటటువంటి విషయాన్ని ఇంతకు ముందు గత ప్రభుత్వంలో అంజయ్యగారు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు సమితి ప్రెసిడెంటుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సమావేశంలో వారంతా కూడా ఈ సమస్యనే, ప్రతి గ్రామానికి ఒక సొసైటీ ఏర్పాటు చేసి అక్కడ ఉన్నటువంటి సొసైటీస్‌కు అక్కడ టాంక్సు ఇవ్వాలి అనేటట్టు వంటిది వారు చేసినటువంటి ప్రపోజలను క్యాబినెట్ సబ్ కమిటికి రిఫరు చేయడం జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటి దీనిని కూలంకషంగా పరిశీలన చేసి అది వీలు కాదు అక్కడ ఉన్నటువంటి వయబిలిటీస్‌ను బట్టి సొసైటీస్‌ని నిర్ణయం చేయడం మంచిది కాని ప్రతి గ్రామానికి ఒక సొసైటీ పెట్టడం వల్ల ఫిషర్‌మెన్‌కి ఉపయోగము జరుగదు అనే విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి గ్రామానికి ఒక సొసైటీని ఏర్పాటు చేసే విషయం జరగలేదు అనే విషయం మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. వాసుదేవరావు (కోదాడ) :- క్యాబినెట్ సబ్ కమిటీ వీలు లేదు అన్నప్పుడు ఒక వయబుల్ సొసైటీకి ఉండవలసిన లక్షణాలు ఏమిటి? ఎంత ఆదాయానికి లోబడి ఉంటే వయబుల్ సొసైటీ అవుతుంది? ఎంతమంది మెంబర్లు ఉండాలి అనే టార్మ్స్ ఏమైనా ఫిక్సు చేశారా? అన్నిటికన్న ముఖ్యమైనది ఏమిటంటే ఈ వృత్తి పని చేసుకుని బ్రతికేవారు మధ్యదళారీలనుండి రక్షింపబడి నేరుగా వారు ప్రయోజనం పొందాలి అనేది ప్రభుత్వ ఉద్దేశం అయినప్పటికి పెద్ద తాలూకా లెవెలు ఫిర్కా లెవెలు సొసైటీస్ ఏర్పాటు చేసి తెలంగాణా మత్స్య పారిశ్రామిక సహకార సంస్థ ఫెడరేషను ఒకటి పెట్టి చేశారు. అది అన్‌వీల్డీ. అట్లా అన్‌వీల్డీ కాకుండా చేయాలి. మాకు తెలిసిన సమాచారం ప్రకారం బయట చాలామంది వీళ్ళని కానేని లారీలలో ఎక్స్‌పోర్టు బిజినెస్ చేసుకుంటున్నారు. అసలు చేపలు పట్టుకునేవారికి ఏమీ ప్రయోజనం లేకుండా పోతోంది. అందుచేత వయబిలిటీకి కావలసిన పరిమితి ఏమిటో చెప్పండి, ఇండివిడ్యుఫల్స్ సొసైటీలు అర్గనైజు చేయించేదానికి ప్రభుత్వం నిర్ణయం చేసి ఉత్తర్వులు జారీ చేస్తుందా?

శ్రీ బి. సమ్మయ్య :- అధ్యక్షా, ఈ వయబిలిటీకి సంబంధించినంతవరకు

అక్కడ ఉన్నటువంటి సొసైటీ మెంబర్సుకి బాగా తెలిసి ఉంటుంది. ఒక సొసైటీలో ఒక వంద మంది సభ్యులు కనుక అక్కడ ఉంటే అటువంటి సొసైటీలలో ఉండే చెరువులు ఒకటి రెండు చిన్న చెరువులు కనుక ఉంటే ఆ చెరువులలో చేపలను వంద మంది పంచుకోవాలి. దాంట్లో వచ్చేటటువంటిది లాభం కనుక అక్కడ ఉన్నటువంటి మెంబర్సు యొక్క రిప్రజెంటేషను దృష్టిలో పెట్టుకుని అటువంటి వాటిని దృష్టిలో పెట్టుకుని ఆ వయబిలిటీ నిర్ణయించడం జరుగుతున్నది. వాళ్ళకు ప్రత్యేకంగా అక్కడ సొసైటీలు అధికంగా ఫారం చేసి రిజిస్టరు చేసి వాళ్ళకు శిక్ష పెట్టాలి అనేటటువంటి ఉద్దేశం లేదు. ఈ మధ్య దశాబ్దాలకు సంబంధించినంతవరకు ఫిష్ సీడు అధికంగా ఉత్పత్తి చేయాలి అనేటటువంటి ఉద్దేశ్యముతో ఇప్పుడు కొత్తగా మూడు నాలుగు ఫిష్ ఫీడ్ ఫారమ్స్‌ను ఈ నాడు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసి వున్నారు ఉన్నటువంటి రిక్వైరుమెంటు మీటు కావాలి అనే ఉద్దేశముతో ఆ ప్రయత్నాలు ప్రభుత్వం చేస్తున్నదని మనవి చేస్తున్నారు.

శ్రీ ఎ. వాసుదేవరావు :- చేపలు స్వయంగా పట్టుకునే వారికి ప్రయోజనం కలిగే నిమిత్తం కొద్ది కొద్ది గ్రామాలలో రెండు మూడు గ్రామాలు కలిపి వందమంది బెస్తవారు రిజిస్టరు చేసుకోడానికి అవకాశం కల్పించి, ఇప్పుడు ఉన్న పద్ధతిని పూర్తిగా మార్చి ఈ ప్రకారంగా చిన్న సొసైటీలకు ఈ బాధ్యతను ఎంట్రస్టు చేయడానికి నిర్ణయం తీసుకుంటారా? వంద మంది మెంబర్సు ఉంటే వయబుల్ అన్నారు కాబట్టి.

శ్రీ బి. సమ్మయ్య :- వంద మంది మెంబర్సు ఉంటేనే వయబుల్ అని కాదు. అక్కడ ఉన్నటు వంటి ఏరియాకి ఎక్స్‌టెన్షన్ ఆఫ్ వాటర్ దాంట్లో ఉన్నటు వంటి ఫీజిబిలిటీ అన్నిటిని దృష్టిలో పెట్టుకుని గత సంవత్సరం ఎంత లాభం వచ్చింది అనేది కూడా దృష్టిలో పెట్టుకుని గిట్టుబాటుగా ఉండేటట్లు చూడడం జరుగుతుంది తప్ప వేరే కాదు.

శ్రీమతి జి. ధనసూర్యాపతి :- బెస్తవారికి ఆ చేపలు పట్టుకునేదానికి అవకాశం ఎప్పుడు కలిగిస్తారు, వాళ్ళు చాల ఇబ్బందులు పడుతున్నారు,

శ్రీ బి. సమ్మయ్య :- అధ్యక్షా, తప్పకుండా పరిశీలిస్తాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :- క్రెడిట్ కోపరేటివ్ సొసైటీలకు పై నుండి డబ్బులు యిచ్చే విషయమైతే, వయబిలిటికి ఒక ఏరియా కావలెను. ప్రతి గ్రామములో బెస్తలు అనండి, హరిజనులు అనండి వారు అక్కడున్న చెరువులో అలవాటుగా చేపలు పట్టుకొంటూనే వున్నారు. కాబట్టి వున్న పరిస్థితి ఇలా వుండగా, యింతో

తాలూకా నుండి వచ్చి, ఆపేరు పెట్టుకొని, సంఘాలు ఏర్పరచుకొని ఇంటర్‌పియర్ అవుతున్నారు. దీనిని అరికట్టి, ఎవరయితే గ్రామములో వుండి చేపలు పట్టే వృత్తి చేసుకొంటున్నారో, వాళ్ళందరిని ఒక సహకార సంఘంగా ఏర్పరచి, మధ్యదళారులను బయటనుండి రానివ్వకుండా, చేస్తే, ఆ గ్రామములో వున్నవారు బెనిఫిట్ పొందుటకు వీలుండును. ఆ విధంగా చేస్తారా?

శ్రీ బి. సమ్మయ్య :- చేపలు పట్టే బెస్తలు లేని గ్రామాలు కొన్ని వున్నాయి. అటువంటి వాటిని దృష్టిలో పెట్టుకొని, 2-3 గ్రామాలు కలిపి ఒక సొసైటీగా ఏర్పాటు చేయడం జరిగింది. మధ్యదళారీలు సంబంధించినంతవరకు, వాళ్ళను దూరము చేయాలనే ఉద్దేశముతోనే, ఈనాడు సొసైటీలకు ఫిష్ సీడ్ అధికంగా సప్లయి చేయాలనే ఉద్దేశముతోనే ప్రభుత్వము వుంది. ప్రతి గ్రామాన్ని సొసైటీగా ఏర్పాటు చేయాలనే నిర్బంధము చేసినట్లయితే, అక్కడున్న మెంబర్లకు నష్టము వస్తుందని రెప్రెజెంటేషన్స్ కూడా వున్నాయి. ఇవి సొసైటీలనుండి వచ్చినటువంటివి. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని మరొకసారి చర్య తీసుకొంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:- వారు మత్స్యపరిశ్రమ శాఖను చూస్తున్నారు. కాబట్టి, మత్స్యకారుల యొక్క జీవిత పరిస్థితి వారికి తెలిసి వుండాలి. మీరు చెప్పేది ఎక్సెప్షనల్ కేసు 2-3 గ్రామాలు కలిసి సొసైటీగా పెట్టుకుంటే నాకు అభ్యంతరము లేదు. సర్వ సాధారణంగా ఏ గ్రామానికి ఆ గ్రామములోని చెరువులో అక్కడి బెస్తలు గాని, ఆ వృత్తిచేసే ఇతరులుగాని, చేపలు పట్టుకొని అమ్ముకుంటూ వుంటారు. దాన్ని చట్టబద్ధం లేదా కోపరేటివ్ బద్ధము చేస్తే, వారి జీవితాలకు భద్రత వుంటుంది. దాన్ని ఎందుకు ఆలోచన చేయరు? ఎక్సెప్షనల్ కేసెస్‌లో 2-3 గ్రామాలు కలిపి సొసైటీగా చేస్తే చేయండి. కాని వున్న పరిస్థితులను బట్టి, ప్రతి గ్రామములో సొసైటీలను ఏర్పాటు చేయుటకు ఎంకరేజ్ చేస్తారా?

శ్రీ బి. సమ్మయ్య :- వారు చెప్పింది చూస్తే ఒక ఇబ్బంది కనబడు తున్నది. ఒక గ్రామములో చాలా పెద్ద చెరువు వుండి, తక్కువ మంది బెస్తలు వుండవచ్చు. వేరే గ్రామములో చిన్న చెరువులుండి, బెస్తలు చాలా మంది వుండవచ్చు. కాబట్టి అటువంటి వాళ్లను కలిపి ఒక సొసైటీగా ఏర్పాటు చేస్తే, అందరికి లాభము పొందే అవకాశముంటుంది. ఇది నేను చెప్పిన సలహా కాదు. అక్కడి మత్స్యకారుల ఉద్దేశాన్ని చెబుతున్నాను.

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు) :- మంత్రివర్యులు ఎందుచేత దీనిని గురించి

ఇంత ఎక్కువగా చెప్పవలసి వచ్చిందో నాకు అర్థము కావడం లేదు. ఏ గ్రామములో నైనా అక్కడున్న బెస్తలు గాని, హరిజనులు గాని, క్రిస్టియన్స్ గాని, ఎవరయినా గాని చేపలుపట్టే వారికి సొసైటీగా ఫారం చేసేటప్పుడు వారికి ఎట్‌ఫస్ట్ ప్రయారిటీ యివ్వాలి. నా నియోజక వర్గములో నేనొక రెప్రజెంటేషన్ యిచ్చాను. ఒక గ్రామములో హరిజనులు, క్రిష్టియన్స్ కలిసి సొసైటీగా ఫారం అయ్యేటప్పుడు, అల్లూరు అనే మరొక గ్రామం నుండి మధ్య దళారీలు వచ్చి, ఆక్రమించుకొన్నారు. వారికి సొసైటీ యిచ్చారుగాని ఆ గ్రామము వారికి యివ్వలేదు. కాబట్టి దీనిని సీరియస్‌గా తీసుకొని దానిని అరికట్టవలెనని కోరుతున్నాను. ప్రతి గ్రామాన్ని అక్కడి వారితో సొసైటీగా చేయాలి.

శ్రీ బి. సమ్మయ్య :- ఈ విషయంలో, ఇంతకు ముందే సమితి అధ్యక్షుల సమావేశములో గత ముఖ్య మంత్రి అంజయ్య గారి కాలములో ప్రతి గ్రామాన్ని సొసైటీగా ఏర్పాటు చేయాలని అన్నప్పుడు, దానిపై క్యాబినెట్ సబ్ కమిటీని వేయడం కూలంకషంగా డిస్కస్ చేసిన తరువాతనే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ నిర్ణయం ఆ విధంగా జరిగింది. అన్ని పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, అది వయబిలిటీ కాదనే విషయం నిర్ణయించడం జరిగింది. ఇప్పుడు ఇంతమంది సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి, తిరిగి దీనిని పునరాలోచన చేస్తానని మనవి చేస్తున్నాను.

## RECOVERY OF DEAD BODY OF SAKSHI RAMKRISHNAMMA AT KONDANGI LOCK OF CAMP BELL CANAL

326—

*8284 Q— Sri B. Niranjan Rao : (Melleswaram) Will the Dy. Chief Minister be pleased to state :

(a) whether it is a fact that the dead-Body of one Sakshi Ramakrishnamma was recovered at Kondangi lock of Camp Bell Canal a year ago : it is in January, 1980

(b) whether his son Sreerama Murthy has sent representation suspecting foul play in this matter : to the Chief Minister and Collector, Krishna District ; and

(c) whether any case is registered in Mudinepalli Police Station of Krishna District and charge sheet filed?

ముఖ్యమంత్రి (శ్రీ బి. వెంకట్రాం)

(ఎ) అవునండీ.

(బి) అవునండీ.

(సి) అవునండి. 14-7-79 తేదీన ముదినేపల్లి పోలీసుస్టేషనులో "మనిషి కనపడుట లేదు." అను విభాగం క్రింద నేరం నెం. 51/79 గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. కూలంకషంగా దర్యాప్తు చేయడానికి ఈ కేసులను సి.బి.సి.ఐ.డి కి అప్పగించారు. మృతి చెందిన వ్యక్తి ఎముకలు మొదలైన వాటిని హైదరాబాదు లోని ఫోరెన్ సిక్ సైన్సు లేబరేటరీ ప్రొఫెసరు అభిప్రాయం కొరకు పంపించారు. ఆయన అభిప్రాయం ఇంకా అందవలసి వుంది. అందిన తరువాత చార్జి షీటు ఫైలు చేస్తారు.

శ్రీ బి. నిరంజన రావు :- ఎప్పుడు ఫొరెన్సిక్ లాబొరేటరికి పంపారు? ఇంత డిలేకు కారణమేమి? ఎప్పుడు చార్జిషీటు దాఖలు చేస్తారు?

శ్రీ బి. వెంకట్రాం :- ఇది చాలా పెక్యూలియర్ కేసయింది. అతను కనబడకుండా పోయిన తరువాత 22-7-79న ఉదయం 6 గంటల సమయంలో కొన్ని ఎముకలు, కాళ్ళు, గుడ్డలు కొడంగి అనే గ్రామములో, డ్రెయినేజి కాలువ ప్రక్కన కనుగొనడం జరిగింది. అతని ఫుల్ ఫోటో తీసి, అతని స్కల్ తీసి, అతనిదా కాదా అని ముఖ్యంగా నిర్ణయం చేయవలసి వచ్చింది. ఇందులో టెక్నికల్ యాస్పెక్ట్ చాలా ఇన్వాల్వయి వుంది. అందువల్ల ఫోరెన్సిక్ లాబొరేటరీకి అప్పుడే పంపడం జరిగింది. తరువాత, ఫోరెన్సిక్ డిపార్టుమెంటు మెడికల్ కాలేజి, గుంటూరుకు పరిశీలన కొరకు పంపాము. తరువాత

**the sex of the deceased, the age of the deceased and the cause of the death...**

ఇవన్ని నిర్ణయం చేయవలసిందిగా అడగడం జరిగింది. పోలీసు ఇన్వెస్టిగేషన్ సంబంధించినంతవరకు సి.బి.సి.ఐ.డి.కి స్టేట్ క్రైం బ్రాంచి సి ఐ.డి.కి నవంబరు, 1980లో రెఫర్ చేశాము. తరువాత ఈ టెక్నికల్ ఆస్పెక్ట్ విషయమై ప్రొఫెసర్, ఫోరెన్సిక్ మెడిసిన్, ఉస్మానియా మెడికల్ కాలేజి, హైదరాబాదుకు, సూపరిన్టెన్డెంట్ ఆఫ్ ఫోటోగ్రఫీకి, దానికి సంబంధించిన రికార్డ్సు, డెడ్ బాడీ స్కల్ ఇవన్నీ కూడా పంపడం జరిగింది. అక్కడనుండి రిపోర్టు రాకుండానే, క్రైం ఎవరు చేసింది ఫీక్సవ్

చేయడం కష్టము. కాబట్టి ఆ రిపోర్టుకొరకు ఆవెయిట్ చేస్తున్నాము. [illegible] చేస్తున్నాము. త్వరలో చర్య తీసుకొంటాము. .

శ్రీ పి. నిరంజనరావు :- ఎలాబొరేట్‌గా చెప్పారు. రెండు సంవత్సరముల నుండి ఇది పెండింగులో వుంది. 2-3 మాసాలలో పూర్తి అయ్యేలా చూస్తారా?

శ్రీ బి. వెంకట్రాం :- ఈలోపలనే అయ్యేదానికి ప్రయత్నిస్తాము.

## MATTERS UNDER RULE 329 RE: RAID BY A GANG OF ROBBERS ON A LORRY AT BITRAGUNTA CHECKPOST

శ్రీ సి. హెచ్ విఠల్‌రెడ్డి :- ఈ నెల 14వ తేదీన చెక్‌పోస్టు వద్ద లారీని ఆపడం జరిగింది. చెక్‌పోస్టు స్టాఫ్ అందులో వస్తువులను పరిశీలన చేయడానికి ఆపు చేశారు అట్లా లారీని ఆపిన తరువాత లారీని పరిశీలనచేస్తూ ఉండగా చుట్టుపక్కల ఉన్న దొంగలు వచ్చి లారీపైన దాడిచేసి వాళ్ళదగ్గర ఉన్న డబ్బు యితర పరికరాలు దోచు కుపోవడం జరిగింది. అట్లా 15 వేల రూపాయలు దుండగులు దోచుకుపోయారు. ఆ దొంగలకు చెక్‌పోస్టువారికి సంబంధం ఏమైనా ఉందేమో తెలియదు. ఈ విధంగా చెక్ పోస్టువారికి కూడా రక్షణ లేకుండా పోయింది. మిగతా లారీలవారికి కూడా రక్షణ లేకుండ పోయింది. ఈ విధంగా మన రాష్ట్రంలో విపరీతంగా దొంగతనాలు జరుగు తున్నాయి. అక్కడ లారీ డ్రైవర్లు, క్లీనర్లు రక్షణ కోసం దుండగులమీద పడిన వ్పుడు పోలీసువారు లారీ డ్రయివర్లమీద, క్లీనర్ల మీద కేసు నమోదు చేసారు. కాని ముఖ్యమంత్రిగారికి వచ్చిన ఇన్‌ఫర్‌మేషన్ ఎవరు యిచ్చారో ఏమిటో తెలియదు. ఈ సంఘటన మీద పరిశీలించడానికి దోషులైనవారిమీద కఠిన చర్యలు తీసుకోవడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

డాక్టర్ ఎస్. చంద్రమౌళి (చీరాల) :- ఈ సంఘటన స్వాతంత్ర్యదినో త్సవం రోజున జరిగింది ఇపుడు విఠల్‌రెడ్డిగారు చెప్పినట్లు దొంగలకు, చెక్‌పోస్టు వారికి ఏమైనా సంబంధం ఉందేమో అనే అనుమానం ఉంది. చెక్‌పోస్టువద్ద లారీని ఆపిన మూలంగా యీ దోపిడి జరిగింది. ఈ నష్టాలకు కారణం అధికారులు ఆ లారీని ఆపడం మూలంగా జరిగింది. కాబట్టి ఆ నష్టాన్ని పూరించడానికి లారీవారికి ప్రభు త్వమే నష్టపరిహారం యివ్వాలి. ఇదివరకే అక్కడ ఆఫీసర్లమీద కొన్ని ఆరోపణలు ఉన్నాయి. అక్కడ యిదివరకు యిటువంటి నేరాలు కూడా జరిగినాయి. అందువల్ల ఎవరు యీ సంఘటనకు బాధ్యులో వారిని తక్షణమే బర్తరఫ్ చేయాలని కూడా ముఖ్య మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ భవనం వెంకట్రామ్ :- గౌరవసభ్యులు చెప్పినట్లు 16-8-1982 తేదీన బిట్రగుంట చెక్‌పోస్టు వద్ద దోపిడీ ఏమీ జరగలేదు. బిట్రగుంట చెక్‌పోస్టువద్ద 14-8-1982 తేదీ రాత్రి 20 మంది లారీ డ్రయివర్లు క్లీనర్సు చెక్‌పోస్టు వద్ద లారీలు ఆపినపుడు యిద్దరువ్యక్తులు అక్కడకు దగ్గరలో ఉన్న ఓవరు బ్రిడ్జిని దాటి లారీ డ్రయివరును బందించి చెక్‌పోస్టువద్ద విధి నిర్వహణలో ఉన్న సిబ్బందిని తిట్టి చెక్‌పోస్టును కూడా తగలబెడతామని బెదిరించారు. చెక్‌పోస్టుకు నిప్పు కూడా పెట్టారు. అందువల్ల 900 రూపాయలు ఉన్న డబ్బు పెట్టె కాలిపోయింది. అప్పుడు ఐ.పి.సి. 347, 432 విభాగాల క్రింద కేసును పోలీసులు నమోదు చేసారు. ఈ సంఘటన జరిగిన అరగంటలో పోలీసులు చెక్‌పోస్టు వద్దకు వెళ్లారు. కాని నేరస్తులు అప్పుడు కనిపించ లేదు. చెక్‌పోస్టు కాపాడుతున్న గందరగోళంలో రాకపోకలు ఆగిపోయాయి. పోలీసులు దొంగలు ముఠాతో కలిసి దాడిచేసారని చెప్పడం నిజం కాదు. అటువంటి ఫిర్యాదు ఎవరూ కూడా చేయలేదు. ఈ సంవత్సరంనుంచి చెక్‌పోస్టు వద్ద గస్తీ ఏర్పాటు చేసారు. లారీ డ్రయివరును దోచుకున్నారని ఎవరు ఫిర్యాదు చేయలేదు.

నాకు కూడా దీనిలో కొంత నిగూఢ అర్థం ఉన్నట్లు కనిపిస్తోంది. అందువల్ల కలెక్టరును డిటైలు రిపోర్టు పంపవలసిందిగా కోరుతున్నాను. చెక్‌పోస్టువారికి, లారీలవారికి అంతక్రముందు తగాదాలు ఏమీ లేనట్లు తెలుస్తోంది. ఏమైనా యీ విషయంలో ప్రోబ్ కావాలి. కలెక్టరుగారికి ఎంక్వయిరీ చేసి రిపోర్టు పంపమని చెప్పడం జరిగింది.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :- చెక్‌పోస్టు వాళ్ళు లారీ డ్రయివర్లు అందరూ కలిసి అక్కడ రక్షణ లేదని పోలీసువారికి తెలియజేయడం జరిగింది. చెక్‌పోస్టు గుమాస్తాకు దెబ్బలు తగల లేదని వారికి రిపోర్టు ఎట్లాగు వచ్చిందో తెలియదు. ఇప్పుడు మరల యీ కేసు విషయం పరిశీలనకు పంపిస్తామంటున్నారు. చెక్‌పోస్టు గుమాస్తాకు దెబ్బలు తగిలి ఆసుపత్రిలోకూడా చేర్చడం జరిగింది. అది కూడా పరిశీలన చేయాలని కోరుతున్నాను.

జవాబు లేదు.

రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ :- జవాబు ఏమైనా ముఖ్యమంత్రిగారు యిస్తారా?

శ్రీ భవనం వెంకట్రామ్ :- జవాబు యివ్వకపోవడం అంటే గౌరవసభ్యులు చెప్పిన విషయాలు దృష్టిలో పెట్టుకుంటానని అర్థం.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) :- మొన్న ప్రమాదంలో ఆరుగురు ప్రయాణికులు 429 లో కలిసిపోయాయి. ఎందులో ఘాట్ రోడ్డుమీద బస్సు హాల్ట్, టోపిడి విషయంమీద కూడా ఉన్నాయి.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్ : అన్ని కూడా డిమాండ్సు మీద మాట్లాడ వచ్చును.

## RE; FIRING OF THE R. T. C. STAFF AT CUDDAPAH

శ్రీ సిహెచ్. విరజ్ రెడ్డి :- అధ్యక్షా, మనరాష్ట్రంలో ఆర్.టి.సి.కి 60 లక్షల నష్టం వచ్చింది. ఈ నష్టానికి కారణమైన ప్రైవేటు కారియర్స్‌కు-ఇతర కాంట్రాక్ట్ సు-పర్మిట్సు ఇవ్వవద్దని ఆర్.టి.సి సిబ్బంది కోరుతూ వచ్చింది. కాని, ప్రైవేటు కారియర్స్‌కు పర్మిట్సు యిస్తూనే వున్నారు. ఈ పద్ధతి బాగులేదని, దీనివలన తీవ్రంగా నష్టం వస్తున్నదని కడప డిపోలో ఆర్.టి.సి సిబ్బంది అంతా వీటిని యివ్వవద్దని ప్రతిఘటించారు. రాష్ట్రప్రభుత్వ పాలసీకి వ్యతిరేకంగా పర్మిట్సు యిచ్చే అధికారులు ఆర్.టి.సికి తీవ్రమైన నష్టం కలుగచేస్తున్నారు. ప్రైవేటు కారియర్స్‌కు పర్మిట్సు యిస్తున్నారు. సిబ్బంది ప్రతిఘటించిన పర్యవసానంగా, అధికారులు వారిపై దౌర్జన్యానికి పూనుకున్నారు. చివరకు ఫైరింగు ప్రారంభించారు. ఇంత నష్టం ఆర్.టి.సికి వస్తుంటే, అధికారులు యీ విధంగా ప్రైవేటు కారియర్స్ వారికి పర్మిట్సు యిస్తూ వుంటే, ఇంత జాతీయ నష్టం జరుగుతూవుంటే, దీనిని ప్రతిఘటించవలసిన బాధ్యత అందరిపైనా వుంది. ఇటువంటి అవినీతి అధికారులను సస్పెండు చేసి, చర్య తీసుకోవాలి. ఇటువంటి లాస్ రాకుండా నివారించడానికి ముందుకు వచ్చిన ఆర్.టి.సి సిబ్బందికి, కార్మికులకు రక్షణ ఇవ్వవలసి వుంది. ప్రైవేటు కారియర్స్‌వారికి ఇచ్చిన పర్మిట్సు వెంటనే రద్దు చెయ్యాలి. మూడు నాలుగు డిపోలలో దీనిపై పెద్ద ఆందోళన వచ్చింది. బస్సులు ఆగిపోవడం జరిగింది ముఖ్యమంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, దీనిపై తగు చర్యలు వెంటనే తీసుకోవలసిందిగా మనవి చేస్తున్నాను.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు (ఉయ్యూరు) :- అధ్యక్షా కడప డిపోకు సంబంధించి-ఆ ప్రాంతంలో ప్రైవేటు కారియర్స్ నడపడానికి వ్యతిరేకంగా ఆర్.టి.సి ఉద్యోగులు ప్రభుత్వ దృష్టికి, శాసనసభ దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది. ఇది చాలా పెక్యూలియర్ సిట్యుయేషన్. ఈ విధంగా వారు ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చినా, 20న తేదీన అక్కడ మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టరును ప్రైవేటు కారియర్స్

తిరగడంపై చర్య తీసుకోవలసిందిగా కోరినా, యాక్షన్ తీసుకోలేదు, ఈలోగా ఇంకో బస్సు వచ్చింది. ప్రైవేటు బస్సులవారు, పర్మిటు యిచ్చినవారు, కమ్మక్కై యీ విధంగా ప్రైవేటు బస్సులు నడపడానికి అవకాశం యిస్తున్నారని ఆవేశంగా ఉద్యోగులు చెప్పడం జరిగింది. అంతలో మోటార్ వెహికిల్స్ ఇన్స్పెక్టర్ ఫైరింగ్ ఓపెన్ చేశారు. అదృష్టవశాత్తూ ఎవరికి గుళ్ళు తగలలేదు. ఆ సమయంలో ఆయన పూర్తిగా డ్రంకెన్ స్టేజ్‌లో వున్నాడు, ఆర్.టి.సి ఉద్యోగులు ఆయనను ఓవర్‌పవర్ చేసి, ఆయననుండి రివాల్వర్ లాక్కున్నారు. అతన్ని వెంటనే సస్పెండ్ చెయ్యాలి, ఇటువంటి వెపన్ అతని పొసెసన్‌లో వుండడానికి లైసెన్సు వుందా ? వుంటే, వర్కర్సుపై కాల్చమని వుందా ? అతను పూర్తిగా ఆ సమయంలో డ్రంకన్ స్టేజిలో వున్నాడు. అతన్ని వెంటనే సస్పెండ్ చేసి, తప్పుడు కేసులు బనాయించిన వారిని వారిపై కేసెస్ విత్‌డ్రా చేసి, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవలసిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ బి. వెంకట్రాం :- అధ్యక్షా, 1982 ఫిబ్రవరిలో జారీచేసిన కాంట్రాక్టు కారియర్ పర్మిట్సును రద్దు చెయ్యమని రోడ్డు రవాణాసంస్థ ఉద్యోగులు 8-7-82వ తేదీ నుండి రిలే నిరహార దీక్షకు పూనుకున్నారు. 12-7-82న రోడ్డు రవాణాసంస్థ సంఘ ఉద్యోగులు ప్రాంతీయ రవాణాధికారి కార్యాలయంలో దుర్భాషలాడి ఆయనను ఘెరావ్ చేశారు. తరువాత, వివిధ సందర్భాలలో కాంట్రాక్టు కారియర్స్‌పై దాడిచేసి, బాగా నష్టపరచి, ప్రైవేటు ఆపరేటర్సుపై దౌర్జన్యం చేశారు. ఉద్యోగులు ప్రయాణీకులను క్రిందకు లాగి, కండక్టర్సు నుంచి నగదు తీసుకొని, ప్రయాణీకులను బయటికి త్రోసి వేశారు. కాంట్రాక్టు బస్సులు నడిచినప్పుడల్లా, లేక వాటిని రోడ్డుపైకి తీసుకు వచ్చినప్పుడల్లా రోడ్డురవాణా పనివారు శాంతిభద్రతలు లక్ష్యపెట్టకుండా దౌర్జన్యానికి పూనుకున్నారు. భారతీయ శిక్షాస్మృతి - 147, 148, 341, 427, 379 విభాగాలు కలుపుకుని, పోలీసులు ఆ జిల్లాలలో వివిధ భాగాల క్రింద 8 కేసులు నమోదు చేశారు. రిలే నిరహారదీక్ష 20-8-82 వరకు కొనసాగింది. పనివారు వెళ్ళి, రోడ్లపై కాంట్రాక్టు కారియర్సు, బస్సులపై దాడి జరపడానికి, వారికి ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణాసంస్థ డివిజినల్ మేనేజరు, ప్రాంతీయ మేనేజరు, ఆ సంస్థ బస్సులను యివ్వడం ద్వారా వారిని ప్రోత్సహించినట్లుగా అనుమానించబడింది. రెండు బస్సులు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దౌర్జన్యానికి పూనుకున్నందుకు ఆర్. టి. సి. ఉద్యోగులను అరెస్టు చెయ్యడం జరిగింది. ఆ సంస్థ పనివారు చట్టాన్ని తమ చేతిలోకి తీసుకుని, డివిజనల్ మేనేజరు, ప్రాంతీయ మేనేజరు మద్దతుతో సమ్మె వ్యతిరేక శక్తులను బెదిరించడమే గాక, సంస్థ బస్సులను దురుపయోగం చెయ్యడం, విచక్షణారహితంగా దౌర్జన్య

చర్యలు అవలంభించడం జరిగింది. ఆ సంస్థకు చెందిన జీపును కూడా దురుపయోగం చేసినట్లుగా తెలిసినది. 12-7-82వ తేదీన కడప - కర్నూలు రోడ్డుపై కడప పట్టణ పొలిమేరలలో, మూడు రోడ్ల కూడలిలో వాహనాల ఇన్‌స్పెక్టరు ట్రాఫిక్ సర్వే నిర్వహిస్తున్నప్పుడు డివిజనల్ మేనేజరు శ్రీ భాస్కరరావు ఒక నేరంలో ఇరుక్కున్నారు. ఆ సంస్థ ఉద్యోగులు దాదాపు 50 మంది ఎ. ఎ. జడ్ - 871, ఎ. పి. సి-7378 నంబర్లుగల ఆ సంస్థ బస్సులను కుదుర్చుకుని ఖాళీగావున్న 3448 నం. గల కాంట్రాక్టు కారియరు బస్సును ఆపి, ఆ బస్సుకు నష్టం కలిగించారు. అనవసరంగా కాంట్రాక్టు బస్సుకు నష్టం కలిగించవద్దని మోటారు వెహికిల్స్ ఇన్‌స్పెక్టరు వారించినప్పుడు ఆ సంస్థ పనివారు ఆయనపై దౌర్జన్యం చేశారు. ఆయన ఆత్మరక్షణ కొరకు తమవద్ద వున్న పిస్తోలు నుంచి గాలిలోకి ఒకసారి కాల్పులు జరిపారు.

రోడ్డు రవాణాసంస్థ పనివారు ఆయన పిస్తోలును కంటి అద్దాలను లాక్కున్నారు. పోలీసులు నలుగురిని అరెస్టు చేసి కేసులు నమోదుచేశారు. రోడ్డు రవాణాసంస్థ ఉద్యోగులు పోలీసులకు ఏ విధమైన ఫిర్యాదులు దాఖలు చేయలేదు. వారు మోటారు వెహికలు ఇన్‌స్పెక్టరు వచ్చినపుడు సమ్మె ఆరంభించారు. మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టరుకు రక్షణ ఇవ్వాలనే దానిపై రోడ్డు రవాణా అథార్టీ ఉద్యోగులు పెన్‌డౌన్ స్ట్రియిక్ చేసారు. ఆయనపై జరిగిన దౌర్జన్యానికి కడప అర్‌డివో ఉద్యోగులు 20-8-82న తమ విధులకు హాజరైనారు. ప్రాంతీయ రోడ్డు రవాణా మేనేజరును హెచ్చరించడం జరిగింది. ప్రాంతీయసంస్థ రవాణా ఉద్యోగులు 21-8-1982 నిరవధిక సమ్మెను ప్రారంభించారు. మోటారు వెహికల్ ఇనస్పెక్టరు 19-8-82న కాల్పులకు దిగిన పరిస్థితులను గురించి న్యాయవిచారణ జరపడానికి మేజిస్ట్రేటుకు ఉత్తరువులు వేసారు. 19-8-82న మోటారు వెహికలు ఇన్‌స్పెక్టరు నుంచి లాక్కున్న 082 పిస్తోలును 560440 పోలీసులకు అప్పగించాలని ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణాసంస్థ కడప డిపోకు చెందిన నరసింహులుకు కేసు పెట్టిన మీదట సబ్ ఇన్‌స్పెక్టరుకు దానిని అప్పగించారు. 19-8-1982 సంఘటనలను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణాసంస్థ ఉద్యోగులు 20-8-1982న సమ్మె ప్రారంభించి 21-8-1982 మధ్యాహ్నం మూడు గంటలకు విరమించి పనిలో చేరారు. రవాణా సౌకర్యాలు నిలుపబడలేదు.

శ్రీ గౌతు లచ్చన్న :- ఒకపక్క మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టరు ఆత్మరక్షణకై కాల్పులు జరిపినట్లు చెబుతున్నారు. తరువాత మెజిస్ట్రేటు చేత విచారణ చేయిస్తున్నట్లు చెప్పారు. ఆత్మరక్షణకై కాల్పులు జరిపినట్లు ఒకప్రక్క చెబుతూ

విచారణ చేయిస్తామని చెప్పడంవల్ల ఏమైనా న్యాయం జరుగుతుందని భావిస్తున్నారా ? ఎటువంటి విచారణ లేకుండా ఆత్మరక్షణకై కాల్పులు జరిపినట్లు రిపోర్టు చదివిన తరువాత ఆ విచారణవల్ల ఫలితం ఉంటుందా అది నా ప్రశ్న. డిఫెన్స్ ఏ విధంగా ఉంటుందో ముందుగా మీరే చెప్పారు.

శ్రీ బి. వెంకట్రాం :- కొన్ని ప్రశ్నలు వేయకపోవడం న్యాయం కాదు. వేసిన తరువాత చెప్పకపోతే మీరు ఊరుకోరు.

శ్రీ గౌతు లచ్చన్న :- ప్రశ్నలు వేసారు కనుక మీకు సరైన సమాధానం చెప్పము అంటారా ? దీనిని బట్టి నేరం చేసినవారిని రక్షించడం విద్యుక్తధర్మమని ప్రభుత్వ పాలసిగా మనకు అర్థం అవుతుంది, శాసనసభా వేదికలోనే ఆర్‌టిసిని చూసే ఉప ముఖ్యమంత్రిగారు కంట్రాక్టు కారేజీలవల్ల ఆర్టీసీకి నష్టం వస్తున్నదని చెప్పారు. ప్రభుత్వ విధానానికి అనుకూలంగా ఆర్టీసీ ఉద్యోగులు, పనివారు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకించే చర్యలు తీసుకునే ఆర్‌టిఏపై కాంట్రాక్టు కారేజీలకు పర్మిట్లు ఇచ్చే విధానానికి వ్యతిరేకంగా ఆందోళన చేసే పరిస్థితి ఎందుకు వచ్చింది ? ఆ విధంగా ఆందోళన చేస్తేకాని ఆర్‌టిఏ ఉద్యోగులు ప్రభుత్వ పాలసికి అనుకూలంగా చర్య తీసుకోరని భావమే కాదా. అటువంటి ఆర్టీసీ ఉద్యోగులపై అదనంగా చర్యలు తీసుకొని వారిపై దౌర్జన్యాలు కూడా చేస్తారు. డిపార్టుమెంటు పంపిన రిపోర్టునే కళ్ళు మూసుకుని ఉన్నది ఉన్నట్లు ఇక్కడ చదవడం ప్రతీ మంత్రికి పరిపాటి అయిపోయింది. నిజమో కాదో పరిశీలించి తరువాత చదువుదామనే ఆలోచనలేదు. సనాతనంగా వస్తున్న ఆచారం ఇది. ఆత్మరక్షణకై కాల్పులు జరిపాడని ముందు పంపిన రిపోర్టు చదివి తరువాత ఇంక్వైరీ చేయిస్తానంటే ఏమీ ప్రయోజనం ?

శ్రీ బి. వెంకట్రాం :- నేను కళ్ళు మూసుకొని చదివానో కళ్ళు తెరిచి చదివానో లచ్చన్న గారు కళ్లు తెరచుకునే చూస్తున్నారనుకుంటాను.

శ్రీ గౌతు లచ్చన్న :- నిజమోకాదో తెలుసుకోకుండా చదివితే కళ్ళు మూసుకుని చదివాడని అనడం మనకు ఉన్నదే.

శ్రీ బి. వెంకట్రాం :- ఏదైనా విషయం వచ్చినప్పుడు, క్రిందికి వ్రాయడం, వారినుంచి రిపోర్టు తెప్పించుకోడం సహజం. 1954లో లచ్చన్న గారు మంత్రిగా ఉన్నప్పుడు కూడా అదే చేసారనుకుంటాను.

శ్రీ గౌతు లచ్చన్న :- నేను ఎప్పుడూ అలా చేయలేదు. అనుమానం ఉంటే

విచారించకుండా శాసనసభలో సమాధానం చెప్పలేదు.

శ్రీ బి. వెంకట్రాం :— మేము కూడా విచారిస్తాం.

శ్రీ గౌతు లచ్చన్న :— లేదని సమాధానం బట్టి రుజువైనది.

శ్రీ బి. వెంకట్రాం :— ప్రశ్న వేసేటప్పుడు సమాధానం చెప్పేటప్పుడు ఆయన ఇచ్చే రిప్లయి, అక్కడ ఉండే పరిస్థితి కూలంకషంగా విచారణ చేసినప్పుడు ఈ విషయం కూడా వస్తుంది. విచారణలో ఉన్నప్పుడు ఆ విషయం చెప్పకపోతే ఎందుకు కాల్చారని అడుగుతారు కదా. ఇప్పుడే కాల్చే పరిస్థితి ఎందుకు వచ్చింది అంటారు. అప్పుడైనా ఆత్మరక్షణకు కాల్చారని డ్రైవరు చెప్పక తప్పదు. అడిగారు కనుక చెప్పటం జరిగింది. చెప్పడం వల్ల న్యాయం జరగదు అంటే ఎట్లా ? చెబితే ఒక చావు. చెప్పకపోతే ఒకచావు లచ్చన్న గారితో.

శ్రీ గౌతు లచ్చన్న :— ఏ చావు వద్దు కాని విచారణ చేయిస్తున్నాం అన్నప్పుడు ఆయన ఆ విధంగా అంటున్నాడు. అందులోని నిజానిజాలు తెలుసుకో డానికి విచారణ చేయిస్తున్నాం అనవచ్చు కదా. ఆత్మరక్షణకై ఆయన కాల్చారని ఎంఫటిక్‌గా చెప్పడంలో న్యాయం ఉందా ? ఈ విధంగా రిపోర్టు వచ్చింది, దానిని విచారణ చేయిస్తున్నాను. అనవచ్చును కదా.

శ్రీ పి. శోభనాద్రీశ్వర రావు :— ఇంతవరకు మేము ప్రైవేటు ఆపరేటర్ల ప్రభావం, ప్రాబల్యం ఒక్క ట్రాన్సుపోర్టు మీదనే అనుకున్నాము. పోలీసు డిపార్టు మెంటు మీద కూడా ఇంత గాఢంగా ఉందని మాకు ఐడియా లేదు. మోటారు వెహికల్ ఇనస్పెక్టరు ప్రాణ రక్షణ కోసం కాల్చాడని అంటున్నారు. తరువాత ఏమైనది? వారి సంస్థ ప్రమాదకరమైన పరిస్థితులలో పడుతోంది కనుక ప్రవేటు పర్మిట్లు ఆపాలని అనడం నేరమా? మీరు జరిపించే ఇంక్వైరీ రిటైర్డ్ జడ్జి చేతలో జిల్లా కలెక్టరు చేతితో చేయించండి. లేకపోతే న్యాయం జరుగదు.

శ్రీ బి. వెంకట్రాం :— గాలిలోకి కాల్చినందుకు కారణము అడగడం తప్ప వేరు విషయం కాదు. ఇది దీనికి సంబంధించిన యిస్యూ కాదు. ప్రైవేటు ఆపరేటర్స్‌ని కర్చ్ చేసే విషయంలో తప్పకుండా ప్రభుత్వం అన్ని విధాల చర్య తీసు కొంటుంది.

సి.హెచ్. విఠలరెడ్డి :— జాతీయం చేసిన రహదారుల పైన ప్రైవేటు

కారేజెస్‌కి పెర్మిట్స్ యివ్వడము అంటే మన ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించినట్లే కదా. ఆర్ టి సి సిబ్బంది ఇది అన్యాయము అని చెబితే మీరు ఓవర్‌లోడ్ చేస్తున్నారు కాబట్టి మీరు పదిపే బస్సులను ఆపివేయాలని చెప్పి వాటిని ఆపివేశారు. ఆ ఇనెస్పెక్టరు ఆత్మరక్షణకోసము ఫైరింగ్ చేశారు అంటే ఆయనకు ఏమైనా దెబ్బలు తగిలాయా? ఆయనపైన ఎవరైనా దాడి జరిపారా? హాస్పిటల్‌లో ఏమైనా అడ్మిట్ అయినాడా గాయాలతో, ఆత్మరక్షణ అని చెప్పి ముఖ్యమంత్రిగారు నాపైన దాడిచేయవచ్చును అని ఫైరింగ్ ఓపన్ చేసినట్టున్నారా? మన పోలీసులను అసలు జరుపుతున్నా, సిబ్బందిపైన కేసులు పెడుతున్నారు. వాటిని విత్‌డ్రా చేసుకోవాలి. కలెక్టరుచేత ఎంక్వయిరీ చేయించాలి.

శ్రీ బి. వెంకట్రాం :- గాలిలోకి కాల్పులు జరపకపోతే ఆయనకు చావు దెబ్బలు తగిలివుండేవి అన్నారు. ఏమైవుండేవారో, గాలిలోకి పేల్చారు. వారు పారిపోయారు. ఆయనకు దెబ్బలు తగలలేదు. విఠలరెడ్డిగారు మంచి అడ్వకేట్‌గా తయారవుతారు ఓపెన్ యూనివర్శిటీలో నేర్చుకొంటే బాగుంటుంది.

## ORAL ANSWERS TO QUESTIONS

330—B

### DEATH OF A PATIENT IN HUZURNAGAR GOVERNMENT HOSPITAL DUE TO NEGLIGENCE OF DOCTOR.

* S. N.Q.NO. 9964—D: Sarvasri Ch. Rajeswara Rao. Poola Subbaiah : (Markapur) D China Mallaiah (Indurthy) will the Minister for Health and Medical be Pleased to state :

a) Whether the Government are aware that student Sri Sudhakara Reddy died of an accident on 14th July at Huzurnagar Government Hospital :

b) whether it is a fact that no treatment was given on 13th and 14th July, 1982 :

c) whether it is also a fact that the Government had received several complaints of negligence against the Doctor Sri P. Radhakrishna Murthy ; and

d) whether any enquiry was conducted into the allegation contained in a Memorandum submitted by All India Students Federation (AISF) ?

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (శ్రీ ఎ. మదన మోహన్)

(ఎ) తెలుసండి.

(బి) కాదండి.

(సి) అవు ంట

(డి) జరిపారండి.

## CONSTRUCTION OF BUS DEPOT AT VENKATAGIRI IN NELLORE DIST.

327-

*10050—Q—Sri Nallapa Reddi Sereenivasul Reddi -Will the Deputy Chief Minister be Pleased to state :

a) whether the A. P. State Road Transport Corporation has sanctioned Rs. 13 Lakhas for the construction of bus Depot at Venkatagiri in Nellore District :

b) when it will be started : and

c) whether A. P. S. R. T. C. has taken possession of the site:

d) whether the State Government has issued a special G.O. to acquire land for the construction of the said bus station :

e) whether land has been acquired :

f) the estimated cost of bus station at Venkatagiri ; and

g) when the work will be started and completed ?

ఉప ముఖ్యమంత్రి (సి. జగనాధరావు)

(ఎ) అవునండి.

(బి) ఈ ప్రాంతంలోని మార్గాలు చేపట్టిన వెంటనే.

(సి) అవునండి.

(డి,ఇ) అవునండి.

(ఎఫ్) దాదాపు రూ. 4 లక్షలు.

(ఇ) ఇది వరకే సేకరించిన ప్రయివేటు భూమికి అదనంగా ఉన్న ప్రభుత్వ భూమిని స్వాధీనపరచుకొని సంస్థ అంచనాలు మంజూరు చేసిన వెంటనే పని ప్రారంభించబడుతుంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి : ఇందులో రెండు అంశాలు వున్నాయి. 1. డిపోకన్‌స్ట్రక్షన్. 2. బస్ స్టేషన్ కన్‌స్ట్రక్షను. బస్ స్టేషనుకు 4 లక్షల ఎస్టి మేటు వేశారు. ఎప్పుడైతే ఫార్మాలిటీస్ పూర్తవుతాయో అప్పుడు నిర్మిస్తామన్నారు. ఈ ఫార్మాలిటీస్ ఎప్పటికి పూర్తి అవుతాయి? ఎప్పుడు టెండరు పిలుస్తారు? బస్ డిపో కోసము 18 లక్షలు శాంక్షన్ అయిటెండర్స్ పిలిచారు. దీనిని ప్రైవలైజ్ చేయకుండా ఆ రూటులో వున్న బస్‌లన్నీ జాతీయం చేసినతరువాత కడతామంటున్నారు. 8 ఎకరాల ప్రభుత్వ భూమి యిచ్చారు. ఎన్‌క్రోచ్‌చేసి ఇతరులు వాడుకొనే అవకాశం వుంది. కనీసం కాంపౌండ్‌వాల్ కట్టి ఒక షెడ్ అయినా వేస్తారా? బస్‌స్టేషన్ ఎప్పుడు పూర్తి అవుతుంది?

శ్రీ సి. జగన్నాధరావు : బస్‌స్టేషనుకు 4 లక్షలు మంజూరు చేయడం జరిగింది. ఆ కార్యక్రమం తొందరగానే ప్రారంభించబడుతుంది. బస్ డిపోకు 18,80,000 అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ చేయడం జరిగింది. కాని అక్కడనుంచి వచ్చే బస్‌లు 8 వుంటాయి. కనుక నేషనలైజేషన్ కార్యక్రమం జరిగిన తరువాత బస్‌డిపో కట్టడం జరుగుతుంది. మిగతా స్థలాలలో ఈ విధంగానే చేయడం జరిగితే బస్‌డిపోలు ఖాళీగా వున్నాయి. మొదలు 18,80,000 పెట్టుబడి పెట్టి బస్‌డిపో కట్టి ఉపయోగం లేకుండా చేయడం పద్ధతి కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి : అవసరం లేకపోతే టెండర్స్ ఎందుకు పిలిచారు? వెంగళరెడ్డిగారు ట్రాన్సుపోర్ట్ మంత్రిగా వుండగా నా అన్‌స్టార్డు క్వశ్చనుకు యిచ్చిన అస్యూరెన్స్ వుంది. బస్‌డిపోకు 18 లక్షలు. బస్‌స్టేషనుకు 8 లక్షల అడ్మిని స్ట్రేటివ్ శాంక్షన్ వుంది. టెండర్లు పిలిచారు. 2,3 లక్షలు ఖర్చుపెట్టి కాంపౌండ్‌వాల్ కట్టి ఒక షెడ్ అయినా వేస్తే బాగుంటుంది. లేకపోతే ఎవరైనా ఆక్రమించుకొంటారు కదా.

శ్రీ సి. జగన్నాధరావు : దురాక్రమణ జరగకుండా చూస్తాము.డబ్బుకొరత వున్నపుడు ఈ విధంగా పెట్టుబడి పెట్టి వృధా చేయడం భావ్యము కాదని అనుకొనడం జరిగింది. బస్‌స్టేషన్‌కు 4 లక్షలు కేటాయించడం జరిగింది. ఇది తొందరగానే పూర్తి అవుతుంది.

శ్రీ ఎల్. ఆంజనేయులు (మహబూబ్‌నగర్) : కొన్ని లక్షలు ఖర్చు పెట్టి బస్ స్టేషనులు కడుతున్నారు. వాటి మెయింటెనెన్స్ చూడటంలేదు. కర్నాటకలో ప్రైవేటు వారు మెయింటెయిన్ చేస్తున్నారు. ఇక్కడ కూడ ప్రైవేటు వారికి యిస్తారా.

శ్రీ సి జగన్నాథరావు : ప్రైవేటు వారికిచ్చే సమస్య ఉత్పన్నించదు. ఆర్. టి.సి. యే మెయింటెయిన్ చేస్తుంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి : దురాక్రమణ జరగకుండా చూస్తామన్నారు. ఫెన్సింగ్ అయినా కట్టిస్తారా? లక్ష రూపాయలకంటె కాదు.

శ్రీ సి. జగన్నాథరావు : బడ్జెటు వచ్చులలో 20 కోట్లు ఖర్చు కాగల కోరిక లను యిక్కడ మాట్లాడిన సభ్యులు కోరారు. ఫెన్సింగ్ అవసరమైతే ఆలోచిస్తాము. దురాక్రమణ జరగకుండా చూస్తాము.

శ్రీ గౌతులచ్చన్న : మెయింటెనెన్స్ ప్రైవేటువారికిచ్చే ప్రసక్తి లేదన్నారు. బస్ స్టాండ్స్‌లలో లేవేటరీస్ చాల ఘోరముగా వున్నాయి. ఉపయోగించటానికి వీలు లేని పరిస్థితి వుంటున్నది. అసలు వీటిని ఎవరైనా ఇన్‌స్పెక్ట్ చేస్తున్నారా? శుభ్రముగా వుండకపోవుటవల్ల అంటురోగాలు వచ్చే పరిస్థితి వుంటున్నది. అందువల్ల వాటిని వాటిని శుభ్రము వుంచే చర్యలు తీసుకొంటారా?

10.00 a.m. శ్రీ సి. జగన్నాథరావు : తప్పకుండా తగిన ఆదేశాలిస్తాం.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి : నేషనలైజేషన్ రోజు కదతామన్నారు. ఎప్పుడు నేషనలైజ్ చేస్తారు?

శ్రీ సి. జగన్నాథరావు : తొందరగానే నోటిఫికేషన్ వస్తుంది. అప్పుడు నిర్ణయం తీసుకుంటాము.

## REVIVAL OF PRACTICE OF ADVANCING LOAN TO RYOTS THROUGH PRIMARY CO-OP. AGRICULTURAL DEVELOPMENT BANKS

328—

*9957— (V) Q Sarvasri V. Sobhanadreswara and P. Janardana Reddy-Will the Minister for Co-operation be pleased to state :

Whether the Government will revive the practice of advan-

**cing loan to the ryots through the Primary Co-operative Agriculture Development Banks for levelling and reclaimation on the lands?**

సహకార శాఖ మంత్రి (శ్రీ ఎన్. అమరనాథరెడ్డి)

(ఎ) భూమిని చదును చేయటానికి, సేద్యార్థం చేయడానికిగాను రైతులకు సహకార ప్రాథమిక వ్యవసాయ అభివృద్ధి బ్యాంకులు రుణాలను ఇస్తున్నాయి.

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు :- కొత్తగా వస్తున్న ఇరిగేషన్ ప్రాజెక్టు ఏరియాస్‌లో ఇస్తున్నాము. మా కృష్ణాజిల్లాలో, గుంటూరు జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో లెవెలింగ్‌కు పొడిమన్ను తోలుకోటానికి అవకాశం లేకుండా వుంది. కృష్ణా జిల్లాలోని డెల్టా ఏరియాలను ఇంకా లెవెలింగ్ చేసుకోవలసిన అవసరం వుంది. 70 సంవత్సరాల నుండి చెరకు, వరి వేస్తూ వుండటం వల్ల భూములు బలహీనపడ్డాయి, పొడిమన్ను వేసుకోవలసిన అవసరం వుంది కనుక లోగడ వున్న సౌకర్యం పునరుద్ధరించటానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి :- ప్రాజెక్టు కొత్తగా నిర్మాణం అవుతున్న చోట కమాండ్ ఏరియా క్రింద లెవెలింగ్‌కు 250 లక్షల రూపాయలు ఈ సంవత్సరం ఇవ్వడం జరిగింగి. పేదవారికి బంజరుభూములు ఇచ్చిన చోట లెవలెంగ్ చేసుకోవటానికి ఇవ్వడం జరిగింది. ఇండివిడ్యుపల్స్‌కు బావులు ఇచ్చిన చోట భూములు మరమత్తు చేసుకోటానికి ఇవ్వడం జరిగింది. ఏదైనా ప్రత్యేకంగా సాగు అయిన భూములకు మట్టిని తీసుకునే ఏర్పాటు చేయటానికి ఇంతకుముందు వున్న కార్యక్రమాన్ని పునరుద్ధించడానికి బ్యాంకు వారితో సంప్రదించి ఆ కార్యక్రమం చూస్తాము.

శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు (రాపూర్) :- బావుల క్రింద రిక్లమేషన్ ఇవ్వడం లేదు. మెట్టకు రిక్లమేషన్ లేదని నిషేదం పెట్టారు. దానిని విచారణ చేసి తగిన ఏర్పాట్లు చేస్తారా?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :_ వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు కొత్తగాబావులు త్రవ్వకోటానికి రుణాలు మంజూరు చేసిన బావుల క్రింద భూములను మరమ్మత్తు చేసుకోటానికి ఇచ్చే ఏర్పాటు వుంది.

శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు :- కొత్త బావుల క్రింద అది జరగడం లేదు. ల్యాండ్ మార్టిగేజ్ బ్యాంకులో అటువంటి ప్రొవిజన్ లేదు. నేను కూడా బ్యాంకులో పని చేశాను. నాకు తెలుసు. అవిధమైన అర్డర్ ఇప్పించటానికి ప్రయత్నం చేస్తారా?

ఎస్. అమరనాథ రెడ్డి :- కొన్ని ప్రాంతాలలో జరగకపోతే జరిపిస్తాము.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :- కొత్తగా ల్యాండ్ ఎసైన్‌మెంట్ జరుగుతున్నది. రిక్లమేషన్ కాసిదే భూమి దున్నకోటానికి వీలులేదు. వాటికి కొత్త ఆర్డర్ జారీ చేస్తారా?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :- ఆర్డర్సు పంపించి భూమి లెవెలింగ్ చేసుకోటానికి ఏర్పాట్లు చేయిస్తాను.

శ్రీ ఎ. వెంకటేశ్వర్లు :- కమాండ్ ఏరియాలో వ్యవసాయ అభివృద్ధి బ్యాంకులు ఎకరానికి వేయి రూపాయలు ఇస్తామన్నారు. అది లెవెలింగ్‌కు ఏమాత్రం చాలటం లేదు. కనీసం 2000 వేల రూపాయలకు తక్కువ కాకుండా రెండు ఇన్‌స్టాన్‌మెంట్స్‌లో ఇప్పించటానికి ప్రయత్నిస్తారా? 843 నుండి 1483 వరకూ ఒక రేంజ్ పెట్టాము. కమాండ్ ఏరియాస్‌లో కొత్తగా సాగు చేసే భూములకు లెవెల్ చేసుకోటానికి టెక్నికల్ కమిటీ ఇది చాలదంటే ఎక్కువ ఇద్దాము టెక్నికల్ కమిటీని సమావేశ పరచి చేయిస్తాము.

శ్రీ ఎ. వెంకటేశ్వర్లు (వినుకొండ) ; యూనిఫారమ్ రేటు పెట్టారు. ఒక చోట ఎకరానికి ఎక్కువ అవుతుంది. ఒకచోట తక్కువ అవుతుంది, కనీసం ఇచ్చే అప్పను 2500 రూపాయలకు పెంచండి.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి ;- అది ఎగ్జామిన్ చేస్తాను.

మిస్టరు డెప్యూటి స్పీకరు :- ప్రశ్న 329 పోస్ట్ పోన్ చేయబడింది.

## OBSERVATION OF FORMULA "ONE TEACHER FOR EVERY FORTY STUDENTS'

330—

*9836 — Q — Sri D. Chinamallaiah :- Will the Minister for Education be pleased to state :

a) whether the formula "one teacher for every forty students" is observed : and

b) if not, when it will be done?

విద్యా శాఖ మంత్రి (శ్రీ ఎస్. ఆల్వారు దాస్)

1977 ఆగస్టు 9వతేదీకి పూర్వం ఉపాధ్యాయ్యుడువిద్యార్థుల నిష్పత్తి 1:40గా వుంది. 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు మొత్తం విద్యార్థుల సంఖ్యను బట్టి ఇది లెక్కకట్టబడేది. దానికిపైన ప్రత్యేక విషయాల ఉపాధ్యాయులను మినహాయించి ఒక్కొక తరగతికి ఒక ఉపాధ్యాయున్ని ఇవ్వడమవుతుంది. 9-8-77 తేదీగల విద్యాశాఖ ఎం ఎస్ నెం. 811 జి. ఓ. ద్వారా విద్యా సంవత్సరం చివరిలో సగటు హాజరునుబట్టి ఉపాధ్యాయుడు విద్యారుల దామాషా 1:30 కు సవరించబడింది. నిధుల లభ్యతను దృష్టిలో పెట్టుకోని పై దామాషా అనుసరించబడుతున్నది.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :- ప్రాథమిక తరగతులలో ఒక్కొక్క ఉపాధ్యాయునికి 40 మంది కాకుండా 80 100 మంది వరకూ విద్యార్థులు వుంటున్నారు క్లాసెస్ పెంచడం లేదు, టీచర్సు లేరని చెబుతున్నారు. ప్రాథమిక స్థాయిలో నైనా ఈ లక్ష్యాన్ని సాధించటానికి వెంటనే చర్యలు తీసుకుంటారా?

శ్రీ ఎన్. అళ్వార్‌దాస్ :- రాజేశ్వరరావుగారు చెప్పింది నిజమే, దానికి తగిన చర్యలు తీసుకోవటానికి ప్రయత్నం చేస్తాము. నిధుల కోసం ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ జి. మల్లిఖార్జున రావు (గుర్జాల) :- చాలా చోట్ల గత మూడు నాలుగు సంవత్సరాల నుండి ఉపాధ్యాయులను వేయడం లేదు. అవసరం అని ఎన్నిసార్లు వ్రాసిన ఇవ్వలేదు. వారిని ఎప్పట్లోగా శాంక్షన్ చేస్తారా?

శ్రీ ఎన్. అళ్వార్‌దాస్ ;- సెకండరి గ్రేడ్ టీచర్సు 8436 మంది కావాలి. అప్పరు ప్రైమరి స్కూల్స్‌లో లాంగ్వేజ్ పండిట్స్ 3900 మంది కావాలి. హైస్కూల్స్‌లో బి.ఇ.డి.వారు 1700 మంగి డెఫిసిట్‌లో వున్నారు. ఇలా మొత్తం 16వేల మంది డెఫిసిట్‌లో వున్నారు. యూనివర్సల్ ఎడ్యుకేషన్ ప్రవేశపెడితే ఫార్మల్‌కు సెకండు గ్రేడ్ వారు 30వేల మంది కావాలి. నాన్‌ఫార్మల్‌కు 96140 మంది కావాలి. అప్పర్ ప్రైమరికి ఫార్మల్‌కి 4340 కావాలి. బి.ఇ.డి పండిట్స్ 14340 కావాలి. సెకండరి గ్రేడ్ ఫార్మల్‌కి 7170 కావాలి. నాన్ ఫార్మల్‌కి 51 640 మంది కావాలి.

శ్రీమతి మల్లు స్వరాజ్యం: అధ్యక్షా, మంత్రిగారు చావుకబురు చల్లగా విన్పించారు. సంఖ్య అవైపు వున్నారు, టీచర్సు యీవైపు వున్నారు. 80 మందిని తగ్గించామని చెబుతున్నారు. 40 మంది పోయి 80 మందిని చేశామని చెబుతున్నారు. లెంథ్‌కు సరిపోను టీచర్సును లెక్చరర్సును ఎప్పటికి నియమిస్తారు?

శ్రీ ఎస్. ఆళ్వారుదాసు: సభ్యులులాగా, ప్రభుత్వం కూడ సాధ్యమైనంత త్వరలో టీచర్సునందరిని వేయాలనే ఆదుర్దాతో వుంది. ..రులు లభించగానే అందరిని వేస్తాము

శ్రీ గౌతు లచ్చన్న. మరి సహాయ విద్యాశాఖా మంత్రిగారు సమాధానం చెబుతుంటే కేబినెటు మంత్రిగారు చిరునవ్వు నవ్వుతుంటున్నారు. ఇద్దరు మంత్రులు యిచ్చేదానిలో పరస్పర విరుద్ధమైనటువంటి మాట వుంది. బి.ఇడి వారు సుమారు 4 వేల మందో 14 వేల మందో వుపాధ్యాయులు కావలసి వుందని వారి సమాధానం, ఒక బి.ఇడి ట్రేనింగు కాలేజి పెట్టండి అంటే ట్రేనింగు అయినవారికి వుద్యోగాలు లేక చస్తున్నారు. కొత్తది పెట్టము అంటారు కేబినెటు మంత్రిగారు. పరస్పర విరుద్ధమైనటువంటి స్టేటుమెంట్లు యిచ్చినప్పుడు సభను మిస్‌లీడ్ చేసినట్లు అవుతుందా లేదా తమరు దయచేసి రూలింగు యివ్వండి.

శ్రీ ఎస్. ఆళ్వారు దాసు: పెద్దలు లచ్చన్నగారు తప్పుగా అర్థం చేసుకున్నారు ఎగ్జిస్టింగ్ వెకన్సీస్ బి.ఇ.డి 1700 మాత్రమే అంటే వున్నవాటిని, నేనువేమి చెప్పానంటే యూనివర్సల్ ఎడ్యుకేషను, 5 మైళ్ళకు ఒక హైస్కూల్, మూడు కిలో మీటర్లకు అప్పర్ ప్రైమరీ స్కూల్, ఒకటిన్నర కిలో మీటరుకు ప్రయిమరీ స్కూల్ పెట్టిన స్థితిలో, నాన్-ఫార్మల్ ఫార్మల్ అన్ని కలిపి చెప్పింది వారు కోట్ చేశారు. వారు ఎగ్జిస్టింగ్‌లో లేరు. ఇప్పుడు యాక్చుపల్‌గా కావలసింది. అందుచేత మంత్రి గారు చెప్పింది కరక్ట్.

శ్రీ గౌతు లచ్చన్న: 1700 ఎగ్జిస్టింగ్ వెకన్సీస్ అంటున్నారు. 1700 మందికి ట్రేనింగు యివ్వడానికి మరొక కాలేజి పెట్టవచ్చుగదా, అది పెట్టడం లేదు, కొంత మంది ట్రేనింగు అయినవారు ఖాళీగా వున్నారు, వారికి వుద్యోగాలు లేవు అన్నప్పుడు, ఏది నిజము?

శ్రీ ఎస్. ఆళ్వారు దాసు: ట్రేనింగు అయినవారు 1700 మంది కంటే ఎక్కువ వున్నారు, ఉద్యోగాలు లేకుండా.

శ్రీ డి. సురేందర్ రావు (జగిత్యాల): 44 మంది విద్యార్థులు అన్నప్పుడు ఒకే తరగతికి చెందిన వారా, వివిధ తరగతులకు చెందినవారా? రాష్ట్రములో దాదాపు 80 పర్సెంటు స్కూల్సు బాత్‌రూమ్స్‌కన్నా యిరుకైన గదుల్లో నాలుగు తరగతుల విద్యార్థులను ఒకే చోట కూర్చోబెట్టి చదువు చెప్పుచున్నారు. స్కూల్ బిల్డింగ్సు బాగు చేసి 40 మందికి ఒక వుపాధ్యాయుడు అనే పరిస్థితిలో ఒక్కొక్క క్లాసుకు

ఒక్కొక్క వుపాధ్యాయుడిని నియమించే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తుందా?

శ్రీ ఎస్. ఆళ్వారుదాసు: మనవి చేశాను, మా నార్మ్స్ ప్రకారం ఎలిమెంటరీ స్కూల్ కాదు. అప్పర్ ప్రైమరీ స్కూల్ నుండి హైస్కూల్ దాకా ప్రతి ఒక్క సెక్షనులో టీచరు వుండాలి.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి: (కల్వకుర్తి) ఈ ప్రశ్నలో చాలా భాగాలు వున్నవి. మొట్టమొదటిది 1700 వెకన్సీస్ వుండవచ్చు కాని అవసరమైనటువంటి వుపాధ్యాయుల సంఖ్య ఎంత? ఒక క్లాసులో 80 మంది వుండవచ్చునా 40 మంది వుండవచ్చునా అనేది ఎకాడమిక్ యిస్యూ. ఒక పాఠశాలలో ఎన్ని తరగతులు వున్నవో కనీసం అంత మంది వుపాధ్యాయులను నియమించడానికి మీరు చర్య తీసుకుంటారా?

శ్రీ ఎస్ ఆళ్వారుదాసు: తప్పకుండా ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి : ఒక పాఠశాలలో ఎన్ని తరగతులున్నవో అంత మంది ఉపాధ్యాయుల నియామకం కొరకు అయినా ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించి చర్య తీసుకుంటుందా? ఆ మేరకు ఎస్యూరెన్సు యిస్తుందా?

శ్రీ ఎస్. ఆళ్వారు దాసు: అప్పర్ ప్రైమరీ స్కూల్, హైస్కూల్ తరగతులే కాదు, ప్రతి ఒక్క సెక్షనులో ఒక టీచరును పెట్టాలనేది మా ధ్యేయం. దానికి ప్రయత్నం జరుగుతుంది.

SRI S. JAIPAL REDDY: The subject of elementary education is being bypassed. That is the whole problem. It has been admitted on all hands that elmentary education has been awfully neglected. The Minister admits that there is inadequacy of teachers for Elementary Schools. Will you see that teachers are appointed in as many sections are there? No section does have a teacher. Then, how can the students be taught in the schools?

శ్రీ ఎస్. ఆళ్వారు దాసు: గౌరవసభ్యులు ఏమి అడుగుతున్నారో అది చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని చేస్తున్నాను.

SMT. B. SAROJINI PULLA RADDY : I have got business in the other House. My Calling Attentions and Questions may kindly be taken up first.

శ్రీ యం. ఓంకార్: అధ్యక్షా, ఒక సబ్మిషన్, [illegible] పనిచేబట్టి మీ డిస్క్రిషనరీ పవర్సునుబట్టి, ఎడ్జస్ట్ చేయవచ్చు. [illegible] యం. నాలుగువేల మంది ఉపాధ్యాయులు [illegible] పికెటింగు చేస్తున్నారు.

MR. DEPUTY SPEAKER : I am taking Calling Attention notices.

SRI. G. LATCHANNA : What about 329s and Questions?

శ్రీ యం. ఓంకార్ : ఇప్పుడు పదిన్నర అవుతుంది. అక్కడ ఎంత గొడవ జరుగుతున్నదో తెలియదు. దానికి అవకాశం యివ్వండి.

మిస్టరు డిప్యూటి స్పీకరు: జీరో అవరు లేదు గదా.

శ్రీ యం. ఓంకారు : మంత్రిగారు యిక్కడ వున్నారు గాబట్టి. విషయాలు తరువాత చర్చించవచ్చు. కాని యిప్పటికే పికెటింగు మొదలు అయింవనుకుంటాను. వారు 29 డిమాండ్లకొరకు స్ట్రయిక్ చేస్తున్నారు. నాలుగువేల మంది పికెటింగు చేస్తున్నారు. చాలా గొడవ జరుగుతున్నదనుకుంటాను. ఈ కాగితాలు విద్యాశాఖ మంత్రి గారికి అందజేసి ఆ సమస్యను త్వరగా పరిష్కరించేటట్లు చూడండి.

కాగితములు విద్యా శాఖ మంత్రిగారికి అందజేయబడినవి.

SMT B. SAROJINI PULLA REDDY : I will do know it tomorrow. My questions and Calling Attentions may be postponed.

MR. DEPUTY SPEAKER : I am postponing them.

శ్రీ గౌతులచ్చన్న : ఒక సబ్మిషను, కాల్ ఎటెన్షన్ మొదలు పెడితే మిగిలిపోయిన 329, షార్టు నోటీసు క్వశ్చన్స్ ఏమి అయినట్లు?

మిస్టరు డిప్యూటీ స్పీకరు అన్నీ వస్తాయి.

శ్రీ గౌతు లచ్చన్న : మీరు ప్రొసీజరు ఫాలో కావాలి గదా.

మిస్టరు డిప్యూటీ స్పీకరు : నన్ను తికమక చేస్తున్నారు.

## L. A. Q. POSTPONED FROM 25-8-1982

## TRAINING FOR YADAVA YOUTH FOR PREPARING SUPERIOR QUALITY OF BLANKETS, ETC.

284—

'9963-G : Sri M. Jayaramulu (Wanaparthy) will the Minister for Taxtiles and Backward Classes welfare be pleased to state:

Whether there is any proposal to impart training to Yadava Youth in the State in preparing superior quality Blankets, Cravaalalu, and Carpets etc., with the wool of their Sheep using modern technics.

జౌళీ పరిశ్రమ, వెనుకబడిన తరగతులశాఖ మంత్రి (శ్రీ ఎ. వీరప్ప)

(ఎ) కంబళ్ళు, మొదలగు వాటి విషయంలో శిక్షణ ఇవ్వటానికి రాష్ట్రంలోని యాదవ యువకులకోసం ప్రత్యేకించి విడిగా శిక్షణా కేంద్రాలు ఏమీ లేదు. అయితే భారత ప్రభుత్వ వాణిజ్య యత్రాంగ శాఖ నియంత్రణ క్రింద పనిచేస్తున్న హైదరాబాదు తర్నాక్‌లోని నేతపనివారల సేవా కేంద్రం సహకార సంఘాలు సిఫారసు చేసిన అభ్యర్థులకు నేతపని. రంగు వేయడం—మొదలగు వాటిలో శిక్షణ ఇస్తున్నది.

ఈ శిక్షణ ప్రతి సంవత్సరం నాలుగు నెలలపాటు వుండేటట్లుగా 3 విభాగాలుగా వుంటుంది. ఉన్ని నేతపనివారల ప్రాథమిక సంఘాల సభ్యులలో యాదవులు కూడ చేరవున్నారు. ఈ పథకం క్రింద వారికి కూడ శిక్షణ ఇవ్వడం జరుగుతున్నది.

శ్రీ ఎల్. ఆంజనేయులు ; వీరికి ట్రయినింగు ఇవ్వడానికి కార్యానులో పెట్టిన ట్రయినింగు పూర్తి చేసిన తరువాత అక్కడ ఉన్న ప్రయిమరీ సొసైటీల ద్వారా పూల్ ఎవెక్సు సోసైటీ చేయించినటువంటి కంబళ్ళు ఇంతవరకు ఏ ఏ డిపార్టుమెంటులకు ఎన్ని సప్లయి చేసింది ?

శ్రీ ఎ. వీరప్ప ; అది ప్రత్యేక ప్రశ్న.

## SHORT NOTICE QUSTIONS AND ANSWER

### FINANCLAL ASSISTANCE FOR IMPLEMENTATION OF ACTION PLAN IN THE STATE BY BANKS.

330—A

*S.N.Q.No. 9964-N : Sri Nallapareddi Sreenivasul Reddi : will the Minister for Finance be pleased to state:

a) whether targets fixed, under action plan to bring scheduled castes families above poverty line, have been achieved in all districts in Andhra Pradesh in the years 1980–81, 1981–82 and 1982–83 :

b) if not, the reasons therefor :

c) whether banks are coming forward to provide financial assistance for successful implementation of action plan in the state besides subsidy and margin money given by the Government.

d) if not, the reasons therefor ?

ఆర్థిక శాఖ మంత్రి (శ్రీ కోన ప్రభాకరరావు) :

(ఎ) ఈ ప్రణాళికను సాంఘిక సంక్షేమ శాఖ అమలుజరుపుతున్నది. ఈ శాఖ సేకరించిన సమాచారాన్ని బట్టి కార్యాచరణ ప్రణాళిక క్రింద నిర్ణయించిన లక్ష్యాలు, వర్తింపచేసిన షెడ్యూలు కులాల కుటుంబాల వివరాలు యిలావున్నాయి.

| సంవత్సరం | మొత్తంమీద రాష్ట్ర పరిస్థితి ప్రయోజనం చేకూర్చాల్సిన షెడ్యూలు కులాల కుటుంబాల సంఖ్య లక్ష్యం | సాధించింది. | లక్ష్యాలు సాధించిన లక్ష్యాలు సాధించిన లేదా అధిగమించిన జిల్లాలు. |
|---|---|---|---|
| 1980-81 | 1,15,000 | 55,287 | 1, విశాఖపట్టణం |
| 1981-82 | 1,19,000 | 1,05,150 | 1. ఆదిలాబాదు |
| | | | 2. అనంతపూర్ |
| | | | 3. చిత్తూరు |

| | | |
|---|---|---|
| | | 4. తూర్పు గోదావరి |
| | | 5. గుంటూరు |
| | | 6. కర్నూలు |
| | | 7. మెదక్ |
| | | 8. ప్రకాశం |
| | | 9. పశ్చిమగోదావరి. |
| 1982-83 | 2,50,000 | అమలుజరుగుతున్నది. |

---

(బి) (1) తగినంత సిబ్బంది లేకపోవడం, తగిన పూచీలు హామీలు అందజేయలేకపోవడం, ప్రతిపాదించిన పథకాలు స్వయం భరణ శక్తిగలవి కాకపోవడం, కొన్ని నిర్ణీత ప్రాంతాల్లో పథకాల్ని అమలుపరచడం సాధ్యం కాకపోవడం, ఇంతకు ముందు మంజూరుచేసిన రుణాల్ని తిరిగి వసూలు చేయగల పరిస్థితి సరిగా లేకపోవడం, బడ్జెటు కేటాయింపులు, లేకపోవడం, చేపట్టినటువంటి గ్రామీణ వర్తింపు చేయడంలో ఇబ్బందులు మొదలైనవి - ఇవి బ్యాంకులకు సంబంధించిన ప్రధాన కారణాలు.

(2) షెడ్యూలు కులాల సంస్థకు. జిల్లా సంఘాలకు తగినంత సిబ్బంది లేకపోవడం వల్ల ఆర్థిక మద్దతు కార్యక్రమాలు అమలు పరచడంలోనూ, లక్ష్యాలను సంపూర్ణంగా సాధించడంలోను ఆటంకాలుండేవి. సంస్థ స్థాయిలోను జిల్లా సంఘాల స్థాయిలోను తగిన సిబ్బందిని నియమించడం ద్వారా దీన్ని సరిదిద్ద వలసిందిగా కోరారు.

(3) కొన్ని ప్రాంతాల్లో కార్యాక్రమాలు మరల అమలుకు రావడం, ప్రయోజనం పొందేవారు దారిద్ర్య రేఖను దాటి, ప్రగతి పథంలో అడుగుపెట్టడానికి వీలుకలగడానికై పెట్టుబడులను సమీకరించే నిమిత్తం సబ్సిడీ రూపంలో అందజేయాల్సిన నిధులు తగినన్ని లేకపోవడం.

(సి) అవునండి. ప్రభుత్వ ఏజెన్సీలు సబ్సిడీ, మార్జినుపైతం సమకూర్చిన సందర్భాలలో, బ్యాంకులు ఆర్థిక సహాయాన్ని సమకూరుస్తునే వున్నాయి,

1981-82 తరువాత, పరిస్థితి మెరుగుపడింది ;

(1) ప్రాజెక్టు రూపొందించడం బ్లాకు స్థాయి ప్రణాళికలను గురించి తెలియ

జేప్పడం కోసం జిల్లా షెడ్యూలు కులాల సంఘాల కార్య నిర్వాహక అధికార్ల నిమిత్తం 5 రోజుల కోర్సు నిర్వహించడం.

(2) బ్యాంకుల నుండి ముందుగా అంగీకారం పొందడానికి, బ్రాంచి వారి లక్ష్యాలను సూచించడం కోసం 1981-82లో ముందుగా చర్య తీసుకున్నారు.

(3) సాంకేతిక పరమైన శాఖలతో ఉత్తమ సమన్వయం.

(4) ఆర్థిక సహాయాన్ని అందచేయడానికి బ్యాంకులు ముందుకు వస్తున్నారు. అయితే ప్రయోజనం పొందిన షెడ్యూలు కులాల వారు సక్రమంగా తిరిగి చెల్లింపు చేయనటువంటి సందర్భాలను దృష్టికి తెస్తున్నారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:- దరిద్ర రేఖకు అడుగున ఉన్నటువంటి హరిజన కుటుంబాలను దరిద్రరేఖకు పైకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం అని రాష్ట్రాలకు ఆదేశించింది. టార్గెట్సు నిర్ణయించింది. ఈ టార్గెట్సు 80-81 50 పర్సెంటు 1981-82 కొన్ని జిల్లాలు ఎక్సెస్ అయి ఉండవచ్చు కాని కొన్ని జిల్లాలలో ఫిక్సు చేసిన కుటుంబాలు 5000 ఫేమిలీస్ మనం పూర్తి చేయలేకపోయినాము ఈ సంవత్సరం ఇప్పటికి 50 వేలు కూడా పూర్తి చేయలేకపోయినాము. ఆ పరిస్థితిలో ఉంది. దీనికి సిబ్బంది కొరత అంటున్నారు. బడ్జెట్ ప్రొవిజను లేదు అంటున్నారు. బడ్జెట్ ప్రొవిజన్ లేకుండా మీరు టార్గెట్సు ఎందుకు ఇచ్చినారు? బడ్జెట్ ప్రొవిజను ఎందుకు ఇవ్వలేదు? బ్యాంక్సు ముందుకు వచ్చి సహకరిస్తున్నారా? మార్జిన్ మనీ మూడు సంవత్సరాలలో ఎంత ఇచ్చారు? సబ్సిడీ మూడు సంవత్సరాలలో ఎంత ఇచ్చారు?

శ్రీ కోన ప్రభాకర రావు :- ఇది వరకు ఈ కార్యక్రమం అంతా వేరియస్ డిపార్టుమెంట్సు హెండిల్ చేస్తూ ఒకదానికి ఒకదానికి కోఆర్డినేషనులేక ఓవరులాప్ అవుతూ కొన్ని ఇబ్బందులు కలిగినాయి. అది గమనించే నేను ఫైనాన్సు మినిష్టరు అయిన తరువాత చీఫ్ సెక్రటరీతో సహా అందుకు సంబంధించినటువంటి సెక్రటరీలను అందరికి ఒక మీటింగు పెట్టి కోఆర్డినేటెడ్ ఎవరు ఎలా చేయాలి అన్న దానిని గురించి చర్చలు టార్గెట్ మామూలుగా బాడ్జెట్‌లో మనం ప్రవేశ పెట్టింది సంవత్సరానికి ఒక లక్ష కుటుంబాలు అనే ఉద్దేశంతోనే మనము బయలు దేరినాము. అయితే అయిదు ఏళ్ళలో దరిద్ర రేఖ క్రింది ఉన్న అన్ని కుటుంబాలు పైకి రావాలి అంటే అది చాలదు. అందుచేత సంవత్సరానికి రెండు లక్షల 50 వేల తీసుకు రావాలని ఒక నిర్ణయం తీసుకున్నాము. జిల్లా స్థాయిలో కూడా సరి అయిన

కోఆర్డినేషను లేదు. అందువల్ల దీనిని కంప్లీటుగా స్ట్రీముల్లైను చేయడానికి ఈ సెక్రెటరీల మీటింగు పెట్టి ఎట్లా ఏ ఏ ఏరియాస్‌లో దీనిని మనం అమలు పరచడానికి వీలు ఉంది, స్పెసిఫిక్ స్కీమ్సు ఏమిటి? వీటిని మేము ఎట్లా ఐడెంటిఫై చేయాలి అని అన్ని చర్చలు జరిపి ఒక పద్ధతిని ఆలోచన చేసినాము. ఆ నిర్ణయాల ప్రకారం బెనిఫిషరీసిని ఐడెంటిఫై చేయడం జరిగింది. బ్లాకు స్థాయిలో రోజుకి ఒక 50 కుటుంబాలను క్లియరు చేయాలని నిర్ణయించము.

10.30 a.m. అక్కడ అన్ని ఏజెన్సీలు అక్కడ నుండే ఆ రోజున్నే యివ్వవలసిన మార్జిన్‌మనీ, యిటువంటి బ్యాంకులకు ఋణాలతో సహా ఏర్పాటు చేయాలని ఆదేశాలు యివ్వడం జరిగింది. దీనికి కావలసిన నిధులు కూడా కొరత లేకుండా ఏర్పాటు చేస్తున్నాము. మేమే కాకుండా, బ్యాంకులు కూడా సరియైన కోపరేషన్ అంతకు ముందు ఇవ్వలేదు. అందువల్ల ప్రతి జిల్లాలలో బ్యాంకుల పార్టిసిపేషన్‌లో కూడా లోపము లేకుండా, ఉండడానికి ప్రతి బ్యాంకుకు టార్గెట్ పెట్టాము. అయితే బ్యాంకువారు "అప్పులు మాత్రము ఇస్తూ పోతూ వున్నాము కాని, అవి రికవర్ కావడం లేదు" అని అంటూ న్నారు. రికవరీ కొరకు మేము కూడా సహాయము చేయలని నిర్ణయించాము. ఇదివరకు జరగనిది. ఈ రోజు జరుగుచున్నది. అది ఏమిటంటే ఒక కుటుంబానికి 8 వేలు అప్పుఇస్తామని అనుకోండి. దానితో 30 గొర్రెలు గాని, లేదా పశువులు గాని అతను కొన్నాడంటే, దానివల్ల అతనికి లాభము వచ్చినదా లేదా? సద్వినియోగమయిందా దుర్వినియోగమయిందా? సద్వినియోగమయితే, అతని వాస్తవ జీవితములో మార్పు వచ్చిందా? ఇవన్ని గమనించడానికి దానికి కావలసిన చర్యలు సూపర్‌వైజరీ కెపాసిటీలో, డెయిరీలో నమోదు చేయాలని, రెగులర్‌గా చెక్ చేయాలని అధికారులకు అదే శాలిచ్చాము. ఇదివరకంటే ఇక ముందు సరియైన పద్ధతులతో నడుస్తుందని మేము ఆశిస్తున్నాము.

శ్రీ జి. లచ్చన్న :- ఆర్థిక శాఖ మరియు ప్లానింగ్ శాఖ మంత్రిగారు వున్న యధార్థాన్ని స్పష్టంగా అంగీకరించినందుకు ముందుగా వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. మేము టార్గెట్ అయితే పెడతాము గాని, ఏలాట్‌మెంట్ ఇవ్వమని మంత్రిగారు స్పష్టపరచారు.

శ్రీ కె. ప్రభాకరరావు :- ఎలాట్‌మెంట్ యివ్వడం లేదని చెప్పలేదు. ఎలాట్ మెంట్ యిచ్చాము.

శ్రీ జి. లచ్చన్న :- తమరి సమాధానము చూడండి. నిధులులేక, కొన్ని స్కీములు అమలు కాలేదని అన్నారు.

శ్రీ కె. ప్రభాకరరావు:- నిధులులేక అంటే మా దగ్గర నుండి రాదు.

శ్రీ బి. లచ్చన్న : తమరి నుండి కాదు. ఆర్థిక శాఖ నుండి ఎందుకు ఈ స్కీములు అమలు కాలేదో వారు స్పష్టంగా చెప్పారు. ప్రభుత్వంలో కోఆర్డినేషను అర్థము లేదని చెప్పారు. అందుకు ధ్యాంక్స్ చెబుతున్నాను. కొన్ని ప్రాంతాలలో నిధులు లేక, కోఆర్డినేషన్ లేక స్కీములు అమలు కాలేదని అన్నారు. ఈ విధంగా వారు వున్న యదార్థాన్ని చెప్పారు. కొన్ని జిల్లాలలో చేశాము కొన్ని జిల్లాలలో పెంట్రీట్మెనుడు లోపలవున్న వారిని గురించి మాకుఆలోచనే లేదని అన్నారు. కొన్ని జిల్లాల విషయము మాత్రమే చెప్పారు. మిగతా జిల్లాల విషయం గురించి చెప్పలేదు. వారిపుడు కొత్త స్కీము యొక్క విధానాన్ని గురించి చెప్పారు తమరు ఈ శాసన సభను ప్రారంభించే దానికి ఒక రోజు ముందుగా ఆర్థికా శాఖమంత్రి, ప్రభాకర రావుగారి నుండి, 40 లక్షల మందిని, ఈ ఏడాది ఆంధ్ర ప్రదేశ్‌లో దారిద్ర్యరేఖ నుండి పైకి ఎత్తి, స్వర్గలోకానికి పంపడానికి ఒక స్కీము తయారుచేశామని; ఒక స్టేట్‌మెంట్ చదివాను. దానిమీద మేము ఒక నోటీసు యిచ్చాము. ఆ నోటీసు ఏమైందో సమాధానము కూడా యివ్వలేదు. అందువల్ల......

మిష్టరు డిప్యూటీ స్పీకరు : పవర్ లేదు. ఎందుకో ఆగిపోయింది.

హౌస్‌లో పవరు ఆగిపోయినది.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు : పవరు మనము డిస్కస్ చేస్తూపోతే లాభము లేదు. రికార్డు కాదు. గత నాలుగు రోజులుగా పవరుపోస్తూ పోతూ వున్నది.

శ్రీ బి. రామారావు : తాతారావు గారు ఇక్కడ లేరేమో!

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు : గత 4 రోజులుగా కరెంటుపస్తూ పోతూ ఉంది. ఈ విధంగా హవుస్‌లో కరెంటు ఆగిపోవడం ఎపుడూ జరగలేదు. ఇపుడు ఏమి మాట్లాడినప్పటికీ రికార్డు కాదు కాబట్టి యీ హవుస్‌ను ఎడజరన్ చేయడం మంచిది.

మిష్టరు. డిప్యూటీ స్పీకరు : సమావేశము మరల 10-50 నిముషములకు వాయిదా పడినది.

**(The House then adjourned at 10-41 a.m. till 10.50 A.M. on the same day.)**

**(Mr. Deputy Speaker in the Chair)**

శ్రీ ఎం. ఓంకార్— అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారి దృష్టికి ఒక విషయం

తీసుకురావాలి. ఈ దారిద్ర్య రేఖ క్రింద వున్న వారిని నిర్ణయించే విషయంలో డబ్బు యిచ్చి వారిని దారిద్ర్యరేఖ క్రిందకు దింపుతున్నారు. ఇవ్వని వారిని పైకి లేపుతున్నారు. ఇందులో చాలా అక్రమాలు జరుగుతున్నాయి. పొలిటికల్ కన్సిడరేషన్సుతో చాలా వివక్షత చూపడం జరుగుతున్నది. ఇట్లా చాలాచోట్ల జరుగుతున్నది. ఈ విధంగా జరగకుండా జాగ్రత్త తీసుకుంటారా?

శ్రీ కె. ప్రభాకరరావు : పొలిటికల్ వివక్షత చూపిస్తున్నారనే విషయం నా దృష్టికి వచ్చింది ఏమిటంటే-అచ్చంగా బ్యురాక్రాట్స్ మాత్రమే యిది ఐడెంటిపై చేస్తున్నారు. ఇందులో లెజిస్లేటర్సు, సమితి ప్రెసిడెంట్సును కూడా ఇందులో ఇన్‌వాల్వ్ చెయ్యాలనికూడా వుంది. ఈ స్కీము రన్‌అవుతున్నప్పుడు చాలా హ్యూమన్ ఎలిమెంట్ ఇందులో ఇన్‌వాల్వ్ అయివుండడంవలన, మిస్టేక్స్ జరగవు అనడానికి వీల్లేదు. ఐతే, మేముచెప్పిన ప్రతిదానికి వక్రభాష్యం చెప్పి లాభం లేదు. కొన్నిజిల్లాలలో టార్గెట్‌రీచ్ అయినారు అనిఅంటే, తక్కిన జిల్లాలలో ఏమీకాలేదనికాదు. ఇవన్నీ రెక్టిపై చెయ్యడానికే మొత్తం స్ట్రీమ్‌లైన్ చేస్తున్నామని మనవిజేస్తున్నాను.

శ్రీ కొరటాల సత్యనారాయణ : ఇందులో ప్రజా ప్రతినిధులను ఇన్‌వాల్వ్ చెయడం గురించి ఓంకార్‌గారు అడిగారు.

ప. జనార్ధనరెడ్డి '80-81లో 55 వేల మందిని దారిద్ర్యరేఖ పైకి తీసుకొచ్చారు. అని చెప్పారు. నేను చూశాను. మా వద్ద యీ స్కీము పెయిల్ అయింది. ఈ 55వేల మందిలో-అయిదు వేలో, పదివేలో వారిపై ఖర్చుపెట్టిన తరువాత-తిరిగి వారు యీ రేఖ క్రిందకు కొంతమంది వచ్చినప్పుడు, వారిని మరల యీ రేఖపైకి తీసుకురావడానికి మీవద్ద ఫాలోఅప్ ప్రోగ్రాం ఏమైనా వుందా? ఎందుకంటే? మరో రెండువేలు ఖర్చుపెడితే అతడు పైకి రావడానికి అవకాశం వుండవచ్చు. లేకపోతే, ఇంతకుముందు ఖర్చుపెట్టిన అయిదువేలు, పదివేలు కూడా వేస్ట్ అయ్యే అవకాశం వుంది. అందువలన, ఇటువంటి ఫాలోఅప్ ప్రోగ్రాం ఏమైనా మీ వద్ద వుందా?

శ్రీ కె. ప్రభాకరరావు— ఇంతకుముందు వారు చెప్పిన యాస్పెక్ట్ గురించి కూడా నేను చెప్పాను. ఇది మొత్తం రెవ్యూచేసి, ఎందుకు ఫెయిల్ అయిందో ఆ కారణాలు కూడా తెలుసుకుని, దానిని రెక్టిపై చెయ్యడం, మళ్లీ ఏదయినా వారికి సహాయం చేసి, వారిని సరియైన పొజిషన్‌లోకి తీసుకొచ్చి-ఏదో పది మందికి ఇంత డబ్బు యిచ్చేశాము అని గాకుండా-ఎఫెక్టివ్‌గా, వారిని దారిద్ర్యరేఖ నుంచి పైకి తీసుకువచ్చి, ప్రయత్నం చెయ్యాలని వుద్దేశం. వారు ఆ రేఖను దాటకపోతే, అందుకుగల కారణాలలోకి వెళ్ళి. రెక్టిఫై చెయ్యడం జరుగుతుందని చెప్పాను. తరువాత, ఇందులో ఐడెంటిఫికేషన్ కార్యక్రమం పూర్తిగా బ్యురాక్రాట్స్ మాత్రమే చూస్తున్నారు. దీనిలో లెజిస్లే

టర్సును, సమితి ప్రెసిడెంట్సును కూడా ఇన్‌వాల్వ్ చెయ్యాలని సూచన చేశారు? దానిని గురించి పరిశీలన చేసాము.

శ్రీ పి. శ్రీరామమూర్తి (ఆముదాల వలస) — బ్యాంక్సు ద్వారా యిస్తున్న లోన్సు విషయంలో జిల్లాకు ఇంత అనిటార్గెట్ ఫిక్స్ చేశారు. మిల్‌యానిమల్‌కు ఇంత ప్లౌబులక్స్ అయితే ఇంత అని ఆ విధంగా, అలాగాక, ఆయాప్రాంతం అవసరాలను బట్టి, యిది యివ్వాలని నేను చెబుతున్నాను. ఆ విధంగా జిల్లా కలెక్టరుకు డైరెక్షన్ యిచ్చి చేయించాలితప్ప. హైదరాబాద్ నుంచి ప్రతీది చెబుతూ-వాడు మేక పెంచు కుంటానంటే, వద్దు పంది పెంచుకోమని చెప్పడం మంచిది కాదు. ఇట్లా రెస్ట్రిక్షన్ ఇక్కడ నుంచి పెట్టడం కాకుండా, ఆయాప్రాంతం, వారి అవసరాలనుబట్టి యివ్వ డానికి ఆలోచిస్తారా?

శ్రీ కె. ప్రభాకరరావు : వారు చెప్పింది కరెక్టు కావనుకుంటాను, డిస్ట్రిక్టు లోనే తయారవుతాయి. ఏ ఏరియాలో, ఏమి పెట్టాలనేది ఇక్కడ నుండి డైరెక్షన్ ఇవ్వడం లేదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి : యస్. సి, బి.సి కార్పొరేషన్, డి.ఆర్.డి.ఎ సంస్థలు మార్జిన్‌మనీ, సబ్సిడీ యివ్వడం విషయంలో మా వద్ద డబ్బులేదు అంటు న్నారు. ఒకసారి చెకప్ చెయ్యమంటున్నాను. రాష్ట్రంలో వున్న అన్ని జిల్లా కార్యాల యాలలో యస్.సి, బి.సి కార్పొరేషను, డి. ఆర్.డి.ఎ వారి టార్గెట్స్‌కు సరిపోయే, వారి టార్గెట్స్‌ను ఎచీవ్ చెయ్యడానికి సరిపోయేటంత డబ్బు-మార్జినుమనీ, సబ్సిడీ ఇవ్వ డానికి, చాలినంత లేకపోవడంవలన కార్యక్రమం నిలిచిపోతున్నది. ఇది లేనిచోట్ల బ్యాంకర్సు ముందుకు రాకకూడా నిలిచిపోతున్నది, ప్రతినెలా కలెక్టర్సు బాంకర్సుతో సమావేశం జరుపుతున్నారా, లేదా? బ్లాక్‌లాగ్ చాలా వుంది. '80-81కి బ్లాక్‌లాగ్ 50 వేల చిల్లర వుంది. 82-83 రెండున్నర లక్షలు, మీరు ఎచీవ్ చెయ్యవలసిందిగాక బ్లాక్‌లాగ్ ప్లాన్స్ డిస్ట్రిక్టు కూడా ఎచీవ్ చెయ్యడానికి — గత రెండు సంవత్సరాలలో మిగిలిన టార్గెట్స్ కూడా ఏచీవ్ చెయ్యడానికి, కావలసిన సిబ్బందిని, డబ్బును యిచ్చి పని పూర్తి చేస్తారా?

శ్రీ కె. ప్రభాకరరావు :- ఇందాక చెప్పాను, డి.ఆర్.డి.ఎ ప్రోగ్రాం కండక్ట్ చేసేది రూరల్ డెవలప్‌మెంటు వారు, షెడ్యూల్డుకాస్టుకు సంబంధించినది. ఆ డిపార్టుమెంటు, ట్రైబ్స్‌కు సంబంధించి వారి డిపార్టుమెంటు యివి కవర్ చేస్తాయి.

వీటన్నింటిని సమన్వయం చేసే ప్రయత్నం చేస్తున్నాం. టార్గెట్‌కు సరిపోయే మని ప్రొవిజన్ ఇచ్చాము. ఐతే, 1.34 ఫామిలీస్‌కు సంబంధించి గాప్ ఏర్పడింది. 'ఆ' గాప్‌ను కవర్ చేయడానికి కావలసిన ఫండ్సు ఏర్పాటుచెయ్యడానికి ప్రయత్నిస్తున్నాం. ఫామిలిస్ నిర్ణయించడంలో, నిర్ణయించిన వాటికి కావలసిన మార్జిన్‌మని, సబ్సిడీ ప్రొవైడ్ చెయ్యడానికి, సిబ్బందిగాని, ఇతరత్రా ఏ ఇబ్బంది లేకుండా చెయ్యడానికి ప్రయత్నిస్తున్నామని మనవిజేస్తున్నాను.

## LARGE SCALE FERTILISERS BUSINESS BY DIST. COOP. MARKETING SOCIETY, CUDDAPAH

330—C

*S. N. Q. No. 9971-M. Sri V. Sivaramakrishna Rao Badvel:- Will the Minister for Co-operation be pleased to state :

a) Whether it is a fact that (about 30 to 40 lakhs of rupees) fertiliser business on a large scale is being done by the District Co-operative Marketing Society, Cuddapah without licences.

b) whether it is also a fact that during the business a large scale fraud is committed by the Management;

c) if so, the action taken thereon, if not the reasons therefor ?

**సహకార శాఖ మంత్రి శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి :-**

ఎ) సంఘం ప్రస్తుత యాజమాన్యం 1982 జూన్ నుండి ఎరువుల వ్యాపారం ప్రారంభించింది. రూ. 24.5 లక్షల మేరకు వ్యాపారం చేసింది. 25-6-82 నుండి 4-7-1982 వరకు గల మధ్యకాలంలో మాత్రమే సంఘానికి లైసెన్సు లేదు.

బి) మోసం జరిగినట్లు ప్రభుత్వం దృష్టికి రాలేదు.

సి) ఈ ప్రశ్నకు తావులేదు.

11.00 a.m. శ్రీ పి. శివరామకృష్ణరావు :- 24 లక్షల రూపాయిలు బిజినెస్ చేసినట్లు చెప్పారు. సిమెంటు కుంభకోణం సంగతి ఎట్లా ఉన్నా ఫర్టిలైజరు కుంభకోణం బాగా ఉంది. దాదాపు 25 లక్షల రూపాయిల ఫర్టిలైజర్సు రిలీజ్ చేసినప్పుడు బి-కాంపొనెంటు కూపన్లు రైతులకు ఇచ్చి ఫర్టిలైజర్సు కోఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకు వారే తీసుకున్నారు. వారు వారు పంచుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ముఖ్యమంత్రిగారికి సహ

కార మంత్రిగారికి మేము రిప్రెజెంటేషన్లు పంపాము. మంత్రి గారు చేరలేదు అంటు న్నారు. లైసెన్సు లేకుండా కొంతకాలం వ్యాపారం చేసినట్లు ఒప్పుకున్నారు. అటు వంటి అవసరం ఏమి వచ్చింది? మార్క్‌ఫెడ్ నుంచి కొనే బదులు ప్రవేటు వారి నుంచి ఎందుకు కొన్నారు ?

శ్రీ ఎన్. అమరనాధరెడ్డి :- శివరామకృష్ణారావుగారు నాకు ప్రత్యక్షంగా ఇచ్చినట్లు ఏమీ లేదు. లైసెన్సు లేనప్పుడు నాలుగు లక్షల రూపాయిల ఫర్టిలైజరు వ్యాపారం జరిగింది. అదికూడా రైతులకు అవసరం ఉండే సూపర్ ఫాస్ఫేటు, నాన్-కెమికల్‌ఫర్టిలైజర్సు, కేస్టర్ సీడ్ కేక్ వంటివి చేసారు. సూపర్ ఫాస్ఫేటుకు తప్ప మిగతా నాన్-కెమికల్స్ వాటికి లైసెన్సు అవసరం లేదు. 1.5 శాతం ఏరకు వారికి ఆదాయంఉండ. వారు ఫర్టిలైజరు ఇవ్వకుండా కమీషను తీసురున్నట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులులేవు. మరల విచారించడానికి నాకు అభ్యంతరంలేదు.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :- ఫర్టిలైజర్సు మార్క్‌ఫెడ్ నుంచి ఎందుకు కొనబడలేదు ? మార్క్‌ఫెడ్ నుంచే కొనాలని ఆదేశాలున్నాయా ? ఉంటే ఉల్లంఘించడం జరిగిందా ?

శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి :- అటువంటి ఆదేశం లేదు.

e) They can buy with Markfed or with District Marketing Society. This is a District Marketing Society. The Central Government can pass pay orders for the co-operatives which are functioning there.

శ్రీ జి. సుందరరామయ్య (అల్లూరు) :- లైసెన్సు లేకుండా వ్యాపారం చేయడం ఏమిటి? మార్క్‌ఫెడ్ వదలి వేరే చోట్ల ఎందుకు కొన్నారు ? ఇంతకు ముందే ఎందుకు చర్య తీసుకోలేదు ?

శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి :- చర్య తీసుకోడానికి ఏమీ లేదు.

It is only an administrative error. From the last three years the District Marketing Society is defunct society.

ఈ పాలకవర్గం వచ్చిన తరువాత రీవైటలైజ్ చేయాలని లైసెన్సుకు అప్లయి చేసారు.

e) They are doing very good work. They got a profit of Rs. 91,000

శ్రీ పి. శివరామకృష్ణారావు :- డిస్ట్రిక్ట్ మార్కెటింగ్ సొసైటీలు ఫర్టి లైజరు బిజినెస్ చేయాలంటే వీలైనంతవరకు మార్క్‌ఫెడ్ నుంచి తీసుకోవాలి. స్పష్టంగా ఇన్‌స్ట్రక్షన్స్ ఉన్నాయి. ఇక్కడ అట్లా జరుగలేదు. ప్రవేటు డీలర్సునుండి తీసుకున్నారు. ఏ ప్రవేటు డీలర్లనుంచి కొన్నారో లిస్టు ఇస్తారా ?

శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి :- డిస్ట్రిక్టు మార్కెటింగ్ సొసైటీ బిజినెస్ చేసారు. ఎక్కడకొన్నారో నాకు సమాచారం లేదు. మార్క్‌ఫెడ్‌నుంచి కొనాలనిలేదు.

**e) They might have purchased from the companies. They can buy from any, co-operatives.**

శ్రీ బి. రామారావు :- జగ్గయ్యపేటలో కొన్ని లక్షల విలువకు మార్కెటింగ్ సొసైటీలలో మిస్‌ఎప్రొప్రియేషను జరిగింది. రైతుల పేరు మీద చేసారు. రసీదులు చించారు. అక్కడ ఆందోళన జరిగింది. మంత్రి గారి దృష్టికి తెచ్చారు. చర్య తీసుకుంటారా ?

శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి :- చర్య తీసుకుంటాను.

శ్రీ సి. శ్రీరామమూర్తి :- మార్క్‌ఫెడ్ నుంచి కొనవలసిన అవసరం లేదంటున్నారు. బైట ప్రవేటు డీలర్సు వద్ద కొన్నారు. మార్క్‌ఫెడ్ వద్ద ఉన్న రేటుకు బైట కొన్న రేటుకు తేడా ఉందా ? ఉంటే చర్య తీసుకుంటారా ?

**e) SRI N AMARANADHA REDDY :- This is also a District Marketing Society. Markfed can deal and the District Marketing Society also can deal.**

డిస్ట్రిక్టు మార్కెటింగ్ సొసైటీ ఎక్కడెక్కడ కొన్నారో సమాచారం, కరెక్టు విషయం తెలుసుకోవచ్చును కాని మిగతా ఫర్టిలైజర్సు కెమికల్ వి, ఇఫ్కో వద్ద కాని ఇతర కంపెనీల వద్ద కాని కొంటారు. ఏమైనా డీవియేషను ఉంటే విచారణ చేయిస్తాను.

శ్రీ వి. శివరామకృష్ణారావు :- మార్క్‌ఫెడ్ ఛేర్మన్ గారు ఇక్కడే ఉన్నారు. మార్క్‌ఫెడ్ నుంచి కొనవలసిన అవసరం ఉందో లేదో వారిచేత క్లారిఫై చేయిస్తారా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- నో-ఆయనకు సంబంధం లేదు.

## BUSINESS OF THE HOUSE

శ్రీ ఎం. ఓంకార్ :- అధ్యక్షా, రాష్ట్రంలోని నలు మూలలనుండి నాలుగువేల మంది ఉపాధ్యాయులు తమ 29 డిమాండ్లతో సెక్రటేరియటు వద్ద పికిటింగు జరుపుతున్నారు.

(ఈ సమయంలో విద్యుచ్ఛక్తికి అంతరాయం కలిగి కొద్ది సెకండ్లలో తిరిగి విద్యుచ్ఛక్తి సప్లయి వచ్చినది)

క్రొత్తగా ఉన్న స్కూల్సులో ఉపాధ్యాయులను వేయాలి, ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఇద్దరు పంతుళ్ళను వేయాలి జీతభత్యాల విషయం, ఇంటి అద్దె విషయం, పాతబకాయిల విషయం ఇటువంటివి వారి డిమాండ్లలో ఉన్నాయి. ఆ మెమొరాండంను తమకు పంపుతున్నాను. గౌరవనీయులైన విద్యామంత్రిగారు సమస్య ఉధృతం కాక ముందే పరిష్కారం చేయాలని కోరుతున్నాను. దీనిపై ఒక ప్రకటన చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. కేశవరావు : ఈ సమస్యను పరిష్కరిస్తున్నాము. ఇప్పుడు యిచ్చారు.

I am holding a discussion with them. I will certainly look into all the aspects and if the Chair wants I will also inform.

MR. DEPUTY SPEAKER :—You please make a statement tomorrow.

శ్రీ ఎం. ఓంకార్ : పరిస్థితి ఒక కాలిక్కు వచ్చింది. 4000 మంది పికెటింగ్ చేస్తున్నారు. వెంటనే పరిష్కరించకపోతే పరిస్థితి చాల దూరము వెళుతుంది.

SRI S. JAIPAL REDDY :—Sir, 4,000 teachers are picketing and it is too proper on the part of the Government to make a statement thereon. If the Government is not ready to make a statement now, let the Minister for Education atleast make a statement tomorrow. But some statement must be made. There is no point in Mr. Omker, myself and other friends saying something about it and Government's meeting it with studied silence.

SRI K. KESHAVA RAO :—Sir, if the Chair so wants, I have

no objection to make a statement to-morrow. This is a regular process. Now this topic of 4,000 teachers going on picketing has come. They are now giving 27 demands. Eversince I have become a Minister, I have been looking into these affairs, and they have been solved. Yet, they have been coming. However I will look into them. If the Chair so wants, I will make a statement to-morrow.

MR. Deputy. SPEAKER :—You have a consultation with them and the outcome of the same, you can inform the House to–morrow.

SRI K. KESHAVA RAO :—Sir, Yesterday only I discussed with them. It is a regular thing. As far as the Education Ministry is concerned, the teachers and the Education Ministry are working together. It is one aspect of our functioning.

SRI S. JAIPAL REDDY :—Sir, I think the Ministers and the Teachers are picketing through conspiracy !

(LAUGHTER)

శ్రీ గౌతు లచ్చన్న : కావాలంటే రేపు స్టేటుమెంటు చేస్తానన్నారు, షరతు పెట్టకుండా అసలు టీచర్స్ అడిగినవివేమిటి? ఏమి అంగీకరించారు. ఏమి అంగీకరించాలి అనేది స్పష్టముగా చెప్పాలి.

శ్రీ బి. రామారావు : అధ్యక్షా. మేము 320 క్రింద చాల నోటీసులిచ్చాము. బి.ఎ.సి.లో డిసైడ్ చేస్తామన్నారు. మిస్ అప్రాప్రియేషన్‌కు సంబంధించిన యిష్యూలు వున్నాయి. మాకు అవకాశం ఎప్పుడు కలుగచేస్తారు ?

మిష్టర్ డిప్యూటీ స్పీకర్ : బి.ఎ.సి.లో నిర్ణయం తీసుకొని మీకు తెలియ చేస్తాను.

We will look into it after discussing in the B.A.C,.

SRI K. KESHAVA RAO :—Sir, Since I have got work at the Council, I request that item No : 6 can be taken up now.

MR. DEPUTY SPEAKER :- Yes, now let us take 329–No : 6.

## MATTERS UNDER RULE 329.

## re-IRREGULARITIES COMMITTED BY THE MANAGEMENT of GEETHA VIGNANA SAMITHI NALGONDA.

**SRI K. KESHAVA RAO** :—Sir, this is an ordinary school which has got over 70 pupil and 7 teachers. It may be a very important thing for them in principle. But this is not that much big to be brought as 329.

వారు రెయిజ్ చేసిన యిస్యూ ఇంతకుముందు రిప్రజెంట్ చేశారు. కాబట్టి ఈ ఇస్యూపై తగిన చర్య తీసుకొనబడుతున్నది : ఇంతకుముందే ఒక ఎంక్వయిరీ చేయించాము. బిడ్జి ఆర్డినరీ స్కూలు వారు వచ్చి కలిసినయెడల సాల్వ్ చేసుకొన గలిగిన యిస్యూ యిది. ఇంకొకసారి రిపోర్టును తెప్పించుకొని వారికి సంతృప్తి కలిగేవిధంగా సాల్వ్ చేస్తాము.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి : వారు కలిస్తే పరిష్కారమవుతుంది అన్నారు. ఎన్నో రిప్రజెంటేషన్స్ యిచ్చిన తరువాతనే ఈ స్థితికి వచ్చింది. అటు ప్రభుత్వాన్ని. ఇటు ఉపాధ్యాయులను, విద్యార్థుల కళ్ళు మూసి కాజేయాలనే ఆలోచన మేనేజిమెంటుకు డొనేషన్స్ వసూలుచేయడం లేదని మంత్రిగారు అన్నారు. డొనేషన్స్ వసూలుచేసి తప్పుడు పద్ధతిలో రసీదులు యిచ్చినట్లు వుంది. వాటికి పంపుతాను. చట్టవిరుద్ధముగా డబ్బు కాజేసినట్లు వుంది. ఉపాధ్యాయుల జీతము నుంచి 20 శాతం పట్టుకొని కాజేశారు. తరువాత 10 శాతము కొంతకాలము పట్టు కొన్నారు. బిల్డింగ్ ఫండ్ అన్నారు. కాని కాలేజి బిల్డింగ్ రెంట్‌కి తీసుకొన్నారు. ఇంతవరకు ఫిబ్రవరి జీతాలు యివ్వలేదు. హైస్కూలును నడుపుకొనవలసిన అవసరం వుంది. ఈ బిల్డింగును ఖాళీ చేయాలని నోటీసు యివ్వబడింది. కళాశాలను మూసివేసే పరిస్థితి ఏర్పడుతున్నది. మంత్రిగారికి మేము వ్రాశాము. జిల్లా పరిషత్తు చైర్మన్ వ్రాశారు. ఎంక్వయిరీ ఆఫీసరు ఇందులో మిస్ అప్రాప్రియేషన్ జరుగుతున్నదని వ్రాశారు. 1980 నుంచి 10.12 రిప్రజేంటేషన్స్ యిచ్చాము. అవన్నీ ఎటు పోతున్నాయో తెలియదు. నల్గొండ గవర్నమెంటు కాలేజీలో వున్న లెక్చరర్ దీనికి అధ్యక్షులు. ఆయన అక్కడ వుండడానికి వీలులేదంటే మంత్రిగారు ట్రాన్సఫర్ చేయించారు. వీరు అధ్యక్ష పదవికి రాజీనామా చేసి మెంబరుగా వుంటున్నారు. కాలేజీని అయనే నడుపుతున్నారు. కాలేజీని మూసివేసే పరిస్థితి కాల్పిస్తారా ? లేక ప్రభుత్వం స్వాధీనం చెసుకొని ఉపాధ్యాయులకు రావలసిన బాకీలను చెల్లించే ఏర్పాటు చేస్తారా లేదా ?

శ్రీ పి. జనార్దన రెడ్డి : ఇటువంటి వాటిని ప్రభుత్వం టేక్ ఓవర్

చేయక యిబ్బంది పెడుతున్నారు. కేశవరావుగారు వచ్చినతరువాత సాల్వ్ అయినది. వారికి ధన్యవాదాలు. వెంటనే టేక్ ఓవర్ చేయడమే సాల్యూషన్. లేకపోతే కరప్షన్ ఆపలేరు. వెంటనే టేక్ ఓవర్ ప్రొపోజల్స్ పెట్టి ఈ సంస్థను తీసు కొంటారా ?

శ్రీ కె. కేశవరావు : ఇది ఓరియెంటల్ కాలేజి. 70 మంది బాలురు వున్నారు. డొనేషన్స్ తీసుకొన్నట్లు నా దృష్టికి ఏమీ రాలేదు

డొనేషన్ ఎవరు ఇస్తున్నారనేది నాకు తెలియదు. లెక్చరర్స్‌కు 20 పర్సెంట్ కట్ చేస్తున్నారని చెప్పారు. నేను విచారణ చేయిస్తాను. కాని వారు ఎక్విటెన్సులో సంతకం పెడుతున్నారు. ప్రెసిడెంటుగా వున్నారన్నారు. వారు 81లో రిజైన్ చేశారు. మెంబరుగానే వున్నారు. సర్వీస్ కోడ్ ప్రకారం మెంబరుగా వుండ వచ్చు కాని ప్రెసిడెంటుగా వుండకూడదు.

కాలు కొని యిస్తాను రమ్మని మాయచేసి తీసుకుపోయి అడవి దారిలోకి వెళ్ళిన తరువాత అగం చేశాడు. ఎంత ఘోరం అంటే ఆ పిల్ల గర్భ సంచి చిన్నది. అది బయటపడి పోయి రక్తమయం అయిపోయి చివరకు నల్లగొండ తీసుకువచ్చి చూపిస్తే డాక్టరమ్మ సర్టిఫికెటు యిచ్చింది. ఆ కేసును ఎ. ఎస్. సి. దృష్టికి తీసుకు వచ్చాము కేసు అయితే కాగితం మీద పుటప్ చేశారు. కాని అతనిని అరెస్టు చేయడానికి రెండు సంవత్సరాలు పట్టింది. అతను వూరిలోనే వున్నాడు. విధిలేక నా నియోజకవర్గం గాబట్టి నేను వెళ్ళి జనాన్ని సమీకరించి అతనిని పట్టుకొని పోలీసులకు అప్పగించాలని ప్రయత్నం చేయ బోతే ఆవార్త తెలిసిన పోలీసులు ముందే వెళ్ళి యిక్కడ ఎవరైనా ప్రోగు అయ్యాంటే మీ తలలు పగులుతాయి అని హెచ్చరిక చేశారు. నేను ఆ పని చేస్తే ప్రజలపైన లాఠీ చార్జి జరుగుతుంది. కాల్పులు జరుగుతాయిని ఆ ప్రయత్నం నుండి విరమించుకోవలసి వచ్చింది. కేసు కోర్టుకు వెళ్ళింది. విచారణ జరుగుతుంది. పైగా తుంగతుర్తి ఎస్.ఐ. ఏమి చేశాడంటే నేరస్తుని తరపుదారిన వెళ్ళి కొంత డబ్బు తీసుకుని అత్యాచారానికి గురి అయిన బాలికను ఆమె తల్లిని పిలిపించి పోలీసుస్టేషనులో పెట్టి కొట్టాడు. నాకు తెలిసిన తరువాత నేను వెళ్ళి ఎస్.ఐ.కి చెప్పి విడిపించవలసి వచ్చింది. చాలా దుర్మార్గంగా దురుసుగా నాతో మాట్లాడడం జరిగింది. అలాగే తుంగతుర్తి పోలీసు స్టేషనులో ఒక హెడ్‌కానిస్టేబులు వున్నాడు. ప్రొద్దుగూకులా త్రాగుతుంటాడు. దానికి పరిష్కార మార్గం లేదు. అతనిదగ్గరకు ఎవరు వెళ్ళి ఏది చెప్పినా కేసు రిజిష్టరు చేసేది వదిలి పెట్టి ఫీల్డు మీదకు వచ్చి వాడిని రెండు వీడిని రెండు తన్ని వాడినుండి వీడినుండి కొన్ని పైసలు తీసుకొని వెళ్ళిపోయి త్రాగడం చేస్తాడు. పేరు చెప్పలేను. ఇది సి.ఐ. దృష్టికి తెచ్చాను. ఎస్ఐ దృష్టికి తెచ్చాను. ఏ రకమైనటువంటిచర్య తీసుకోవడంలేదు. ఇట్లా అనేక చోట్లజరుగుతున్నది. మా జిల్లాలో పొలిటికల్ సమస్యలు వచ్చినప్పుడు ప్రజాసమస్యలు వచ్చినప్పుడు కనీసం నిష్పక్షపాతంగా వ్యవహరించాలంటే నిష్పక్షపాతం అంటే ఆ పదానికిఅర్థం కూడ ఎస్. పి లెవలులో వున్నవారికి తెలియనటువంటి స్థితిఏర్పడింది. మొన్న 28 నాడు కలక్టరుగారు హోం మినిష్టరుగారి ఆదేశానుసారం ఎస్.పి. గారిని మరి అన్ని ప్రతిపక్షాలవారిని సమావేశపరిచారు. అక్కడ నల్లగొండ ఎస్.పి గారు ప్రకటించారు. ఏమని? నల్లగొండ జిల్లా ప్రశాంతమైన పరిస్థితిలో వుంది. ఒక రెండు రాజకీయ హత్యలు జరిగినవి. మిగతా హత్యలకు కారణం వ్యక్తిగత సమస్యలు అని, ఆ వ్యక్తి గత సమస్యలవల్ల కొట్టుకుంటున్నారు. చచ్చిపోతున్నారు. అది సహజమే, అట్లా చచ్చి పోతూ వుంటారు దానికి మేము ఏమి చేయగలము అని ఎస్ పి. అంటున్నారు. అయినా అసెంబ్లీకిపోయి ఎం ఎల్ ఎలు ఎందుకు గొడవచేశారో నాకు అర్థం కావడం లేదని ఎస్. పి గారు అడిగారు. హోంమినిస్టరుగారిని అడుగుతున్నాను. ఒక జిల్లాను పరి పాలించే ఎస్. పి యీ మాటలు అడిగిన తరువాత శాంతిభద్రతలు అంటే ఏమిటో ఆయ

నకు అర్థం కాని స్థితిలో వున్నతరువాత మేము ఏమి అర్థం చేయించాలి. ప్రాణరక్షణ లేకుండా మా కార్యకర్తలు అవస్థ పడుతుంటే రక్షణ లేని మీ దృష్టికి తీసుకువస్తే మీరు దానిని సెటిల్ చేయడానికి ప్రయత్నించండి అని మీరు ఆదేశిస్తే యింత నాన్ సీరియస్‌గా తీసిపారవేసే పరిస్థితిలో ఆయన వున్నాడు అంటే అటువంటి ఎస్. పి. శాంతి భద్రతలను ఎలా రక్షిస్తాడో నాకు అర్థం కావడంలేదు. వారి డ్యూటి ఏమిటి అనేది ఆలోచించాలి. అంతేగాదు, నేను తీవ్రంగా యిక్కడ కూడ ఆపాదిస్తున్నదేమంటే, టీచర్సు కేసు విషయములో వాస్తవంగా హౌస్‌కు రిపోర్టు పంపించకుండా అవాస్తవమైన రిపోర్టును పంపించారు. అక్కడవెళ్ళి అడిగాను. ఎందుకు పంపించారు వాస్తవం గాకుండా అని-దెబ్బలు మొదలు తరువాత మాట్లాడే పద్ధతి పోలీసులు అనుసరిస్తున్నారు ప్రజలపట్ల. ఇది చాలా తప్పు. మొట్టమొదట సమస్యలు ఏమిటి అని ప్రజల వాగ్మూలం విన్న తరువాత కేసు విచారణ జరిగే పద్ధతిని అనుసరించాలి. దానిని ఏర్పాటు చేయాలని నా సూచన. ఒక వూరిలో గ్రామపంచాయతి ఎన్నికలు జరిగినటువంటి రోజున సాయంత్రం అయిపోయింది. ఎన్నికలు ప్రశాంతంగా అయిపోయినవి. ఓట్లు లెక్కపెడుతున్నారు ఆ సమయంలో అక్కడ ఎన్ని ఓకి ఆవిడ బజార్లో కొట్లాట జరుగుతుందని-పెద్ద కొట్లాటకాదు. వాదులాడుకుంటున్నారు ఒకతని భార్య పోలీసు స్టేషనుకు ఫోనుచేసింది. ఇక్కడ కొట్లాట జరుగుతున్నది. నా భర్తను చంపివేస్తారని. టెలిఫోను చేసిన తరువాత రావడం సహజమే, వచ్చిన తరువాత ఆ కేసు ఏమిటి. కొట్లాడుతున్నది ఎవరు ఏమిటి అనేది పరిశీలించాలిగదా, అదేమి లేకుండా ఎ ఎస్ పి గారు ఆర్డరు యిస్తే మొత్తం పూంమీద పడి- సి.ఐ. యిచ్చారేమో తెలియదు. ఆ ప్రక్కన బడిలో ఓట్లు లెక్క పెడుతున్నారు. పిల్ల, ముసలి అనే భేదా లేకుండా కొట్టి బజార్లో అడ్డంగా పడవేశారు. నేను విజిట్‌చేస్తూ అక్కడికి పోయేసరికి పరిస్థితి యిది. ప్రజలు బాగా రెచ్చిపోయి ఏమిటీ యీ అన్యాయం అని అడుగుతుంటే, నేను కూడ యిదేమీ అన్యాయం అని అడగడానికి వెళ్ళాను వెళితే, సి ఐ. తుపాకి ఎక్కుపెట్టి నీవు యం ఎల్ ఎ అయినా లక్ష్యం లేదు. కాల్చిపారవేస్తాను అని హెచ్చరించాడు ఆ సందర్భములో ప్రజలను నేను ఓపికతో వెనక్కు తీయకపోతే కాల్పులు జరిగేవి. ఎంతో మంది మరణించడానికి ఆస్కారం ఉన్నదేది. అంతేగాదు. అంతమంది మరణిస్తే ఆ ప్రజలే తిరగబడితే ఆ పోలీసులు ఏమి చేసేవారో చెప్పలేను. అయినా పరిస్థితిని ప్రశాంతంగా దాటవేయడానికి తీవ్రమైనటువంటి ప్రయత్నం చేయవలసి వచ్చింది, ఎంతసేపు చెప్పినా అక్కడ వున్న పోలీసులు విన్పించుకోలేదు. చివరకు రాత్రి ఎనిమిది గంటలవరకు సతమతం కావలసి వచ్చింది. ఈ సంఘటనను ఎందుకు దృష్టికి తీసుకువస్తున్నానంటే పోలీసులు ప్రజలకు శత్రువులం అని వారే అనుకుంటు

న్నారు. అందుకని పోలీసులకు ప్రజలకు, మిత్రులు అనే బోర్డ్సు దగా మోసం. అది సార్థకం చేసుకోవాలంటే మొట్టమొదట పోలీసుల్లో పక్షాళన చేయండి. ఓవర్‌హాల్ చేయండి. పోలీసుల్లో అరాచకులు వున్నారు. దొంగలతో సంబంధాలు పెట్టుకున్నవారు వున్నారు. అనేక వుదాహరణలు చెప్పగలను. అనేకం చూపించినా యిక్కడ దాని విచారణకు దారితెన్నూ లేకపోతే చేయగలిగింది ఏమీ లేదు. అందుకని ప్రత్యేకంగా హోంమినిస్టరు గారికి చెప్పేదేమంటే. మా జిల్లా పరిస్థితుల గురించి అనేకసార్లు యీ సభలో తెలియజేశాము అనేక విజ్ఞప్తులు చేశాము. ప్రతి సంఘటన మీ దృష్టికి తెచ్చాం. నిన్న నల్లగొండలో మాట్లాడేప్పుడు ఎస్ పి గారు మాకేది చెప్పకుండా పోయి హోం మినిష్టరుగారి దాకా పోయి చెబుతున్నారు ఏమిటీ అనే ప్రశ్నను లేవదీశారు. క్రింద వున్న అధికారులు అనేకసార్లు నాతో, సి.ఐతో చెప్పకుండా ఎ ఎస్ పి దాకా వెళ్ళి చెప్పారా, అయితే ఏమి చేస్తారో చూస్తాం. అని చెప్పడం జరుగుతుంది. ఎస్ పి కి చెబితే, నాకు చెప్పకుండా ఆయనకు ఎందుకు చెప్పావని ఎ ఎస్ పి అంటాడు. అనేక సార్లు యిట్లా మాట్లాడడం జరిగింది. అట్లా వారు ఎందుకు మాట్లాడుతున్నారనుకుంటే, అది వారి అజ్ఞానం అనుకుంటున్నాను. ఒక ప్రజాప్రతినిధి ఏమి చేయాలో వారికి తెలియదు. వారు ఏమిచేయాలో వారికే తెలియని పరిస్థితి వుంది. వారు సమస్యలను పరిష్కరించే దృష్టిలో లేరు. అందుకని నల్లగొండ జిల్లాలోని తీవ్రంగా వున్న పరిస్థితి గురించి, సంఘటనలను గురించి వాస్తవంగా జ్యుడిషియల్ ఎంక్వయిరీ అయినా సరే పెట్టి విచారణచేసి తగిన విధంగా నేరస్తులను శిక్షించే పరిస్థితి లేకపోతే కష్టం. ఈనాటికి నేరస్తులు బయట తిరుగుతున్నారు. హుజూర్‌నగర్, కోదాడ, మిర్యాలగూడ, తుంగతుర్తి. యిటువంటివి కేంద్రాలుగా చేసుకుని అరాచక పరిస్థితులను సృష్టించి, యింకా అనేక హత్యలు ఎవరెవరిని చేస్తారో తెలియని పరిస్థితులు తీసుకువచ్చారు గాబట్టి తీవ్రమైనటువంటి విషయంగా తీసుకొని విచారించుమని కోరుతున్నాను. అయితే వారికి యిబ్బందులు వున్నమాట నిజం కావచ్చు. పోలీసులు ప్రజలకు వుపయోగపడే విధంగా వారిలో చైతన్యం రావాలంటే వారి విషయం కూడా కొంచెం పట్టించుకోవాలి. ముఖ్యంగా క్రింది తరగతిలో వున్న కానిస్టేబుల్సు విషయములో కావలసిన వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయడములో వారికి ఒక సాంఘిక జీవనం ఏర్పాటు చేయడానికి అవసరమైన పరిస్థితులను ఏర్పాటు చేయాలి. చాలా రోజుల నుండి ఆందోళనకరమైనటువంటి సమస్య ఒకటి ఏమంటే, పోలీసులను ఎక్కడబడితే అక్కడ అడ్డగోలుగా డ్యూటీమీద పడవేస్తారు, ఎన్ని నెలలు అయినా అక్కడే వుండుమంటారు. వారి కుటుంబ పరిస్థితి ఏమిటి? వారి సాంఘిక సమస్యలు ఏమిటి, వారు తమ భార్యాబిడ్డలను ఆలోచించుకునే వీలు కాని పరిస్థితి వుంది. పైగా ఎక్కడైనా పోలీసు స్టేషనుకు ఒక స్త్రీ ధైర్యంగాపోయి నాకు యీ అన్యాయం జరిగింది అని చెప్పుకునే స్థితి లేకుండా వారే నేరం చేసి దుర్మా

గ్రమైనటువంటి పనికి నెట్టుతున్నారు. ఇటువంటి స్థితిని నిరోధించాలంటే కఠినమైనటు వంటి చర్య తీసుకుంటూనే మరొకవైపు వారి సాంఘిక జీవితం సాగించడానికి అవసర మైనటువంటి చర్యలు తీసుకోవాలి. ఆ రకంగా యీ ఘోరాలు చేయగలుగుతాము. ఇక పోతే మరో తీవ్రమైనటువంటి విషయం. నేరం చేసినప్పుడు సామాన్య వ్యక్తికి పోలీసుకు తేడా చూపించవద్దు. నేరం చేసిన వ్యక్తి పోలీసు డిపార్టుమెంటుకు చెందిన వాడైతే అతనిని రక్షించడానికి ప్రయత్నం చేస్తున్నారు. సామాన్య వ్యక్తిని శిక్షిస్తున్నారు.

సామాన్యుడు నేరం చేస్తే ఏ శిక్ష విధిస్తారో అలాగే ఒక ఎస్.ఐ తప్పు చేసి నప్పటికీ పై అధికారి తప్పు చేసినప్పటికీ వెంటనే కేసుపుట్ అప్ చేసి కోర్టులో విచారణ జరిపించే పద్ధతిని అనుసరించాలి. డిపార్టుమెంటల్ విచారణ పేరుతో కాలయాపన చేసి అతనిమీద ఏ యాక్షను తీసుకోకపోవడం మంచి పద్ధతి కాదు. అలాంటివి ఎన్నో ఋజువు అయినవి. రమీజా బీ కేసు విషయంలో ఋజువు అయింది. షకీలా బీ కేసులో రుజువు అయింది. పౌనుగూడు విషయంలో అదే ఒక్క యాక్షను తీసుకోకుండా నేరాన్ని ప్రోత్సహించినవారు అవుతున్నారు తప్ప నేరాన్ని నిరోధించినవారు కావడం లేదు. సామాన్య వ్యక్తికి వేరే విధంగా పోలీసు డిపార్టుమెంటు వ్యక్తికి వేరే విధంగా అని గాకుండా వెంటనే కేసు పుట్ అప్ చేసి కోర్టుకు పంపించాలి. ఆ విధంగా పద్ధతిని అనుసరించాలని, దానికి తగిన ఖానూను పెట్టాలని కోరుతూ ప్రత్యేకంగా హోం మినిస్టరుగారు మా జిల్లా పరిస్థితి గురించి శ్రద్ధ తీసుకొని చర్య తీసుకోవాలని కోరుతు న్నాను. మీరు మేము క్షేమంగా వుంటే జిల్లాకూడ తన రాజకీయ స్థానం నిలబెట్టుకో డానికి అవకాశం వుంటుంది. దానికి శ్రద్ధ తీసుకోవాలి. టీచర్సు గోడు అలాగే మిగిలి పోయింది. అందుకని టీచర్సు మీద వున్న కేసులను ఎత్తివేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

SRI C. NARAYANA REDDY (Manthani) : while supporting the vario us demands made, I would only urge some points espe- icially with regard to Police Department. We have seen that there are some training Centres. My study of it or the impression about it, is that the department posts only persons who are otherwise not wanted. I would only say that the hated child is sent by the depart- ment for imparting training or a very strict officer who is not liked or wanted by the department outside, is sent· Only such people are sent. I would like to know and ask the department as to what sort of training they would give. He goes there as a teacher. The tea- cher should have his own image and impression· Therefore I would

plead that whenever personnel are posted to the Training Centres, they should be of high calibre and high reputation. With regard to the recruitment especially of Police Constables and Sub-Inspectors I suggest to the Department that they should be above board and they must be not only good but prove that they are good. For this purpose I suggest that the local officers may not be entrusted with the work of recruitment But they may invite neighbouring district officers of the same cadre and ask them to recruit the Police Constables. That would only give satisfaction and would not give any room for suspicion. In this connection. with regard to selection of Scheduled Tribes, the prescribed qualifications or the general and other physical requirements may kindly be waived ; otherwise they would never have the chances. Because they are not having good food and other conveniences, they may get rejected when they appear for examinations. With regard to Sub-Inspectors also it is usually said that they are required to undergo certain difficulties. In order to avoid these' I may suggest that there should be an army Officer invited, an I: A. S. Officer invited along with the officer of D. I. G. Cadle either from other State or from the C. B. I, which alone would save the candidates from undergoing certain ordeals. After recruitment also they are undergoing certain difficulties with regard to their postings. They are often disturbed even without the completion of one year or one and a half years. In all such cases, I would urge that without the prior permission of D. G. P. no transfer should be indulged in. With regard to their service conditions and certain other facilities I may say that at present their service conditions are not as good as they are desired. The housing facility is not properly provided. I would give some instances in rural areas. I don't know what is happening in urban areas. But in rural areas they are not provided and housing. As a result they would hire a house here and another there. But when they go back after apprehending the accused or catching them, there is a likely idea of their houses being attacked and such instances are not lacking. Then, with regard to the Police Stations. it is my personal experience that no proper stationery is supplied, Whenever any person goes for help he is asked to bring stationery. "Kagaz lav, or Kalam lav". Such things should not be allowed to go. They should be supplied with sufficient stationery. It is based on my personal experience and I am narrating. This is something not desirable at all. The maintenance of Police Stations also require quite an impiovement. Some of the Police Station houses are

constructed as many as 50 years ago and no action is taken. I would say that it is a Class I or A Class building which was constructed long, long back and it was never being maintained. Then with regard to the opening of new Police Stations, there should be a norm. There should be some reasonableness in opening of police stations. Normally for every 30 000 population there should be a police station. Where some urban area is included in places like Jagtyal there should be a Station Officer. He must be for the rural areas attached to that station. He should be attached to the urban area. When he is attached to both the areas he is, as a result, neither concentrating on rural areas nor the urban areas. Is he in a position to justify in both these areas? Then with regard to housing problem, I suggest that police personnel must be provided with houses. It is also equally necessary for providing houses in taluk headquarters for Munsif Magistrates. After transfers, as I am watching, they go from house to house, from on landlord to another. He will be under the obligation of their subordinates and the owners of the houses.

With regard to the mobility, as has been suggested by the previous speakers, the police personnel who are in charge of law and order must be provided with vehicles. These are modern days, when the accused has the vehicle and the culprit has his own transport methods. To catch them and when they are required to maintain law and order and when these personnel are not provided with vehicles, I don't know how best we can maintain law and order. It has been correctly pointed out by the previous speakers that there is no democracy, there is no law and order. there is no peace and there is no proper functioning of this House even. So it is necessary that vehicles must be provided in areas specially like Mahadev-pur where the Sub-Inspector is having as many as 96 villages, far off and widely scattered and they are in jungle also But no vehicle is provided. The information itself he gets after three days. By the time he reaches there it will be again three more days Therefore he will not be in a position to properly function. My suggestion is that where you are not in a position to provide jeep, minimum is the motor cycle. If you say that you cannot spare, I disagree, because the present day conditions are such. Once upon a time, one Constable was going and asking the people to come to the Police Station and they were heeding and obeying him. But to-day there is an apprehension of their being manhandled. Therefore, such centres

which are now the breeding centres for unsocial elements must be provided with vehicles. Let us not think that they are necessary only in urban areas. Then we should also have traffic officers. In places like Peddapalli, at the entrance of Karimnagar, we are seeing large number of vehicles parking and even an ordinary citizen will not be allowed to pass through. In these circumstances, I would suggest that there should be some parking plots allotted and some regularisation or some discipline is inculcated in the parking of these lorries ; otherwise we often face the law and order situation. Even the R.T.C. buses are not allowed to ply as the lorries park on the road.

With regard to the maintenance of law and order it is absolutely necessary for the police to keep an eye on most of those ndividuals who call themselves as progressives. There are ins tances wherein even the teaching staff had indulged in some sort of instigation and spoiled the students. It is therefore necessary that the police should be very vigilant and they need not be cowed down and have any apprehension about some self-styled organisations which they claim that they are the only custodians of the rights of the citizens.

I am now specifically bringing to the Government's notice the conditions prevailing in Karimnagar District. Often it is said that something is not good or the position has improved in Nal. gonda or Adilabad or some other district. But I may say that conditions are not good as they are depicted. No citizen, or no peace-loving citizen can even to-day have a peaceful night sleep in the villages. There is always apprehension in the name of naxalites or in the name of extremists. There are unsocial elements which are exploitiong the situation and which are using the rural people. As a result of it. it is not only the lawlessness prevailing there but there is also destruction to the public properties. They pose themselves as a sort of party people and they instigate the villagers and also indulge in the total destruction of the forests.

(Bell)

## EXTENSION OF TIME FOR FILING THE NOMINATIONS FOR RAILWAY USERS' ADVISORY COMMITTEE

Sri B. T. L. N. Chowdary : Mr. Speaker Sir, I beg to move.

That the last date for filing the nominations for Railway Users Advisory Committee be extended from 30 th August to 6th September, 1982.

Mr. Deputy Speaker : Motion moved.

Mr. Deputy Speaker : The question is :

That the last date foı filing the nominations for Railway Users Advisory Committee be extended from 30th August to 6th September, 1982.

The motion was adopted and the time was given.

Mr. Deputy Speaker : Now the House stands adjourned to
.30 p.m. to meet again at 4.P.M. to-day, the 30th August, 1982.

The House then adjourned.

(THE HOUSE REASSEMBLED AT 4.00 P.M. Mr.DEPUTY SPAKER IN THE CHAIR)

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1982-83 DEMANDS FOR GRANTS, ADMINISTRATION OF JUSTICE Etc. (Contd.)

Sri. C.N. REDDY : These problems are being faced by some of the districts especially Karimnager. I was speaking about the Law and Order situation in Karimagar district. As I said all is not well as it is being depicted. No peaceloving citizen can have sound sleep in the villages. The position is deteriorating. I have been also pleading for providing a vehicle to Mahadevpur police sation. This is one of the widest police station, all thick forest. It is a breeding place for unsocial elements. There is also a necessity at Tadicherla, at Mutyampet. This is essential. when I write they give the same stereotyped reply stating that the incidence of crime is not very high. Where have you gone? Have you gone and seen the state of affairs there? As I have said for every 30,000 people there should be a police station and for every three police stations there should be a circle office. The circli Inspector is having 6 to 8 police stations. You may take for example Mancherial, and even in Mantheni circle.Even in

regard to Mantheni the Munsif court is having 5 police stations and Sultanabad is having 7. I have been emphasising for the necessity of distribution of the workload evenly Now instead of doing that they are resorting to the practice of asking Munsif Magistrate to Montheni go to Sultanabad. Insted of that the two police stations or three police stations of Ramagundam area may be shifted to Mantheni Munsif Court.

I have my personal experience with regard to the police handling the injured and also sending the witnesses. This is my own personal experience. They don't have any provision to send the injured. They start searching the pockets of the injured. He can be sent in a rickshaw or some vehicle. This should be reimbursed. Similarly, with regard to the utilisation of bus warrants. They don t have money. They are not allowed to use their police warrants to take the witness to the court. There again they are finding difficulty to get money. These witnesses, what are they paid? They are not paid even the required amount. Therefore, I suggest that the police should be given sufficient contingent money to take the witnesses. The moment they produce the vouchers, money should be given. I have been asked in one place whether I can provide my vehicle to take the witness to the district headquarters. Such things should not be allowed. With regard to the -S. R. amount, this will never go to the circle level or S.I. level, because they are not allowed to utilise. Often they get some informants. They get some sort of help from the informants and they should be rewarded.

I have touched the traffic hazards the problems at Karimnagar and even at Hyderabad also. At traffic points you know the beggars problem. There are some workshops and there are hockers and the vendors. The municipality is doing good work in widening the roads but they have been occupied by these vendors and hockers. It tells upon the efficiency of the Police. They are not allowed to function. There is a complaint that police collect what is known as 'Kirai'. This should not be allowed. At Siddiambar bazar we see the hockers. Are we so blind? Don't you see that way? We go to the High Court and Osmania hospital. A number of representations have been made by the merchant community and these hockers and vendors sit in front of their own shops and causing hazard. No attempt is made to remove them.

Lastly with regard to the fire stations. I had represented

previously also for providing that facility at every taluk headquarters. In my area at Godavarikhani it is there and it is there and it can be made use of by Mantheni, Sultanabad and Mahadevpur. Fire accidents take place. There is lot of loss. Sometime back Government had given a promise that they would provide a Government printing press at Warangal. With these few suggestions I feel there would be definitely some improvement, especially in police administration. We may not be able to get through trainning classes and schools. There are honest officers. There may be uncompromising officers like Mr. Anandaram. Let us have compromising officers so that law and order can be maintained well and that democracy can function effectively. Thank you very much for giving me this opportunity.

శ్రీమతి జి. ధనసూర్యావతి : ఈ పోలీసు డిమాండు చాలా ముఖ్యమైనటు అయినది. ఈ డిమాండుమీద చాలామంది సభ్యులు మాట్లాడినారు. ఇప్పుడు పోలీసులకు ట్రయినింగులో స్త్రీలకు కూడ ట్రయినింగు యిస్తున్నపుడు అనగా ట్రయినింగు అయినపుడు కూడా మానభంగాలు చేస్తున్నారు. అందువల్ల 10 వ తరగతి ప్యాసయిన విద్యార్థినులు కూడా యీ పోలీసు ట్రయినింగుకు రావడంలేదు. ఎందుకంటే వారికి తరువాత పెళ్ళిల్లు కావనే భయం వారికి ఉన్నది. తరువాత గ్రామీణ ప్రాంతాలలో యీ పోలీసు స్టేషన్లు ఉన్నది బీదవారికి కాదు. కేవలం ధనికులకు, భూస్వాములకు మాత్రమే యీ పోలీసు స్టేషన్లు గ్రామాలలో ఉంటున్నాయి. ఎందుకంటే ఉదాహరణకు నేను ఒక సంఘటన చెబుతాను. దివితాలూకా చల్లపల్లిలో మీసాల వెంకం అనే ఒక హరిజనుడు బయట పడుకుంటే అతనిని చంపి ముక్కలుముక్కలు చేసారు. ఇందుకు సాక్షులను వారికి అనుకూలంగా చెబుతారా లేదా అని చల్లపల్లి ఎస్.ఐ హెచ్చరిక చేసారు. సాంఘికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నవారికి యీ పోలీసు స్టేషన్లు రక్షణ యివ్వడంలేదు. ధనవంతులకు మాత్రమే రక్షణ కల్పిస్తున్నవి. రక్షణ కోసము వెళ్ళిన యీ బీదవారు పోలీసు స్టేషనుల చుట్టూ, కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. స్వాతంత్ర్యము వచ్చి 35 సంవత్సరాలు అయినా యిప్పటికీ యీ పరిస్థితి ఉన్నది. అందువల్ల యిప్పుడు గ్రామగ్రామానికి పోలీసు స్టేషన్లు ఉన్నాయన్నా అక్కడ సంతోషపడవలసింది పోయి భయపడుతున్నారు. నా కానిస్టిట్యూయన్సీలో యింటి ఎదురుగుండా పోలీసు స్టేషన్లు ఉంటే దొంగలు రారు భయము లేదు అని అనుకునేది పోయి ఎక్కడ మానభంగాలు జరుగుతాయో, ఎక్కడ అమ్మాయిలను తీసుకుపోతారో అని తల్లితండ్రులు భయపడుతున్నారు.

శ్రీ బి. మచ్చీందర్ రావు : గౌరవసభ్యురాలు ఎప్పుడూ మానభంగాలు

విషయమే చెప్పకుండా పోలీసు డిపార్టుమెంటువారు చేయవలసిన పనులు ఏమిటో సలహా యిస్తే మంచిది.

శ్రీమతి జి. ధనసూర్యావతి : నాతోటి గౌరవసభ్యులు ఆ విధంగా మాట్లాడుతుంటే నేను విచారిస్తున్నాను. నా కానిస్టిట్యూయెన్సీ లోని బి. రుద్రవరంలో ఒక చాకలి, కూతురు బట్టలు ఉతక్కునేవారు. ఒకరోజున తల్లితండ్రి ఒక వైపునకు, మరొక వైపునకు కూతురు బట్టలు సేకరించడానికి వెళ్ళినపుడు ఒక భూస్వామి ఆ అమ్మాయి నోట్లో బట్టలు కుక్కి చాలా చిత్రహింసలు చేసి వదిలినపుడు, ఆమె తల్లితండ్రులు ఆ విషయం పోలీసు స్టేషనులో చెబితే కూచిపూడి రెవెన్యూ ఇనస్పెక్టరూ, ఎస్.ఐ కలిసి ఆ అమ్మాయిని ఆ విషయం ఎం.ఎల్.ఏకు, గాని మరి ఎవరికి గాని చెప్పవద్దని అట్లాగ చెబితే పెళ్ళి అవదని చెప్పి పంపించారు. తరువాత ఆ ఎస్ ఐ ఆ ఊరినుండి ట్రాన్సఫర్ అయినాడు. దిక్కులేనివారికి పోలీసులే దిక్కు అనుకుంటే కంచే చేను మేసినట్లు పోలీసు స్టేషన్లు యీ విధంగా నడుస్తున్నాయంటే యీ ప్రభుత్వం ఎందుకు ఉందో అర్థం కావడంలేదు. ఒక పోలీసు స్టేషన్‌లో 14 సంవత్సరాల అమ్మాయి లంగాలు, జాకట్లు విప్పి మానభంగం చేసినపుడు కంప్లయింటు చేస్తే భూస్వామికి అనుకూలంగా పోలీసు ప్రవర్తించారు. అందువల్లనే యీ ఎస్ ఐ లకు, సి ఐ. లకు పై లెవల్‌లో ఉన్న పోలీసు డిపార్టుమెంటు అంతా యీ విధంగా చేస్తూ ఉంటే ఆడవారమైన మేము యీ అన్యాయాన్ని భరించలేక పోలీసువారు చేస్తున్న పనులను సమర్థించలేక పోతున్నాము. అంతేకాదు. స్కూలు నుంచిగాని, సినిమా నుంచి గాని బయటకు వెళ్ళిన క్షణం నుంచి తిరిగి ఇంటికి వచ్చేంతవరకు తలిదండ్రులు ఎంతో ఆవేదనతో, భయభ్రాంతులై వేచి చూసే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం యీ విషయంలో పోలీసులపై కఠిన చర్య తీసుకోవాలి. మానభంగాలు, హత్యలు, లూటీలు, గృహదహనాలు, పేదలపై అన్యాయాలు చాలా విపరీతంగా పెరిగిపోయాయి. ఇవి ఎంతమాత్రం జరగకుండా వుండడానికి, పోలీసు డిపార్టుమెంటును సరిజెయ్యాలని చెబుతూ నేను సెలవు తీసుకుంటున్నాని.

శ్రీ జి. సైదయ్య (చిర్యాల్) : అధ్యక్షా, మా గజ్వేలు తాలూకాలో (మెదక్ జిల్లా) కొన్ని సమితులలో ఎన్నికలు జరిగినవి. లక్ష్మణరావు అనే సర్కిలు వచ్చాడు. సమితి ఎలక్షన్సులో అక్కడ పోలీసులే ఎలక్షన్సు జరిపారు, లక్ష్మణరావే సమితి ప్రెసిడెంటు అన్నట్లుగా ప్రవర్తించాడు, అక్కడ పోలీసు దౌర్జన్యం బాగా జరిగింది. ప్రతివారినీ త్రోసివేశారు. ఎల్లారావు అని నా నియోజకవర్గంలో సర్‌పంచు వున్నాడు, సమితి ఆఫీసుకుపోతే, పోలీసు వారు నూకి బయటకు తీసుకువచ్చారు.

దానిపై చర్య తీసుకునే వారు లేరు. గజ్వేలుతాలూకాలో, ఓరుగంటి గ్రామంలో రాజారెడ్డి ఇంట్లో-ఇంటికి బొక్క-బొడికి-ఆ ఇల్లు కొంపతీసిన గూండాలు దోచు కున్నారు. ధాన్యం, నగదు దోచుకున్నారు. లక్ష్మణరావు మాత్రం ఐదు రోజులు, ఆ గూండాలతో వున్న సర్‌పంచు ఇంట్లో వుంచుకున్నాడు. నా నియోజకవర్గంలో క్షీరసాగరం అనే గ్రామం వుంది. జనవరి పదవ తేదీన మైసయ్య అనే హరిజనుడు అయన మెంబరు కూడా-చాయ్ త్రాగడానికి పోతే, చాయ్ త్రాగి గ్లాసు అక్కడ పెడితే, సర్‌పంచు, ఉపసర్‌పంచు, అహ్మాద్ల్ వారు-ఆ మైసయ్యను నీలం కొడకా అని చెప్పుతోకొట్టారు, గ్లాసు కడుగులావా. లేదా అని దబ్బులుకొట్టాను : ఎం.ఎల్.ఏని అయిన నేను కూడా మాదిగనే. ఇట్లా అయితే, హరిజనుల్ని కొట్టరాదని బోర్డుపెట్టాలి. అర్.డి.ఓ, కలెక్టరు, తహసిల్దారులకు చెప్పాను. ఎవరూ సస్పెండు చెయ్య లేదు. చర్యతీసుకోలేదు, పోలీస్లు దౌర్జన్యం అ విధంగా జరుగుతున్నది. ఎస్.పి.కి, ఏ అధికారికి చెప్పినా చర్య తీసుకోలేదు. ఐ.జి.పి గారు మినిస్టరు గారు ఇక్కడనే వున్నారు. వెంటనే దీనిపై చర్య తీసుకోమని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (హిమయత్ నగర్) : అధ్యక్షా, ఈ అసెంబ్లీలో పదే పదే స్త్రీ సభ్యులు స్త్రీలకు జరిగే అన్యాయాలను గురించి, వారిపై జరిగే అత్యా చారాల గురించి సభముందుకు తీసుకురావడం, నిజంగా వారి విద్యుక్తధర్మాన్ని వారు నిర్వహిస్తున్నట్లుగా నేను భావిస్తున్నాను. వారు అటువైపు వున్నప్పటికి, ఇటువైపు వున్నప్పటికి, యీ విషయాలను ప్రభుత్వం సీరియస్‌గా దృష్టిలోకి తీసుకుని, ఏమి చర్యలు తీసుకున్నారో సభముందు వుంచాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను.

స్త్రీల ఆత్మహత్యలు, హత్యలు, రేప్స్ పత్రికలలో తరచు చదువుతున్నాం. హుసేన్‌సాగర్ మీదుగా వెళుతుంటే ఆత్మహత్య చేసుకున్న సంఘటన మన కళ్ళబడు తుంది. మనం వెళ్ళని రోజున ఎన్నిజరుగుతున్నాయో తెలియదు. నా కళ్ళారా నేను అనేక శవాలను బయటకు తియ్యడంచూశాను. అసలు వీరుఆత్మహత్య ఎందుకు చేసుకుంటు న్నారు? వీళ్ళ చరిత్ర ఏమిటి? ఎందుకు ఆత్మహత్య చేసుకున్నారు? ఏ పరిస్థితులవలన యీ పరిస్థితికి తరమబడ్డారు? అనే విషయంలో ఇన్వెస్టిగేట్ చేయవలసిందిగా నేను మంత్రిగారిని కోరుతున్నాను. ఒక త్రి-మాన్ కమిటీ, అసెంబ్లీ మెంబర్సుతో ఒకకమిటీ చేసి, కూలంకషంగా యీ హత్యలు, ఆత్మహత్యలు, స్త్రీలను రేప్‌చేసి చంపివెయ్యడం యీ సంఘటనలను విచారించి ఒక నివేదిక అందజెయ్యమనడం అవసరం. ఎందుకంటే కారణమేమిటో తెలిస్తేనే కాని వీటిని నివారించే పరిస్థితి వుండదు. అందుకని, సమగ్ర మైన విచారణ జరిపి, నివేదిక సమర్పించడానికిగాను అసెంబ్లీ సభ్యులతో ఒక కమిటీని వెయ్యాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, తరతరాలుగా మహిళలు ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్సుకులోనై - తాము తమ శక్తిని తెలుసుకోలేని స్థితిలో వుండి- యీ అన్యాయాలకు, హింసాయుత చర్యలకు గురి అవుతున్నారు. స్త్రీ తనశక్తి తెలుసుకుంటే, లేదా ప్రభుత్వం స్కూల్సు లోను, కాలేజెస్‌లోను తగు ట్రెయినింగ్ వారికి యిస్తే, ఇలాంటి పరిస్థితులను వారు ధైర్యంగా, సులభంగా ఎదుర్కొగలుగుతారని నేను భావిస్తున్నాను. గత సమావేశంలో మహిళా, సంక్షేమ మంత్రిగారు, మూడు ప్రాంతాలలో స్త్రీలకు ఆత్మరక్షణ కొరకు, మూడు కరాటే విద్యాలయాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆ విషయం ఏమైందో తెలియదు.

1.30 p.m. (Sri C. N. Reddy in the Chair) : మన పట్టణంలో కూడా పోలీసులు రైఫిల్ ట్రైనింగ్ మొదలైనవి పౌరులకు ఇస్తున్నారని పత్రికలలో చూచాను. ఎక్కడనో ఒకచోట రైఫిల్ ట్రైనింగ్ అని కాకుండా కొన్నిచోట్ల తమ్ము తాము రక్షించుకునే పద్ధతులు స్త్రీలకు ట్రైనింగ్ ఇవ్వడానికి పోలీసు శాఖ కొంతవరకైనా సహాయంచేస్తే - మిగతా సమాజాలకు కాని ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు కాని సహాయం చేస్తే--ఈ పరిస్థితిని కొంతవరకు ఎదుర్కొనవచ్చును. రోజూ పత్రికలలో చదివే వార్తల వల్లనో వాటివల్ల వచ్చే ప్రభావం వల్లనో, ఒక్కొక్కసారి అనిపిస్తుంది. ఒక స్త్రీ పది మంది మగవారిని దుర్మార్గులను హీరోయిక్‌గా తన్నుతుంటే అదొక సాటిస్‌ఫాక్షన్. ఈ మధ్య ఒక సినిమా పోస్టరులో ఒక స్త్రీ పదిమందిని తన్నుతున్నట్లు ఉంటే పని పెట్టుకుని ఆ సినిమా చూడాలని వెళ్లాను. దుర్మార్గులైన మగవారు ఒక అమ్మాయికి లిఫ్ట్ ఇచ్చి అడవులలో దించి మమ్మల్ని ఎంటర్‌టెయిన్ చేయాలంటే ఇద్ద రిలో ఎవరిని ఎంటర్ టెయిన్ చేయాలి అంటుంది. వాటిలో ఒకడు వస్తే వాణ్ణిబాగా చితక తన్నుతుంది. అట్లాగే రెండవవాణ్ణి కూడా. ఇటువంటివి సరైన శిక్షణ ఉన్న ప్పుడే సాధ్యమవుతుంది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి : సినిమాలు చూచే బదులు ఢిల్లీకి పోయి వస్తే మంచిది.

టి. లక్ష్మీకాంతమ్మ : ఇది కేవలం నవ్వడానికి తమాషాగా చెప్ప డం కాదు. ఒక బాధతో, స్త్రీ తన్ను తాను రక్షించుకునే స్థితి ఎప్పటికి మనలో వస్తుం దనే ఆకాంక్షతో చెబుతున్నాను. మీ అందరి సానుభూతి ఉందని నాకు తెలుసు. స్త్రీకి రాజ్యాంగం సర్వహక్కులు ఇచ్చింది. ఇద్దరిని సమానంగా చూడాలన్నది. విద్యలో అన్నిటిలో అవకాశాలు కల్పించాలని అన్నది. ఈ పరిస్థితి ఏర్పడడానికి ప్రభుత్వం తీవ్రంగా కృషిచేయాలనీ కోరుతున్నాను. కామేశ్వరి అనే అమ్మాయి గురించి శాసన సభలో వచ్చింది. పత్రికలలో ఆమె జీవిత చరిత్రను ప్రచురించారు. చదువుకున్న

అమ్మాయి, ఉద్యోగం చేసుకునే అమ్మాయి. ఏ పరిస్థితులలో చచ్చిపోవలసి వచ్చిందో డిజిపి గారిని కలుసుకుని ఒక ఉత్తరం వ్రాసి ఇచ్చాను. ఆమె బంధువుల నుంచి నాకు ఉత్తరం వచ్చింది. ఆ అమ్మాయి భర్త దగ్గర బంధువే. ఇ సి ఐ ఎల్ లో పని చేస్తున్నాడు. తనపై ఉద్యోగుల పేర్లు నా వద్ద ఉన్నాయి కాని శాసనసభలో ఉచ్ఛరించను, సమర్థించుకోడానికి వాళ్ళు ఇక్కడ లేరనే అభిప్రాయం ఉన్న పని పేర్లు చెప్పడం లేదు. తన ఉన్నతాధికారి భర్తతో నీ భార్యను నా వద్దకు పంపితే నేను ప్రమోషను ఇస్తానని చెప్పడం, ఆ సిగ్గులేని భర్త భార్యతో ఆ విషయం చెబితే అభిమానవతియైన ఆమె హుసేన్‌సాగర్‌లో పడింది. ఎంఏ వాసై స్త్రీలు—విద్యాధికారులు అనే అంశంపై రిసెర్చిచేసే యువతి ఈ పరిస్థితికి దిగజారవలసి వచ్చిందంటే సమాజ పరిస్థితులు ఎట్లా ఉన్నాయో తెలుస్తుంది. వారి మీద ఏమి చర్య తీసుకుంటారు? ప్రత్యక్షంగానో పరోక్షంగానో ఆమె చావుకు కారకులైన అటువంటి వారు పెద్ద ఉద్యోగాలలో ఉంటే—

శ్రీ నిజాంపలీ :- చాలా సీరియస్ విషయం. పేరు కూడా చెబితే దేశంలో ఎలాంటి వారున్నారో తెలుస్తుంది. శాసనసభలో చెప్పవచ్చు.

ఛైర్మన్ :- వారిక్కడ లేనప్పుడు పేర్లు చెప్పడం సాంప్రదాయం కాదు.

శ్రీ నిజాంపలీ : ఎంత ఘోరమైన విషయం. ఈ విషయాన్ని శాసన సభలో చెప్పిన తరువాత పేరుకూడా చెబితే బాగుంటుందని నా అభిప్రాయం.

ఛైర్మన్ : చెప్పడం కాని చెప్పకపోవడం కాని మీ ఇష్టం.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ : చెప్పాలంటే చెప్పడానికి సిద్ధంగానే ఉన్నాను. ఆ అమ్మాయి మేనమామ ఉత్తరం వ్రాసాడు. ఆమె భర్తపేరు నాగేశ్వర రావు. ఆ ఉన్నతాధికారి పేరు అప్పారావు. అతడు ఈ కోరిక కోరినట్లు దానిపై అతడు ఈ విషయం తన భార్యకు చెప్పినట్లు తరువాత ఆ అమ్మాయి సహించలేక ఆత్మహత్య చేసుకున్నట్లు అందులో ఉంది. ఆ అమ్మాయి డైరీ మెయింటేన్ చేసేవని ఆ డైరీఇంట్లో ఉన్నట్లు కూడా ఉంది. ఆ డైరీ పోలీసులు పరిశోధిస్తే నిజానిజాలు బైటపడతాయి. ఈ విధంగా హుసేన్‌సాగర్ పాలు కావలసి వస్తుందో తెలియదు. ఉన్నతాధికారంలో ఉన్న వారు బాగా చదువుకున్న అమ్మాయిలను ఈ విధంగా ట్రీట్ చేయగలిగారంటే ఎంత సాహసమో ఆలోచించాలి. మహిళాసమాజాలు ఇటువంటి వాటిని వ్యతిరేకించాలి. ఇటువంటి వారిఇంటిపై దాడిజరిగితే శాంతి భద్రతల సమస్యగా రాకూడదని కోరుతున్నాను. ఈ మధ్య తిరుపతిలో ఒక లెక్చరరు గురించి వచ్చింది. అమృత కాండం

అనుకుని వెడితే విషభాండం ఎదురైనది. ఒక మహారచయిత అని భ్రమసి అతనిని ప్రేమించి పెండ్లిచేసుకుంటే,అతడు అనేకతప్పుడు వ్యవహారాల్లో ఉండడం, ఆ అమ్మాయి చనిపోవడం జరిగింది. అది హత్యా, ఆత్మహత్యా ఎవరు నిర్ణయించాలి, లేదా భగవంతుడు నిర్ణయించాలి. స్త్రీలకు సంబంధించిన అత్యాచారాలకు అన్యాయాలకు సంబంధించి పోలీసులుశ్రద్ధ వహించి కొన్ని కేసులు బుక్‌చేస్తే కొంత ప్రయోజనం ఉంటుంది. ఖురానా అనేవాడు మోసంచేసి ఒక అమ్మాయిని పెండ్లి చేసుకుంటాడు. డిపార్టుమెంటులో పెద్ద ఉద్యోగి. హనీమూన్‌కు వెళ్ళిన తరువాత ఆ అమ్మాయిని చంపి ఏటిలో పారవేస్తే పోలీసులు ఎంతో కృషిచేసి, ఆత్మహత్యగా చేయాలని ప్రయత్నం చేసినప్పటికి, పట్టుకుని హత్య చేశాడని అరెస్టు చేయడం జరిగింది. దానితో ఎంతో బూస్టింగ్ వస్తుంది. ఇటువంటి వాటిలో పోలీసులు ఎంతో శ్రద్ధతో పని చేయాలని కోరుతున్నాను. రోజూ ఒకరు హుసేన్‌సాగర్‌లో జంప్‌చేసి చచ్చిపోతూంటే ఆ శవాన్ని చూచి కళ్ళు మూసుకోడమేనా? మన బాధ్యత కూడా ఏమైనా ఉందా? ఒక క్షణం బలహీనత నుంచి కాపాడితే వారి జీవితాన్ని కాపాడగలుగుతాము. అందుకు ఏమైనా ఎక్కువగా పోలీసు పికెట్లు ఏర్పాటు చేయగలమా అని ఆలోచించాలి. ఈ రకంగా చనిపోవడాన్ని ఆపడానికి మనం ఏమి చేయగలమనేది ఆలోచించాలి. మహబూబ్‌నగర్ జిల్లాలో ఆలంపూర్ తాలూకాలో కొంతకాలంగా శాంతి భద్రతలనేవి లేనే లేవు. ఎవరైనా చంపితే సాక్ష్యం చెప్పడానికి భయపడే పరిస్థితి. బాంబులు విచ్చల విడిగా ఉపయోగిస్తున్నారు. గొరివెల్ల గ్రామంలో రఘునాధరెడ్డి పొలంలో ఉండగా బాంబులువేసి చంపివేసారు. మంత్రి గారి దృష్టికి తేవడం జరిగింది. ఇటువంటి విషయాల్లో బాంబులు ఎక్కడ నుంచి వస్తున్నాయి. ఎక్కడ తయారు అవుతున్నాయి.. ఎక్కడ నుంచి సప్లయి అవుతున్నాయి ఎవరు చేస్తున్నారు అనేవి మనం తెలుసుకోకపోతే ప్రజలు ఎవరికి వారే శాంతిభద్రతలు చూచుకునే స్థితి, ఒకరు ఒకరిని వారు మరొకరిని చంపుతారు వస్తుంది. అది రాకుండా కల్‌ప్రిట్స్‌ను బుక్‌చేయాలి. లేకపోతే ప్రజలే శాంతి భద్రతలను తమ చేతులలోనికి తీసుకుంటారు.

అప్పుడు వారిని బ్లేమ్ చేయగలుగుతాము. నువ్వు రక్షించవు. నన్ను రక్షించుకోనివ్వవు అంటే ఏమి సమాధానము చెబుతాము. నేను అలంపూరు ఎం.ఎల్.ఏను కాకపోయినా ఆ ప్రాంతపు రైతుగా అక్కడి విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తాను. అక్కడి ఎం. ఎల్.ఎ అక్కడి ప్రజలకు సేవచేసే అదృష్టానికి నోచుకోలేదు. ఆయన ఏమీ పట్టించుకోరు. ఏదైనా చేస్తూంటే చేయనివ్వరు. ఎన్నో లక్షలు ఖర్చు పెట్టి మున్సిప్‌కోర్టు పెడుతూ వుంటే ఆ నియోజకవర్గములో ఎందుకు పెట్టడం వద్దు

అనేవారు ఎవరైనా వుంటారా అని అడుగుతున్నాను. ఆ ప్రాంతపు రైతుగా ప్రభుత్వ దృష్టికి తీసుకురావలసిన అవసరం వుంది. ఒక వ్యక్తి 40 సంవత్సరాల ఆమెను రేప్ చేసి చంపి, నగలను అపహరించారు. ప్రభాకరరెడ్డిగారు పోలీసు మంత్రిగా వున్నప్పుడు వారి దృష్టికి తీసుకువచ్చాను. ఇంకొక ఆమెను రేప్‌చేసి పాతిపెట్టాడు. అరెస్టు చేసి బెయిల్‌మీద వదిలి పెట్టారు తిరుగుతున్నాడు. ఇంకొక ఆమె దగ్గరకు చంపటానికి పోయాడు. ఆమె యుక్తిగా తప్పించుకొని పారిపోయింది. ఇంకొక గ్రామంలో ఇలాంటి పని చేయబోతే ప్రజలు అతనిని ముక్కలు ముక్కలుగా నరికి పారవేశారు. ప్రభుత్వ బాధ్యతా, లేక లా అండ్ ఆర్డరును తమ చేతులలోకి తీసుకొన్న ప్రజల బాధ్యతా. గత్యంతరం లేని పరిస్థితులలో ప్రజలు ఏమి చేస్తారు? లా అండ్ ఆర్డరును ప్రజలు తమ చేతులలోకి తీసుకొనేదానికి మనం బాధ్యులమవుతున్నామా అనిపిస్తున్నది. అందరు పోలీసు వారు చెడ్డవారు అనను. మనలో వున్నట్లుగానే వారిలోనూ దుర్మార్గులు వుంటారు. యు.పి.లో తమ ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసిన పోలీసులు వుండుట గమనించాము. ఒక దొంగ జేబు కత్తిరిస్తూ వుంటే కాన్‌స్టేబుల్ పట్టుకొనబోయేటప్పటికి బ్లేడ్‌తో కాన్‌స్టేబుల్ వ్రేళ్ళను కోసినట్లు విన్నాము. పోలీసు ప్రజలకు రక్షణ యివ్వలేక దొంగలతో కొల్యూడ్ అయితే దేశానికి రక్షణ లేదు. రక్షించవలసినవారు భక్షిస్తే ఏమి అవుతుంది? కాన్‌షియెన్స్ అనేది పోలీసు ట్రెయినింగ్‌లో యివ్వాలి. పొలిటికల్ ఇంటర్‌ఫిరెన్స్ వుండకూడదు. దేశసేవ చేయటానికి ఎంత హక్కువుందో కర్తవ్యనిర్వహణలోను ఇంటర్‌ఫిరెన్స్ వుండకూడదు. దేశసేవ చేయటానికి ఎంత హక్కువుందో కర్తవ్య నిర్వహణలోను అంత హక్కు వుంటుంది. రమీజాబి కేసు రాయిచూరుకు ట్రాన్సఫర్ చేయవలసిన అవసరం ఏమి వచ్చింది? అన్యాయము జరిగినపుడు ప్రజలు అనడం సహజము. కారకులైనవారిని పనిష్ చేయగలిగితే డిపార్టుమెంటు గౌరవం పెరిగే వుండేది. కర్‌ఫ్యూ పెట్టవలసిన పరిస్థితి ఏర్పడింది. రాయిచూరుకు బదిలీ చేశారు. ఈ కేసును. అక్కడ నిస్సహాయురాలైన స్త్రీ సాక్ష్యము చెప్పలేకపోయేటప్పటికి కేసును కొట్టివేశారు. ఈనాడు కార్ప్షన్ గురించికాని, దొంగతనాలగురించి కాని, లా అండ్ ఆర్డరు గురించి కాని మాట్లాడినా ఒకటి అనిపిస్తున్నది. ఈ వ్యాధికిగల మూలాన్ని నిర్మూలిస్తేగాని అసలు రోగము నయము కాదు. ప్రజలు ఎందుకుదొంగలు అవుతున్నారు. డెకాయిట్స్‌గా మారుతున్నారు. వారికి జరిగిన అన్యాయాలవల్ల ఈ విధంగా తయారవుతున్నారు అనిపిస్తున్నది. సమాజములో ఎక్కువ తక్కువలు వున్నంతవరకు మేము ఏదో సంపాదించుకొంటే కాని మా పిల్లలకు చదువులు చెప్పించుకొనలేము. మా పిల్లలకు పెళ్ళిళ్ళు చేయలేము అనే నిరాశ పెరుగుతుంది. ఈ వ్యాధిని తెలుగుదేశం యన్. టి. రామారావుగారు కూడ ఏమి నిర్మూలించలేడు. మానవ మత

స్తత్వమంతా ఒక్కటే. సామ్రాజ్యవాదాన్ని ఎక్కువ మోతాదులో ప్రవేశపెట్టగలిగిన నాడు. సమాజములో ఎక్కువ తక్కువలు పోగొట్టగలిగిననాడు. సెక్యూరిటీ ప్రజలకు వుండగలిగిననాడు సాధ్యమవుతుంది కాని పేర్లు మార్చినా, పార్టీలు మార్చినా కాదు. మనకు అనుభవములో తెలుసు. దానికి 20 సూత్రాలు వల్లించడమే కాకుండా సోషలిస్ట్ సమాజ వ్యవస్థకు పూర్తిగా స్థాపించగలిగిననాడే సాధ్యమవుతుంది. ఎక్స్ట్రెమిస్ట్‌గా పోతున్న స్టూడెంట్స్‌ని ఆపగలుగుతాము. ఎక్స్ట్రెమిస్ట్స్ అంటే భయపడుతున్నాము. వారిని పాదాలతో త్రొక్కి మార్చగలుగుతామా? వారితో మాట్లాడాలి. వారు కోరుతున్నట్లుగా సమాజాన్ని మారుస్తాము. మీరు కూడ దీనిలో పాల్గొనండి అంటే వారికి విశ్వాసము కలుగుతుంది. ఈ రకమైన ప్రయత్నం చేయగలిగితే వారిని మనవైపు తిప్పుకొనే అవకాశం వుంటుంది. డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు, కమాండెంట్ పోస్ట్స్ ఈ రెండూ మద్రాసులో చేసినట్లు అమాల్గమేట్‌చేసి యూనిఫారమ్ పాలసీని అనుసరించినట్లయితే 5 సంవత్సరాలవరకు వెయిట్ చేయక్కర్లేకుండానే ఎస్.పి. కేడర్ దొరుకుతుందనేది వుంది. ఇవాళ రు. 18/-లు పెన్షన్ వచ్చే పెన్షనర్స్ వున్నారు. 45, ఏళ్ళలో చనిపోతారు. వారికి పెన్షన్ పెంచాలని ఆర్థికమంత్రిగారి దృష్టికి తీసుకు వచ్చారు వారికి పెన్షన్ పెంచితే కొంత తృప్తి వుంటుంది. కమ్యూనల్ టెన్షన్. నేను సిటీ ఎం. ఎల్.ఎ ను కాబట్టి మనవిచేయవలసి వుంది. ముస్లిమ్స్, హిందువులు ఇద్దరూ ఒకరి పండుగలలో మరొకరు పాల్గొంటారు. దేవుడు ఒక్కటే అని రెండు మతాలవారు అంటారు. కాని మతాలలో వున్న ఎలిమెంట్స్ అల్లర్లను ప్రోత్సహిస్తారు. కుట్రచేస్తారు. అల్లర్లను ప్రోత్సహించే వర్గాలపైన చర్య తీసుకోవాలి. దానికి ప్రజల మద్దతు వుంటుందని మనవి చేస్తున్నాను.

SRI Ch- Parashuram Naidu (Parvathipuram) : Sir, Judicial administration and Police Administration are the wheels of the same vehicle upon which the Justice has to be taken to the people. If either of the wheels is bad or broken or falls or is leaking, then the administration of Justice is bound to fail. I have no hesitation in saying one thing. We have to first of all go to the Police. The Police is the first stage, where we approach for protection of civil rights, as also for protection of the person-and for all the respects of protection, can we say this with keeping hands on our hearts? Can Mr. Jagannath Rao say by putting his hands on his heart that the Police are rendering necessary protection to the Society - that the Police have been acting impartially and that the police have been functioning above corruption? Of, course corruption has become too a long term and it has become very extensive. It has become a deep-

rooted one. We may not be able to say to eliminate corruption altogether, but the police is the agency through which they have to control corruption. It is the primary agency and that primary agency has to deal atleast with the elementary and the lowest level of corruption. But Sir, what is being done to eliminate this element of corruption which is thoroughly spread in the entire society?

I wanted Mr. Jagannath Rao to say as to what exactly all the steps taken during the time of his regime for eliminating crruption among the police first. Let alone the society can say. If any person is called for to the police-station, that man goes there with apprehen sion. There is no certainity that the man will return safe. There are many reports we are hearing that a crime is committed in the police-station, that a rape is committed at the police-station-that a man was murdered in the police station-and that police have committed so manycharges. They are our protectors; These are the protectors appointed by the Constitution to protect us and daily, the papers really speak about the endless crimes that these people are committing The society has lost its security and these people are part of that society to that extent I can understand-but still Sir, the main duty caste upon the administration is to discipline the set-up of police, to make these people first of all the examples of propriety and good behaviour. If we go to the police-station, the S.I. cannot speak without being rough-the S. I. cannot speak without being rude, which is an universal truth. It is a well-known fact and everybody knows it. But what has been done? The Sub-Inspector is the primary instrument provided by C.P.C., for the purpose of rendering primary justice. He is the man to decide whether a charge-sheet has to be filed or not. He is the man to give us the first step of justice. Primarily this man has to be disciplined and this man had to be civil. He has to be made to feel that heispart of the society, and that he is fellow-being with the citizens of the society I am sorry Sir, for the last so many years we have been telling about this every time but this is not being done. There is no remedy. There is no mitigation. It is going on endlessly. A citizen is treated with in-human attitude when he goes to the police-station for remedy or on complaint by somebody. That has not been eliminated or controlled. I want the Home Minister to kindly bestow his attention to this fact which is a fundamental and basic aspect. The people must feel safe when they go to the police-station.

Sir, I know that even in bailable cases, where bail ought to be given at the police-station, the bail has not been given. Not only that, when men go there, they are kept there till 9 'O Clock in the night. It is a practice. It is normally happening. At that time of

9 o' clock the Sub-Inspector absconds and the H. C., puts them in the lock., With all over efforts when we will be able to find the S. I.' when he comes, the same thing is being done again. You know, I do not want to elaborate and I do not condemn the police machinery as such. Police machineiy is doing lot of service. I do agree with but this service is too much – this kind of service is very much and their main fundioning has an angel of apprehension rather than wings of protection. There, they are installed and called by the Constitution, by the society and by the Government - "as protectors". They must get the primary and findamental aspect of being kind. Where is the necessity for arresting everybody, whoever having complaints against them? Should a person be arrested when there is a complaint of offence? Should there be no guide-lines for arresting a man even in cases where a crime is alleged against a man? He need not be arrested or put into lock-up and we know instances where handcuffs were put on. Where is the necessity for putting hand-cuffs? We can understand if an absconder is put into jail instantaneously. Otherwise where is the necessity for arresting any citizen against whom a complaint has been lodged for certain difficulties, for certain differences, for certain conflicts-to be put into lock -np? The police have very wrong notion and having been employing it systematically for the purpose of wrenching money/from the public.

Their notion is that a person can be detained and can be retained by them without producing them in the Court after 24 hours. That is absolutely incorrect. They have to produce a person arrested at the earliest possible time after the arrest. A person is arrested at Parvathipuram in the morning and suppose he has to be taken by 10 0 clock to the Court and to be produced even if it is nonbailable offence. But the police think that the 24 hours are granted to him. I would like Mr. Jagannath Rao to go through the latest decision of Mr. Justice Madhsudhan that a police officer who retains or detains a man one minute beyond the absolute necessity after making a charge sheet, absolute necessity for producing before the Court. he is liable for an offence and he is liable for wrongfull confinement. I would like this to be sent as a circular to all the police personnel. It is for your protection and my protecton. It Is in such a way, a highly necessary thing. Then, I do see that the policemen do require higher salaries. I do see that they require amenities. I do see that they require encouragement and all the promotional avenues etc., but I also

say that the recruitment of police officers should be at a higher level. Now the time has come, when education has been spread so much that even a constable be S.S.L.C., man and S.I., should be a LawGraduate. Unless he knows Law howcan he dispense with the Law? The charge sheet itself is his judgement. He has to come to a primary conclusion-that a case has to be filed. That is his function and if he is not aware of Law, how can he function?

Sir, because of lack of time I am unable to complete my ideas on these demands. Thank you.

3.30 p.m. శ్రీ బి. మచ్చేందర్ రావు :- అధ్యక్షా, ఈనాడు పెట్టిన పద్దులను ఆమోదిస్తూ కొన్ని సూచనలు చేస్తాను. హరిజనులపైన అత్యాచారాలు జరుగుతున్నాయి. సరైన చర్య తీసుకుంటే బాగుంటుంది. హరిజనులమీద చాలా ఎట్రాసిటీస్, స్త్రీల మానభంగాలు చాలా జరుగుతున్నాయి. కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా తెలుపుతున్నాను. పోలీసు బిహేవియర్‌కు సంబంధించి కర్టసీ వీక్స్ సెలబ్రేట్ చేయాలి. వారు ఏ లాంగ్వేజ్ మాట్లాడుతారో తమరు తెలుసు, పోలీసు మినిస్టరుగారికి తెలుసు. వారి ప్రవర్తనలో మార్పురావాలి. కర్టసీ వీక్స్ జరిపి ప్రజల సహకారం తీసుకోవాలని పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నాను ముఖ్యంగా జంట నగరాలలో డిశంబరు 31, ఎక్స్‌మస్ 25నాడు ఎన్నో యాక్సిడెంట్సు, యిన్సిడెంట్సు జరుగుతాయి. గత సంవత్సరమునుండి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్య తీసుకోవడం వల్ల ఏ యాక్సిడెంట్సు, యిన్సిడెంట్సు జరగకుండా వున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. పోలీసుల యిండ్ల సమస్య వుంది. వారి వెల్ఫేరు స్కీమ్సు వున్నవి. సాక్స్ కుట్టే స్కీము అంబర్‌పేటలో పెట్టారు. వారు సాక్స్ తయారు చేస్తున్నారు. దానివల్ల ఆడవాలికికొంత ఎంప్లాయిమెంటు దొరికింది. ఆ విధంగానే దుస్తులు తయారు చేయడానికి టైలరింగు సెంటరు పెట్టాలని కోరుతున్నాను. సికింద్రాబాద్‌లో జనం అధికంగా వున్నారని సికింద్రాబాదులో (లా అండ్ ఆర్డరు) డి.సి.పి. ని పెట్టారు. అభినందిస్తున్నాను. అక్కడ సబ్‌కంట్రోలు రూమ్‌ను పెట్టాలని కోరుతున్నాను. పోలీసుల వెల్ఫేరు స్కీమ్సులో వారి చిల్డ్రన్‌కు వెల్ఫేరు స్కీమ్సు పెట్టాలి. కానిస్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్ రిటైరు అయిన తరువాత వారి పిల్లలకు వుద్యోగాలు కల్పించాలని కోరుతున్నాను. నా ఏరియాలో రంగారెడ్డి జిల్లా మల్కాజిగిరిని డి.యస్.పి. ఏరియాగా మార్చారు. పోలీసు స్టేషను లేదు. సరైన పోలీసు స్టేషను పెట్టాలని కోరుతున్నాను. పోతే పోలీసు డిపార్టుమెంటులో ఆఫీసరు సూపరింటెండెంటుగా పని చేస్తున్న-రంగారెడ్డి జిల్లాలో-భద్రయ్య అని వుండే అంబర్‌పేటకు పంపించారంటే గత 24-8-82 నాడు, ఆరోజు రాకపోతే అతని భార్య వెళ్ళి నా భర్త యింటికి రాలేదు అంటే వికారాబాద్ పోయినారని

చెప్పారు. 25 తేదీనాడు అక్కడకు వెళ్ళితే రెండురోజుల తరువాత వస్తాడు అన్నారు. ఆఫీసులో వారికి ప్రమోషను వస్తుందని, యాదయ్య మరొకాయన కలసి మోసం చేశారు. మరునాడు చూస్తే అతని శవం కనబడింది. చించోలి పోలీస్‌స్టేషనుకు తీసుకు వెళ్ళారని తెలిసింది. ఆ తరువాత అండర్‌బ్రిడ్జి వద్ద దొరికింది. పోస్ట్‌మార్టం రిపోర్టు కూడ తెలుపలేదు. వారి సతీమణి పోలీసు యినస్పెక్టరు జనరల్ ఆఫ్ పోలీసుకు ఎడిషనల్ కమీషనరుకు, ఎస్.పి. కి రిపోర్టుచేస్తే ఆ జయలక్ష్మిగారికి జవాబు రాలేదు. దానిమీద ఎంతో కుట్ర వుంది. ఆల్వాల్ సెక్షను ఆఫీసరు యాదగిరి మోసంచేసినట్లు వుంది. దానిని విచారణ చేయాలి. దానికి సంబంధించిన వివరాలతో కూడిన కాపీని పోలీసు మినిస్టరు గారికి మీ ద్వారా అందిస్తున్నాను. అన్ని తాలూకాల్లో మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్సు పెట్టారు. వల్లభనగర్‌లో తప్పకుండా మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు పెట్టాలని కోరుతున్నాను. హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలలో అసభ్యకర మైనటువంటి ఫోటోస్ విపరీతంగా వుంటున్నవి. వాటిని చూచినప్పుడు యువకులలో ప్రవర్తన ఎలా వుంటుందో ఆలోచించండి. వాటిని తీసివేయాలని కోరుతున్నాను. అట్లాగే రాత్రి 12 దాటినా క్యాబ్రే డాన్సులు జరుగుతున్నాయి. వాటిని కంట్రోలు చేయడానికి పోలీసులు చర్య తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :- అధక్షా, న్యాయశాఖ పద్దును గత సంవత్సరం నేను ప్రతిపాదించి యీ సభయొక్క ఆమోదం పొందే అదృష్టం లభించింది. అయితే యీ సంవత్సరం యీ పద్దుపై మాట్లాడాలని అనుకోవడం ఒక విద్యుక్తధర్మాన్ని నెరవేర్చాలని అది నెరవేర్చకపోతే బాగుండదనే వుద్దేశముతో జరుగుతున్నది. దానికి జవాబు చెప్పవలసిన ముఖ్యమంత్రిగారు లేనందువల్ల మిత్రులు జగన్నాథం గారిని యిబ్బంది పెట్టినట్లు అవుతుంది అనుకుంటున్నాను. న్యాయ వ్యవస్థను ప్రజానీకానికి సన్నిహితం చేయాలి. అట్టడుగున వున్న వర్గాలకు న్యాయవ్యవస్థ అంటే ఏదో ఆకాశ ములో వున్నది, పెట్టుబడి గలవారికి డబ్బుగలవారికి మాత్రమే వుపయోగపడే వ్యవస్థ అనే అపవ్రదను పోగొట్టాలనే వుద్దేశంతో ఆర్టికల్ 39 (ఎ)ను 42వ అమెండుమెంటు ద్వారా తీసుకురావడం జరిగింది. దాని ఫలితంగా న్యాయవ్యవస్థలో విస్తృతమైనటువంటి మార్పులు తీసుకురావాలనే కార్యక్రమాన్ని చేపట్టాం. మన రాష్ట్రానికి సంబంధించినంత వరకు 50 కోర్టులు కావలసి వుంది, కోర్టులలో వున్న పెండెన్సీని తగ్గించడానికి, పోయిన సంవత్సరం ఒకే సంవత్సరములో 22 కోర్టులు ఏర్పాటు చేసే అదృష్టం కలిగింది. అంతేగాకుండా కడప, చిత్తూరు, గుంటూరు, ఒంగోలు సబ్ మేజిస్ట్రేటు కోర్టులను మున్సిఫ్ మేజిస్ట్రేటు కోర్టులుగా మార్చాము. ఈ సంవత్సరములో 17 కోర్టులు, వచ్చే సంవత్సరములో 15 కోర్టులు ఏర్పాటు చేయాలనుకున్నాము. ఈ సంవత్సరం 17

కోర్టుస ఏర్పాటు చేస్తున్నారు, కాని జూన్ నుండి ప్రారంభించాలి గాని ప్రారంభం జరగలేదు. అయితే ప్రధానంగా న్యాయ వ్యవస్థలో కోర్టు ఫీజు అనేది సివిల్ వాణిజ్యాలకు సంబంధించినంతవరకు హెచ్చుస్థాయిలో వుంది అని ప్రధానన్యాయమూర్తి అయితేనేమి, న్యాయవాదులు అయితేనేమి పదే పదే చెబుతూ వచ్చారు. ఈ కోర్టు ఫీజును సంస్కరించడానికి సిద్ధంగా వున్నామని కార్యక్రమం చేపట్టాము. అటు కేంద్రములో న్యాయశాఖ మంత్రిగారు, పార్లమెంటు కమిటీ కోర్టుఫీజు పూర్తిగా ఎబాలిష్ చేయాలని రిపోర్టు యిచ్చారు. వివిధ రాష్ట్రాలలో వున్న న్యాయశాఖల మంత్రుల సమావేశం ఏర్పాటు చేశారు. దురదృష్టవశాత్తు, మన రాష్ట్రం ఆ సమావేశానికి హాజరై మన అభిప్రాయాలను చెప్పడానికి లేకుండా పోయింది. అంతేగాకుండా కోర్టుఫీజు రిఫార్మ్స్ గురించి ఒక యాక్టు తయారుచేస్తే అది కేబినెట్ ఆమోదం పొందింది. ఆ యాక్టు అమలు జరపడానికి పోయిన బడ్జెటు సమావేశములో జాయింటు సెలక్టు కమిటీని వేసి అమలులోకి తీసుకు రావాలని వుద్దేశించబడింది. యాక్టు తయారు అయింది, ఏ కారణంచేతనో అమలు జరగలేదు. ఆరునెలల నుండి ప్రక్కకు పెట్టారు. ఓపెన్ యూనివర్సిటి యాక్టును అనుకోకుండా పాసు చేశారు. కోర్టుఫీజు యాక్టు తయారుచేసి సిద్ధంగా వున్నప్పుడు ఆ యాక్టును వెంటనే అమలుజరుపుతే బాగుంటుంది, వీలైతే యీ సెషనులోనే ఏర్పాటుచేస్తే బాగుంటుంది. పోతే లీగల్ ఏడ్ టు ది పూర్ అనేదానిని విస్తృతంగా చేపట్టాము. పోయిన సంవత్సరం ప్రతి జిల్లాలో న్యాయమూర్తులు, హైకోర్టు న్యాయమూర్తులు, ప్రతి జిల్లా కేంద్రములో లీగల్ ఏడ్ క్యాంప్స్ రన్ చేశారు. చాలా దిగ్విజయంగా జరిగాయి. సామాన్య ప్రజానీకములో చైతన్యం వచ్చింది. న్యాయ వ్యవస్థకు సంబంధించిన హైకోర్టు న్యాయమూర్తులు దిగివచ్చి మన కష్టసుఖాలను విని, వివాదాలను ఎక్కడికక్కడే సెటిల్ చేసిపోతున్నారనేది ప్రజలలో వచ్చింది. దానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగారు భగవతీగారు వచ్చి యినాగురేట్ చేశారు. 1980 డిశంబరులో, యిక్కడ చాలా బాగా అమలుజరుపుతున్నారనే పేరు ప్రఖ్యాతులు వచ్చాయి. ఆ లీగల్ ఏడ్ కార్యక్రమాన్ని కట్టుదిట్టం చేయాలనే వుద్దేశముతో లీగల్ ఎడ్ టు ది పూర్ యాక్టు తయారుచేసి కేబినేటు ఆమోదం పొంది అది అమలు జరపడానికి సర్వసిద్ధంగా వుంది. దురదృష్టవశాత్తు యీ ఆరు మాసాల్లో ఆ ఆ చట్టానికి గ్రహణం పట్టి దూరం పెట్టడం జరిగింది.

అది కూడా వీలైతే ఈ సెషనులోనే పాస్ చేయడానికి ఎలాంటి అడ్డంకి ఉండరాదు. మునిసిఫ్ కోర్టులో పెక్యూనియర్ జూరిస్‌డిక్షను ఉంది ఇదివరకు ధరలు చాలా తక్కువ స్థాయిలో ఉన్నప్పుడు వారికి 10,15 వేలకు ఒక పెక్యూనియర్ జూరిస్‌డిక్షను పెట్టాము. అది 25 వేలవరకు పెంచాలి. జడ్జిలకు ఎప్పిలేట్ జూరిస్‌డిక్షను 30వేలకు పెంచమనికేబినెట్ ఆమోదించింది. పెక్యూనియర్ జూరిస్‌డిక్షను పెంచడాన్ని

ఇట్టి చాలావరకు అన్ని వివాదాలు తాలూకా స్థాయిలో. జిల్లా స్థాయిలో పరిష్కారం కావడానికి వీలుంటుంది. అంతేగాకుండా వివాహాలకు మాట్రిమోనియల్ జూరిస్‌డిక్షనుకూడా కూడా మునిసిఫ్ మేజిస్ట్రేట్సుకు ఇచ్చివేస్తే చాలావరకు ఆ కేసులు మునిసిఫ్ కోర్టులలో పరిష్కారం అవుతాయనే ఉద్దేశంతో అటువంటి యాక్టు ఒకటి ఏర్పాటు అయింది. అది కూడా క్యాబినెట్ ఆమోదం పొందింది. అది కూడా అమలుచేయడం చాలా అవసరం. బార్‌కు సంబంధించినంతవరకు లాయర్సు వెల్ఫేరు ఫండు యాక్టు అనేది పాస్ చేసాము. బిల్లు కూడా తయారుగా ఉంది. అది అమలు చేయడం అవసరం. వెనుకబడిన తరగతుల నుంచి షెడ్యూల్డు కాస్టుల నుంచి షెడ్యూల్డు ట్రయిబ్సు నుంచి ఎవరైనా న్యాయవాదిగా ఎన్‌రోలు అయితే 3,4 సంవత్సరాలవరకు వారికి స్టయిఫండు ఇచ్చి తర్ఫీదు ఇచ్చి వారిని సుశిక్షితులైన న్యాయవాదులుగాచేసి న్యాయవ్యవస్థలో ఉపయోగించుకోవాలనే స్కీము ఒకటి తయారు చేసాము. అది కూడా అమలు జరగడం లేదు. ఎంత ఆవేదనతో పోయిన సంవత్సరం చేయాలని అనుకున్నామో అంత ఆవేదనను పోగొట్టుకొని స్టాండు స్టిల్‌కు వచ్చాయి. అది స్టాండ్ స్టిల్‌కు రాకుండా దానికి జాగృతి కలిగించే పద్ధతి ఆలోచన చేయాలని మనవిచేస్తున్నాను. శ్రీ శివశంకర్‌గారు సెంట్రల్ గవర్నమెంటులో న్యాయశాఖామాత్యులుగా ఉన్నప్పుడు, తరువాత నేను ఇక్కడన్యాయశాఖ మంత్రిగా ఉన్నప్పుడు సుప్రీంకోర్టు బెంచి హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలనే కార్యక్రమం చాలా చురుకుగా చేబట్టాము. అప్పుడున్నటువంటి ముఖ్యమంత్రిగారు చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాకు, గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు వ్రాయడం జరిగింది. దానికి ఏ స్థలం బాగుంటుంది. భవనాలు ఎలాగుండాలనే కార్యక్రమాన్నికూడా తీసుకున్నాము. మొన్న, నిన్న జరిగిన సౌత్‌జోన్ స్టేట్సు కాన్ఫరెన్సులో సుప్రీంకోర్టు బెంచిని సౌత్‌లో ఏర్పాటు చేయాలని, ప్రిఫరబ్లీ హైదరాబాద్‌లో పెట్టాలని అన్నాము. అది చాలా కాలం నుంచి ఉంది. దానిని గురించి మన లా డిపార్టుమెంటు, మన రాష్ట్రప్రభుత్వం జాగ్రత్త తీసుకోవాలి. హైకోర్టు జడ్జిల స్ట్రెంగ్తు 26 కు పెంచుతామని ఇదే శాసనసభలో నేను ప్రతి పక్షాలకు హామీ ఇచ్చాను. 26కు పెంచాము. పెంచామని మేము కేంద్ర ప్రభుత్వానికి కూడా వ్రాసాము. అయితే అది కూడా నిలబడి పోయింది. కానిస్టిట్యూషనల్ అప్పాయింటుమెంటు-చీఫ్ జస్టిస్ అప్పాయింటుమెంటు, యాక్టింగు చీఫ్ జస్టిస్ అనేమాట లేకుండా పర్మనెంటు చీఫ్ జస్టిస్‌ను ఏర్పాటు చేయడానికి అవన్నీ కేంద్రంలో చూస్తారు. చేస్తారు అనుకుంటే లాభం లేదు. మన డిపార్టుమెంటునుంచి మన రాష్ట్రం తరపున పోయి కూర్చొని పరిష్కారం చేసుకొని రావలసిన అగత్యం ఉంది. అది జరగకపోవడంవల్ల ఒక నిరాశ, నిస్పృహ మొత్తం జుడీషియరీకి ఉందని మనవిచేస్తున్నాను.

**It is again creeping back. This should be avoided.**

లా ఎడ్యుకేషనుకు సంబంధించి ఇప్పుడు చాలా డిమాండు పెరిగింది. ఈ సంవత్సరం ఈవినింగ్ కళాశాలకు 300 సీట్లు ఉంటే 7 వేల చిల్లర అప్లికేషన్లు వచ్చాయి. వారికి ఎంట్రెన్సు టెస్టు పెడుతున్నారు.

**Every citizen is expectead to know Law and ignorance of Law is no excuse.**

ఆ చట్టం తెలియదని ఆరేట అది అపరాధం కాకుండా బోదు. అందుచేత లా ఎడ్యుకేషను అడిగిన వారందరికీ ఇచ్చే పరిస్థితులలో మనం ఉండాలి. నేను న్యాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు లా ఎడ్యుకేషను జనరల్ ఎడ్యుకేషను నుంచి సెపరేటుచేసి లా డిపార్టుమెంటు క్రింద పెట్టాలని చెప్పాను. టెక్నికల్ ఎడ్యుకేషనుకువిధంగా సెపరేటు డిపార్టుమెంటు ఉందో అలాగే లా ఎడ్యుకేషనుకు సెపరేటు డిపార్టుమెంటు ఉండవలసిన అవసరం ఉంది. ప్రతి జిల్లా కేంద్రంలో ఒక కళాశాల ఉండవలసిన అవసరం ఉంది. సిటీలో 4,5 ఈవినింగు కళాశాలలు ఉండాలి. మేము ప్రతివారం లా గ్రాడ్యుయేట్ కావాలనే ఆదుర్దాతో 7వేల అప్లికేషన్లు వచ్చాయి. మనం లా ఎడ్యుకేషను ఇవ్వడం పెద్ద కష్టం కాదు. ఎవరైనా లా ఎడ్యుకేషను రన్ చేయవచ్చును. లా ఎడ్యుకేషనును ప్రొవైడ్ చేసే ఆలోచన కాని ప్లాను కాని మనకు లేకుండా పోవడం దురదృష్టకరం. దాని విషయంలో వెంటనే తగిన శ్రద్ధ తీసుకోవాలని మనవిచేస్తున్నాను. భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు చేసుకున్నాము. మన కార్యక్రమాలన్నీ మాతృభాషలో జరపాలని అనుకున్నాము. నేను న్యాయశాఖ మంత్రిగా ఉన్నప్పుడు కనీసం మెజిస్టీరియల్ కోర్టులలో క్రిమినల్ ప్రొసీడింగ్సు తీర్పులు, సాక్ష్యాలు అన్నీ తెలుగులో జరపాలని అనుకున్నాము. కొత్తదాసు అనేవాడిని మనం నేషనల్ సెక్యూరిటీ యాక్టు క్రింద పట్టుకుంటే అతనికి తెలుగులో గ్రౌండ్సు సప్లయి చేయలేదనే కారణంచేత హైకోర్టు సుప్రీం కోర్టు తీర్పుననుసరించి అతనిని విడుదల చేసారు. మన మునిసిఫ్ మెజిస్టీరియల్ కోర్టులలో క్రిమినల్ ప్రొసీడింగ్సు అంతా ఇంగ్లీషులో వ్రాసుకొంటూ ఉంటాడు, తీర్పు కూడా ఇంగ్లీషులో ఇస్తూ ఉంటాడు. అక్కడున్నటువంటి ముద్దాయికి అదేమీ తెలియదు. కనీసం క్రిమినల్ ప్రొసీడింగ్సు అయినా కాని క్రిమినల్ కేసులు అయినా కాని తెలుగులో చెప్పవలసిన అగత్యం ఉందని జి.ఓ. కూడా ఇష్యూ చేసాము. హైకోర్టువారు దీనిని ఒప్పుకున్నారు. అయితే అది అమలు జరగడానికి చట్టాలు, యాక్టులు తెలుగులో తర్జుమా చేయాలి. మనకు ట్రాన్స్‌లేషను డిపార్టుమెంటు కూడా ఉంది. అది చాలా కాలంనుంచి పని చేస్తున్నది. వారు 50 యాక్టులను తర్జుమా చేసారు. కాని అచ్చుకాలేదు. ఎందుకు అచ్చుకాలేదో, ఎందుకు ఇంతవరకు జాప్యం జరిగిందో తెలియడం లేదు. వాటినన్నింటినీ అచ్చువేసి ప్రతి కోర్టుకు సప్లయి

చేయవలసిన అగత్యం ఉంది. శ్రీ సి. నారాయణ రెడ్డిగారిని ఏరి, కోరి, ఆయనను ఆయనను బ్రతిమాలి లాంగ్వేజి కమీషనకు చైర్మన్‌గా తీసుకొని వచ్చాము. అయన ఎంతో ఉత్సాహంగా పని చేస్తున్నారు. మొదట ఉత్సాహం ఇవ్వడానికి క్రిమినల్ ప్రొసీడింగు తెలుగులో జరిగేట్లు నేను హామీఇస్తానని అన్నాను. ఇంగ్లీషువారు పరిపాలన చేసేప్పుడు 1890 సంవత్సరంలో జుడీషియర్‌లో తెలుగులో చాలా చక్కని తీర్పులు ఇచ్చారు. శ్రీకాకుళం జిల్లాలో ఇప్పటికి ఉన్నాయి. చాలా చక్కని భాషలో ఇచ్చారు. ఇంగ్లీషువారు పరిపాలన చేసేప్పుడు మన మునిసిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో వ్యవహారాలన్ని తెలుగులో నడిచాయి. తెలుగులో తీర్పులు వచ్చాయి. మనకు స్వాతంత్ర్యం వచ్చి ఇన్నాళ్ళు అయినా దురదృష్టవశాత్తు మనం తీర్పులు ఇంగ్లీషులో వ్రాస్తున్నాము. క్రిమినల్ ప్రొసీడింగ్సు ఇంగ్లీషులో జరుగు తున్నాయి. శ్రీ సి. నారాయణ రెడ్డిగారికి నేను ఒక విషయం చెప్పాను. 6 మాసాల లోపల మెజిస్ట్రేట్ కోర్టులో, మునిసిఫ్ కోర్టులో క్రిమినల్ కేసులు అయినా కాని తెలుగులో జరిగేట్లు, చూస్తానని అన్నారు. యాక్టు అనువదించి ఇస్తామని అన్నారు. మాకు తెలుగు టైపురైటర్సు కావాలని అంటే 150 తయారుచేయడం జరిగింది. టైపురైటర్సు ఇచ్చారు కాని టైపిస్టులు మాత్రం లేరు. తెలుగు టైపిస్టులను తయారుచేయవలసిన అగత్యం ఉంది. ఇప్పటికైనా మించి పోయింది లేదు. క్రిమినల్ ప్రొసీడింగ్సు తెలుగులో జరిగేట్లు కార్యక్రమాన్ని వెంటనే చేబట్టాలని కోరుకూ తమరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. శ్రీరామమూర్తి (ఆముదాలవలస) :- అధ్యక్షా, పోలీసు డిమాండుపై మన మంత్రి జగన్నాధరావుగారు ఎక్కువ క్రిటిసిజమ్‌కి గురి అవవలసి వస్తుంది. యదార్థముగా చెప్పాలిఅంటే ఆయనకి పెర్సనల్ ఇంటరెస్టు ఉండదు. ఇది కామన్ పీపుల్‌యొక్క కష్టసుఖాలు అదుకునేటటువంటి డిపార్టుమెంటు. బయటికి మీరు వెళ్ళితే విపరీతమైన బూట్ల చప్పుడు శాల్యూటులు ఉంటాయి. కాని ప్రతివారి హృదయంలో ఈ డిపార్టుమెంటు మీద ఉన్న అసూయ అంతా ప్రభుత్వంపై పడుతూ ఉంటుంది. దీనిని రెక్టిపై చేయాలని మనవి చేస్తున్నాను. డిపార్టుమెంటులో పాపులేషన్ బేసిస్‌లో కాన్‌స్టేబుల్సు గాని, హెడ్ కానిస్టేబుల్సుగాని పోలీసు స్టేషనులుగాని లేవు. గత రెండు సంవత్సరాలలోను క్రయిము బాగా ఇన్‌క్రీజు అయింది. అందే పంచాయతీ సమితి ఎలక్షన్సువల్ల ఇన్‌క్రీజు అయిందని అంటున్నారు. అది కొంత కారణం కావచ్చు. కాని సిటీలలోగాని రూరల్ ఏరియాలలోగాని ఎఫ్.ఐ.ఆర్. రిజిష్టరు చేయని కొన్ని కేసులు కూడా పిటిషన్ ఎంక్వయిరీ అని కాన్‌స్టేబుల్ హెడ్ కాన్‌స్టేబులు లెవెలులో కొన్ని అవుతూ ఉంటాయి. క్రయమును కంట్రోలు చేయాలి అంటే క్రిందఉన్న స్టాఫ్‌ను ఇన్‌క్రీజు చేయాలి. మీరు డి.ఐ.జి.లను ఎడిషనల్ డి.ఐ.జి.లను ఇన్‌క్రీజు చేశారు.

కాన్‌స్టేబుల్సు షార్టేజి ఉన్నది. మీరు శివరామపల్లిలోను మవుంటు ఆబూలోను ట్రయినింగ్ ఇచ్చి ఆఫీసర్లు వచ్చిన తరువాత వారిని మీరు నిజాము షుగరు ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టరుగానో కొలతలు తూనికలు మేనేజింగు డైరెక్టరుగానో వేస్తారు. అది సరి అయినటువంటిదికాదు. కరప్షన్ కంట్రోలు చేయాలంటే పోలీసువారి స్థితిగతులను కూడా మెరుగు చేయాలి. ఒక కాన్‌స్టేబులు ఒకలారీ డ్రయివరునో రిక్షా డ్రయివరునో ఆపుచేసి ఒక అర్థరూపాయి అడుక్కుంటున్నాడు అంటే మనం ఆయనకు ఇచ్చిన జీతం ఈ ధరలు పెరగడంవల్ల సరిపోవక అతనికి అటువంటి కర్మ పడుతున్నది. ఇక ఎక్కడా పనికిరాని కరప్టు పోలీసులను తీసుకువచ్చి ఏంటి కరప్షన్ డిపార్టుమెంటులో వేస్తున్నారు. మంచివాడు ఎవరైనా ఉన్నాడు అంటే అతను హెడ్ క్వార్టర్సులో ఉండాలి మాకుకావాలి అంటున్నారు. ఇక ఏంటి కరప్షన్ డిపార్టుమెంటు ఎట్లా పని చేస్తుంది ? అందుచేత ఈ డిపార్టుమెంటుని సెపరేట్ చేయండి. గ్రాడ్యుయేట్సును. డైరెక్టుగా రిక్రుట్ చేయండి.

శ్రీ సి. జగన్నాధరావు :- యాంటి కరప్షను పోలీసు డిపార్టుమెంటులో భాగము కాదు.

శ్రీ పి. శ్రీరామమూర్తి : కాని వారిని ఇందులో వేస్తున్నారు. వారు ఇందులోనికి వస్తున్నారు. అక్కడ పనికిరాని వారుఇక్కడకు వస్తున్నారు. మా పాలకొండలో రామారావు అనే పి. డబ్ల్యుడి సూపర్‌వైజరు వర్కుచేయకుండానే 400 బస్తాలుసిమెంటు డ్రాచేసి వర్కు కంప్లీటు అయిపోయిందని 80వేల రూపాయలకు ఎస్టిమేటుచేసి తీసుకున్నాడు. నేను ఎడిషనల్ ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసుకి లెటరు వ్రాశాను. విజయవాడనుంచి ఒక ఆఫీసరు వచ్చి శాసనసభ్యుడు స్టేట్‌మెంటు ఇచ్చాడు అని చెప్పి ఆక్కడ నుంచి ఓక 6వేల రూపాయలు పట్టుకొని వెళ్ళిపోయాడు. ఎడిషనల్ ఐ.జి. దగ్గర నుంచి నాకు లెటరు మాత్రం వచ్చింది చర్య తీసుకుంటాము అని. ఏమి తీసుకుంటారో ఏమో. రేపు ఎలక్షన్సు వస్తే నేను మరల ఎన్నిక అవుతానో లేదో. మనం ప్రాక్టికల్‌గా ప్రజలకు ఏమి చేస్తున్నాము అని చూడాలి. జగన్నాధరావుగారు, అంటే నాకు చాలా గౌరవం. వారి హానెస్టి, ఇంటిగ్రిటీ నాకు తెలుసు. ఇదివరకు డిప్యూటీ స్పీకరుగా ఉన్నప్పుడు కూడా వారు చాలా హుందాగా నడిపారు. కామన్ పీపులుకి మనం ఏమి చేస్తున్నాము అనేది చూసి కరప్షన్ లేకుండా చేయాలి. రక్తం కారుతూ దెబ్బలు తిని ఆస్తులు పోగొట్టుకున్నవారు పోలీసు స్టేషనుకి వస్తారు. రిపోర్టు ఇస్తే [illegible] రక్షణ కలుగుతుందని ఈ ప్రభుత్వం నిర్ణయించిన పోలీసు సిబ్బంది నుండి. కాని వారు అతని జేబులో ఏమి ఉంది అని అడిగి గుంజుకోవడం ఎంత సిగ్గుచేటో చూడండి. దానిని రెక్టిపై చేయాలి. దానిని రేమోడలైజు చేయాలి. సెంట్రల్ గవర్న

మెంటు ఒక కమిషన్ వేసింది మరి ఆ రిపోర్టు ఏమయింది. ఆ రిపోర్టులో ఉన్న మంచిని తీసుకుని అది మన ప్రజలకు అందించాలని పోలీసు డిపార్టుమెంటు క్రిఫెష్ వారిని తీసుకోవాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

ఎన్. విజయరామరాజు (నగర్) : అధ్యక్షా, మనరాష్ట్రంలో శాంతి భద్రతలు పరిరక్షించడంలో పోలీసు శాఖ ఒక గణనీయమైనటువంటి పాత్ర నిర్వహిస్తుంది అనే చెప్పడంలో ఎటువంటి సందేహము లేదు. అయితే ఈ పోలీసులు కూడా మన మనుషులనుండి వచ్చే వారే. వారిని విమర్శించే ముందు వాళ్ళ గురించి కూడా మనం తెలుసుకోవాలి. సాధారణంగా ఈ పోలీసులు దరిద్ర్యరేఖ క్రిందనుంచి వచ్చే ఫామిలీస్‌కి చెందేవారు ఉంటారు. 90 శాతమువరకు వారి కుటుంబ సంక్షేమం కొరకు వారి కుటుంబ పరిస్థితి దృష్ట్యావారు చాల ఆందోళనగా ఉంటారు. వారికి తక్కువ జీతాలు ఇచ్చి రౌండు క్లాకు పనిచేయిస్తున్నాం. మనం వారిలో ఉండే నైరాశ్యం నిర్లిప్తత తగ్గించాలి అంటే వారి జీవన పరిస్థితి మెరుగు పరచాలి. ఒక ప్రముఖ కవి ఒకగేయము వ్రాస్తూ పోలీసు కూడా మాలాంటివాడివే, సామాన్యజనం పట్ల నీకు కూడా సానుభూతి ఉంది కాని నీ పై అధికారుల చేతిలో నీవు కీలుబొమ్మవు కాబట్టి అట్లా వ్యవహరిస్తున్నావు అని స్పష్టంగా వ్రాయడం జరిగింది. సాధారణంగా పోలీసువారికి కావలసినప్పుడు శలవు మంజూరుచేయరు. వారికి ఉండడానికి ఇట్లు ఉండదు. వారి ఫామిలీసు దుర్భర పరిస్థితిలో ఉన్న విషయం వారికి గుర్తు వస్తూ ఉంటుంది. దరిద్ర్యంలో మునిగి ఉండడంవల్ల వారికి కలిగే మెంటల్ టార్చర్ మనిషిలో ఉండే రాక్షస స్వభావాన్ని బయట పెట్టి వారు అట్లా ప్రవర్తిస్తూ ఉంటారు. అది సెట్‌రైటు చేయాలి అంటే వారి జీవన పరిస్థితి మెరుగుపరచాలి. జనాభా చాల గణనీయంగా పెరిగింది. జనాభాకు తగ్గట్టుగా పోలీసు శాఖలేదు. హైదరాబాదులోను, విజయవాడలోను విశాఖపట్టణంలోను ఇటువంటి నగరాలలోనే పోలీసు స్టేషనులు పెంచుతారు గాని మామూలు ప్రాంతాలలో చిన్నచిన్న గ్రామాలలో లేవు. మా ప్రాంతంలో 20 మైళ్ళకు ఒకటి ఉన్న చిన్న స్టేషనులు ఉన్నాయి. ఈ పోలీసు సరిఅయిన టైములో రాకపోవడంవల్ల దౌర్జన్యాలు, లూటీలు, దహనకాండలు విపరీతంగా జరుగుతూ ఉంటాయి. వీటిని అరికట్టాలి అంటే గ్రామీణ ప్రాంతాలలో కొన్ని పోలీసు స్టేషనుల సంఖ్య పెంచవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. పోలీసులకు జీతాలతోబాటు ఒకపూట భోజనం వారికి పెట్టడం మంచిది. కనీసం మధ్యాహ్న భోజనమైన వారికి పెట్టడం మంచిది. నేను ఏక్స్‌సర్వీస్ మెన్ సి. ఆర్మీలో రెండు పూటలో వారికి భోజనం పెడతారు. వారు ఉదయం 8 గంటలకు డ్యూటీకి వెళ్ళి మళ్ళీ వారు ఇంటికి భోజనానికి వెళ్ళడం రావడం కొంత ఇబ్బంది. ప్రభుత్వం వారుపడే ఇబ్బందులు తీర్చండి. వారు సక్రమంగా పనిచేయకపోతే షూట్ చేయండి. వారి

ఉద్యోగాలు సక్రమంగా నిర్వహించడానికి కావలసిన తగినంత సౌకర్యాలు సమకూర్చి తరువాత వారిని విమర్శించడం మంచిదని నేను అనుకుంటున్నాను. వాళ్ళ ఉద్యోగాలను సక్రమంగా నిర్వర్తించడానికి కావలసిన అన్ని హంగులు సమకూర్చాలని కోరుతున్నాను అప్పుడు వాళ్ళను విమర్శించడం మంచిదని మనవి చేస్తున్నాను.

5-30 p.m.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి (ముషీరాబాద్) : అధ్యక్షా, పోలీసు డిపార్టుమెంటు పైన హోంమినిష్టరుగారు చక్కగా ఒక చరిత్రలాగా దాన్ని ప్రింటు చేసి అందచేశారు. చాలా సంతోషం. వాస్తవాలను మాత్రము ప్రతిపాదించేలా వ్రాయలేదు, ఎందుకంటే అధికారంలో వున్నారు కాబట్టి, వాళ్ళవాళ్ళనే నిందించుకోలేరు కదా. మనం నిష్పక్షపాతంగా ఈ శాసన సభలో చర్చించి, ప్రజలకు పోలీసుల వల్ల వస్తున్న దుర్మార్గాన్ని వదగొట్టి చేసి, ప్రజలకు న్యాయము చేయవలసిన చర్య తీసుకోవాలె. సిటీలో అక్కడక్కడ మేము మీకు స్నేహితులము. అనిచెప్పి క్రింద కమీషనర్ అని వ్రాయటకీసట్టు మనమీ మధ్య చూస్తున్నాము. ఎవరికి మీరు స్నేహితులు? ఎవరిని ఉద్దేశించి మీరు నినాదము వ్రాశారు? మీరు సారా దుకాణములకు స్నేహితులా? గుడుంబా షాపులకు లేదా అధికార పార్టీ వారికి స్నేహితులా? ఇది మాత్రము మాకు విచిత్రంగా కనబడుతున్నది.

శ్రీ సి. జగన్నాథరావు : ట్రాఫిక్ పోలీసుకు సంబంధించినంతవరకు అది వ్రాయడం జరిగింది. వారంతా...

శ్రీ ఎస్. నరసింహారెడ్డి : అక్కడ వ్రాయబడి వున్నది చెబుతున్నాను. యధారాజా తథా ప్రజా అన్నట్లుగా, యధా మంత్రివర్గము, తధా పోలీసువర్గమని మనము చెప్పుకోవాలి. ఇక్కడ మంత్రివర్గము చక్కగా నడుస్తే, అక్కడ పోలీసు వాళ్ళకు భయం వుంటుంది. లేకపోతే ఇష్టము వచ్చినట్లు నడిచి, ప్రజల హక్కులను కాలరాసే పరిస్థితి వుంది. పై నుంచి క్రిందివరకు నీతి నిజాయితీగా పరిపాలన సాగనంతకాలమూ, పోలీసు డిపార్టుమెంట్ చక్కబడదు. సిటీలో గల్లి గల్లికి బీరు, గుడుంబా షాపులు, లైసెన్సులు వున్నవి. లేనివి కూడా వున్నాయి. రౌడీయిజం పెరుగుతున్నది. దీనిని గురించి ప్రతిశాసన సభలో చెబుతూ వస్తున్నాము. లైసెన్సులులేని దుకాణాలు మూతబడడం లేదు. ఒక ఫలాన పోలీసు స్టేషన్‌కు ఎస్.ఐ.ని బదిలీ చేయాలంటే రు. 30-40 వేలనుండి వేలముంది. యింకోక పోలీస్‌స్టేషన్ అయితే 20-25వేలు ఈ విధంగా వేలంపాటలు జరుగుతున్నది. రు.30వేలు ఇచ్చి ఒక ఎ.స్ఐ. ఒక పోలీస్‌స్టేషన్‌కు వచ్చాడంటే, ఆ డబ్బు ఎస్ ఐకి తిరిగి ఎట్లా వస్తుంది? లైసెన్సులులేని గుడుంబా షాపులు, వాటిచుట్టూ దుకాణాలు, వ్యభిచార వృత్తులను ఎంకరేజి చేయటడం ఈవిధంగా నాగరికులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. హోం మినిష్టర్‌గారు చాలామెత్తని

మనిషి. పోలీసు డిపార్టుమెంటుకు ఇటువంటి మంత్రి వుంటే వాళ్ళను కంట్రోల్ చేయ లేరు.

అబిడ్స్‌లోని ట్రాఫిక్ అందరికి తెలుసు. రాత్రి సెకండ్ షో నుండి వచ్చే వారిని పట్టుకొని కొట్టడం జరుగుచున్నది. పోలీసు వాళ్ళకు బ్రాందీ షాపుల వాళ్ళకు లాలోచి వుండడంచేత, షాపులు రాత్రి 12-1 గంట వరకు తెరువబడి వుంటున్నాయి. మూయడం లేదు.

సిటీ రౌడీయిజాన్ని కంట్రోల్ చేయడం కోసము టాస్క్ ఫోర్స్ పోలీసును పెట్టారు. సంతోషము. అందులో వున్న హయ్యర్ ఆఫీసరు, సుబ్బరాయుడు చాలా హానెస్ట్ ఆఫీసరు. కాని క్రింద వున్న ఎస్. ఐ. ఇతర స్టాపు కూడా మామూలు మామూళ్ళు కాకుండా, డబల్ మామూళ్ళు వసూలు చేస్తున్నారు. నేనీ విషయం గూర్చి సుబ్బరాయుడు గారికి, మూర్తి గారికి చెప్పి, దీనిని సెట్‌రైట్ చేయాలని చెప్పాను. టాస్క్‌ఫోర్స్‌లో రాజయ్య అనే ఎస్. ఐ. వున్నారు. అయన డైరెక్ట్‌గా కమిషనర్, ఆఫీసర్లను ఓపెన్‌గా తిట్టేస్తాడు. ఆయనకు యిష్టము వచ్చిన రౌడీలను ఎంకరేజ్ చేస్తాడు. యిష్టములేని వాళ్ళను తీసుకొనివచ్చి, సరిగ్గా మొన్న ఆఫీసర్లముందే చిత్ర హింసలుపెట్టి, యమబాధలు పెట్టారు. యాదవ్ అనే ఒక గ్రాడ్యుయేట్ ఐ. పి. ఎస్. కు సెలెక్ట్ అయి, ఎ. సి. పి. పోస్టు వస్తే, రెజెక్ట్ చేశాడు. అతను బేగంబజారులో ఒకరోజున తన యింటిముందు కూర్చుంటే టాస్క్‌ఫోర్స్ పోలీసు వచ్చి అతనిని తీసు కొనిపోయి, పోలీసు స్టేషన్‌లో బాగా దెబ్బలు కొట్టారు. ఎ. సి. పి: మూర్తిగారు వచ్చి చెప్పిన తరువాత అప్పుడు విడుదల చేశారు.నేను కమిషనర్‌కుచెప్పాను. యింకా చర్య తీసుకోలేదు. రాత్రిపూట స్త్రీలు బయటకు పోయే పరిస్థితి లేదు. జీవన్ కుమార్ అనే అతను యు. డి. క్లార్క్‌గా కమిషనర్ ఆఫీసులో పని చేస్తారు. 84 వేలుదొంగతనంగా వేరేవాళ్ళకు ఇస్తూ వుంటే, ఇతను పోలీసుకు పట్టిస్తే, సి. ఐ నరశింహారెడ్డి, సంతో షనగర్ అతను ఇతన్ని పోలీసు స్టేషన్‌కు తీసుకొనిపోయి, కళ్లలో కారంపొడిపోసి, చాలా దెబ్బలుకొట్టి, చిత్రహింసలు చేశారు. ఎందుకంటే, సాలార్ అనే పి. సి; అతను ఒకరోజు కూడా పి. సి; గా సిటీ పోలీసులో పని చేయలేదు. అతని పేరుమీద 84 వేలు డబ్బుఇస్తూ వుంటే ఇతను పట్టిచ్చినందుకు చిత్రహింసలు పెట్టారు. అయినా ఆ ఆఫీసరుపైన ఏమి చర్య ఇంతవరకు తీసుకోలేదు. నిజాయితీగా వుండే ఆఫీసర్లుంటే ఏ విధంగా పని చేస్తారు మీ డిపార్టుమెంటులో ? నేతాజీ యూత్ ఎసోసియేషన్ వారు ఈ మధ్య నల్లకుంటలో గణేష్ ఉత్సవాలు జరుపుతూ వుంటే అక్కడ కాంగ్రెసు నాయకులైన నరశింహం అనే లీడరు కొంతమంది యువకులను తీసుకొనివచ్చి, యూత్ ఎసో సియేషన్ వాండ్లను దెబ్బలు కొట్టడం, ఇద్దరిని రూములో పెట్టి బంధించడం, ఒకరిని

కొడితే పండ్లు విరిగిపోవడం, నిన్న రాత్రి వాళ్ల టెంట్ మొత్తము తగులబెట్టడం జరిగింది. స్థానిక పోలీసులకు చెప్పినా చర్య తీసుకోలేదు. మూడు రోజుల క్రింపట జరిగిన ఈ సంఘటన నిజంగా అపుడే చర్య తీసుకొనివుంటే, ఆ టెంట్ తగులబడి వుండేది కాదు. పోలీసుల నిర్లక్ష్యము వల్ల, అక్కడ దబ్బులాలోచితో, అధికారుల ఇన్‌ఫ్లుఎన్స్ అక్కడ ఏ విధంగాజరిగిందో మాత్రము నాకుతెలియదు కాని నిన్న దహన కాండ జరిగింది. బస్తీలో మల్లేసు, హనుమంతు, శంకర్ ఈ ముగ్గురు 50 మందిని తీసుకొనిపోయి, దౌర్జన్యం చేయడం జరిగింది

మహబూబ్‌నగర్ జిల్లా, వెల్లాల గ్రామంలో ఒక ఎస్. ఐ. జయకుమార్ బి. నారాయణ అనే ఒక టీచరుకు కల్వకుర్తి, తాలూకా, తమ్మెనపల్లిలో 4-7-82న చేతులకు బేడీలువేసినాడు. ఇది అసెంబ్లీలో చర్చకు కూడా వచ్చింది. అతను చేసిన నేరము ఏమీ పెద్దది కూడా కాదు.

ఏదో చిన్న తగాదా అయితే ఒక టీచరును బేడీలు వేసి బజారువెంట తీసుకొని వెళ్ళిఅవమానించడం ఎప్పుడైనా జరిగిందా? అతను ప్రమాదకరమైన వ్యక్తి అని చేతులకు బేడీలు వేసాము అన్నారు. అక్కడ సబ్ ఇనిస్పెక్టరు మీద మాత్రము ఏమీ యాక్షన్ తీసుకోలేదు. ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వం లా అండ్ ఆర్డర్‌ను కంట్రోలు చేయగలగుతుందా? తరువాత ఒక జిల్లాలో ఒక డి. ఎం. అండ్ హెచ్. ఓ 20 లక్షల రూపాయలు తింటే ఆయనమీద కంప్లెయింట్ చేస్తే ఏమీ జరగలేదు. పోలీసులకు చెప్పినా, వైద్యశాఖామంత్రి మదన్‌మోహన్‌గారికి చెప్పినా వారు మాజిల్లాకు సంబంధించిన వారు అయినా ఏమీ ప్రయోజనం లేకిపోయింది.

శ్రీ సి. జగన్నాధరావు: గౌరవసభ్యులు చెప్పిన విషయం నాకు తెలయదు. ఎప్పుడూ వారు ఉపన్యాసము చేసేటపుడు యీ విషయం చెప్పలేదు. నేను యిపుడే మొదటిసారి వినే భాగ్యం కలగింది.

చైర్‌మెన్: ఆఫీసరు తిన్నది 20 లక్షల రూపాయలా, 20 వేల రూపాయలా?

శ్రీ నరసింహారెడ్డి: 20 లక్షల రూపాయలు, 20వేల రూపాయలు మాత్రం కాదు. అందువల్ల యిపుడు అయినా మంత్రిగారు ఆయన మీద యాక్షన్ తీసుకోవాలి, ప్రజలకు మేలుకలుగుతుంది. తరువాత యిపుడు బస్సులో దోపిడీలు చాలా జరుగుతున్నాయి. బస్సులు ఆపి ప్రయాణం చేసి వారిని దోచుకుంటున్నారు. అంతేకాకుండా నా కానిస్టిట్యుయెన్సీలో ఉన్న బాకారంలో ఒకని ఇంటిపైన దుండగులు ధాడిచేసారు. ఆ సమయంలో ఎవరు అయితే దుండగులకు ఎదురు తిరిగినారో వారిని పోలీసులు

కొట్టడం జరిగింది. ఆ చోరీలో వేల రూపాయలు దొంగతనం చేయబడింది. ఆ డబ్బు తరువాత దొరికిందని విన్నాను. అట్లాగే తిరుపతిలో కూడా బ్యాంకు కాలనీలో ఒక ఇంజనీరింగు చదువుకునే స్టూడెంటును, అతని తల్లి తండ్రులను కూడా కొట్టడం జరిగింది. అప్పుడు ఆ కార్యకర్త చనిపోయాడు. ఇటువంటి సంఘటనలు జరిగినపుడు గట్టి చర్యలు తీసుకోకపోతే రౌడీలను, దుండగులను ప్రోత్సహించడం తప్ప ఏమి అవుతుందో ఉపముఖ్యమంత్రిగారు చెప్పాలి. అట్లాగే పుటపర్తి విజయవాడ బస్సులో 20,000 రూపాయలు దోచుకున్నారు. అదే విధంగా విజయనగరం కాలనీలో 2 ఆర్. టి. 333 క్వార్టరులో 20,000 రూపాయల వరకూ దొంగలు దోచుకున్నారు. ఈ విధంగా దోపిడీలు జరుగుతున్నవి. ఇపుడు యీ పోలీసులు మరొకటి చేస్తున్నారు. ఎదురు కాల్పుల పేరుమీద ఎవరు అయితే నిజంగా ప్రజలకు అన్యాయం చేస్తున్న వారిని, కరప్టు ఆఫీసర్సును వ్యతిరేకించేవారిని కూడా తీసుకుపోయి అడవులలో కాల్చి చంపుతున్నారు. దాదాపు అట్లా 350 మందిని శ్రీకాకుళం నుండి అదిలాబాదు వరకూ ఎదురు కాల్పులు అని చెప్పి చావకొట్టారు. నల్లగొండ, వరంగల్, కరీమ్‌నగర్, జిల్లాలలో కూడా యీ విధంగా చావకొట్టబడ్డారు. మహబూబాబాద్, వరంగల్ జిల్లాలో ఒక పోలీసు, గుంపుల పోట్లాటలో నాగేశ్వరరావు అనే హరిజన కుర్రాడిని అమృత రెడ్డి, వైస్ ప్రెసిడెంటు, పంచాయతీ సమితి పోలీసు స్టేషన్‌లోకి పోయి లాకప్‌లో ఉన్నవాడిని కాల్చి చంపడం జరిగింది. అతను హరిజన ట్రయిబల్ ప్రెసిడెంటు. ఈ విధంగా జరిగిందని పోలీసు స్టేషన్‌లో చెప్పడం జరిగింది. అట్లాగే రవీంద్రరెడ్డి, నర్సయ్య అనే వారిని కుట్ర కేసులో ఉన్నారని చెప్పి 27 వ తేదీ రాత్రి సూర్యాపేటలో జడ్జి దగ్గరకు తీసుకుపోయి ఆయనకు చూపించి కాల్చి చంపడం జరిగింది. ఈ విధంగా చేస్తూ ఉన్నపుడు పోలీసు డిపార్టుమెంటు ఊరుకుంటే, వారు నక్సలైట్లు కావచ్చును. ఎవరు అయినా కావచ్చును అట్లా కాల్చి చంపితే ఏమి లాభం ఉంది. ఎంతమందిని చావకొడితే అంతమంది నక్సలైట్లు పెరుగుతారు. ఈ నక్సలైట్లు అయినా ఎవరు అయినా వారు హృదయపూర్వకంగా మంచి కార్యక్రమాలు చేసేటట్లు చూడాలి. అప్పుడు వారు యీ సమాజానికి ఉపయోగపడతారు. అది చేయకుండా మనము ఎవరినో చావకొడితే వారి తల్లితండ్రుల గతి ఏమి అవుతుంది? దీనిని మేము సపోర్టు చేయము. ఎవరు అయినా సరే ఒక వ్యక్తిని మరొక వ్యక్తి చావకొట్టడం అన్యాయం. అతనికి ఆ రైటు లేదు. అదే విధంగా పోలీసు వారి పద్ధతిని చాలా అధ్వాన్నంగా ఉంది. వారు మొత్తం 49 వేల మంది ఉండి వారికి ఎసోసియేషన్ ఉంది. చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు వారిని మూడు ఎసోసియేషన్స్‌గా పెట్టుకోవాలని అన్నారు. ఎన్.జి.ఓ. ఎసోషియేషన్‌కు ఒక గెజిటెడ్ ఆఫీసరు అధ్యక్షుడు. కాని అది ఉండకూడదంటే దానిని హోమ్ మినిష్టరు శ్రీ హాషిమ్‌గారు విత్‌డ్రా చేసుకోమన్నారు. ఇంత

వరకూ అది జరుగలేదు. 5-10-1981నాడు సమస్యల పరిష్కారానికి నోటీసు యిచ్చి 8-10-1982 నాడు ఆందోళన జరిపినపుడు ఆనాడు రెంపు గంటలకు కృష్ణారెడ్డి, అహమ్మదాలి, చెన్నయ్య అనేవారిని అరెస్టు చేసి నాసా క్రింద జైలులో పెట్టారు. దానిమీద ఆ అరెస్టుకు వ్యతిరేకంగా 4 రోజులు మరల సమ్మె చేసారు. ఎన్.జి.ఓ. ఎసోషియేషన్ సమస్యల పరిష్కారానికి ఆగస్టు 6 వ తేదీన ఆ ఎసోషియేషన్‌కు రికగ్నిషన్ యివ్వాలని ఆదేశాలు వచ్చాయి. శీరాంరామరెడ్డి, కుప్పుస్వామి కోర్టులో 25-8-1980 నాడు రికగ్నిషన్ యిప్పవలసిందిగా ఆదేశాలు యిచ్చారు. కాని అది యింతవరకూ అమలు జరగలేదు. ఇతర రాష్ట్రాలలో పోలీసులు జరుపుతున్న ఆందోళన లాగా యిక్కడ కూడా రాకుండా ఉండాలంటే వెంటనే పోలీసు డిపార్టుమెంటులోని ఉద్యోగస్థుల సమస్యలను పరిష్కరించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. తరువాత సి.ఆర్.పి. కానిస్టేబుల్ చనిపోయాడు. యీ సమ్మె సందర్భంలో అతను చనిపోయినపుడు ఏ.పి.పి.ఎస్ సి. పోలీసులను 3000 మందిని అరెస్టు చేసారు. 45 మిందిని డిస్‌మిస్ చేసారు. ఇప్పటివరకూ ఆ ఎసోషియేషన్ అధ్యక్షునితో సహా 9 మంది డిస్‌మిస్‌లో ఉన్నారు. అంజయ్యగారు చీఫ్ మినిష్టరుగా ఉన్నప్పుడు వారిని మరల ఉద్యోగాలలోనికి తీసుకుంటామన్నారు. 31-8-1982 వ తేదీన భవనం వెంకట్రామ్‌గారు ఆ డిస్‌మిస్ అయినవారిని ఉద్యోగంలోకి తీసుకుంటామన్నారు. ఆ డిస్‌మిస్ అయినవారు సమ్మె నోటీసు యివ్వలేదు. వారిని అక్రమంగా అరెస్టుచేయిడం జరిగింది. కాబట్టి యీ సమస్య పరిష్కారానికిగాను ముఖ్యమంత్రిగారు, ఉప ముఖ్యమంత్రిగారు ఆలోచించి వారిని వెంటనేడ్యూటీలోనికి తీసుకోవాలని కోరుతున్నాను. తరువాత, పోలీసు స్టేషన్‌లో 24 గంటలూ పని చేస్తారు. వారికి లీప్స్ లేవు. వారికి పండుగ సెలవులు కూడా లేవు. పోలీసు వారికి మొత్తం, పెంచిన 15 రోజులతో కలిపి, 45 ఎర్న్‌డ్ లీవ్స్ వున్నాయి. ఫైర్ సర్వీసులో పనిచేస్తున్నవారికి లేవు. వారికి కూడా అదే విధంగా పెంచాలని కోరుతున్నాను. చాలా రిస్కులోవారు పనిచేస్తారు. కనుక, వారికికూడా ఇవ్వాలి. 80 రూ.లు ఎలవెన్స్ వారికికూడా ఇవ్వాలి. హెచ్.ఆర్.ఎ 20 పర్సెంట్ కు సంబంధించి జి.ఒ తీసుకువచ్చి ఎరియర్స్ యిస్తామన్నారు. ఐతే, ఒక వ్యక్తి వద్ద నుంచి 8 వేల రూ.లు వసూలు చేసేపని చేస్తున్నారు. 2,500 మంది ఫైర్ సర్వీసులో వున్నారు. వారికి అన్యాయం జరగకూడదు. రికవరి లేకుండా ఎడ్జస్టు చెయ్యమని చెబుతున్నాను. కొంతమంది పోలీసు ఆఫీసర్సు నిజాయితీపరులు వున్నారు. అందరూ పెద్దవారినడానికి వీల్లేదు. కాని, కానిస్టేబుల్స్ చాలామంది సఫర్ అవుతున్నారు. బొంబాయి సిస్టమ్ తీసుకొచ్చారు. పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్స్ సంఖ్య పెంచలేదు. ఈ నాడు ఎక్కడ ఏ తగాదా జరిగినా వీరే నిలబడాలి, మంత్రుల బందోబస్తుకు కూడా వీరే నిలబడాలి. కాని, వీరి స్ట్రెంత్‌ను మాత్రం పెంచ

దం లేదు. వీరి స్ట్రెంత్ పెంచాలి. అది విధంగా, ప్రజలకు అందుబాటులో వుండే విధంగా పోలీసు డిపార్టుమెంటును తయారు చెయ్యాలి. అటువంటి కార్యక్రమం తీసుకుంటే అధికార పార్టీవారికి మేము కూడా సహకరిస్తాం. ఈనాడు కాన్‌స్టబుల్స్ చాలా నికృష్టమైన స్థితిలో వున్నారు. వారి జీవితాలు సరిగా లేవు. వారి పిల్లలను సరిగా పోషించుకునే పరిస్థితి లేదు. వారికి గృహ వసతి లేదు. భార్య పిల్లలను చూసు కోకుండా చాలా రోజులు వుంటారు. వారికి అన్ని సదుపాయాలు కల్పించాలి. వారి పరిస్థితి సరిగా చూసినప్పుడు, నిజాయితీపరులైన ఆఫీసర్సుకు ఎంకరేజ్ చేసినప్పుడు ప్రస్తుతం జరుగుతున్న జూదాలు, కల్లు, సారాయి దుకాణాలు, రౌడీయిజం, అత్యాచారాలు మొదలయినవి పోవడానికి అవకాశం ఏర్పడుతుందని మనవిజేస్తున్నాను.

శ్రీ సి. జగన్నాధరావు : అధ్యక్షా, గౌ. సభ్యులు హూంశాఖకు సంబంధించి సుదీర్ఘంగా తమ అభిప్రాయాలను చెప్పడం జరిగింది. ఈ చర్చలో సభ్యులు తెలియజేసిన విషయాలు, యిచ్చిన సలహాలు చాలావరకు ఇంతకుముందు ప్రశ్నల రూపంలోను, 329 నోటీసు ద్వారా, యితర మోషన్సు రూపంలోను చెప్పడం జరిగిందని నేను మనవిజేస్తున్నాను. అందువలన, ఇంతకుముందు చెప్పని విషయాలకు సంబంధించి నేను పరిమితం చేసుకుందామనుకుంటున్నాను, నా సమాధానం, పోలీసు శాఖకు సంబంధించి-ఎన్. జీ. ఓస్ ఏర్పాటు చేసుకున్న అసోసియేషన్ విషయంలో ప్రభుత్వం విండిక్టివ్ యాటిట్యూడ్ తీసుకున్నదని కొంతమంది అన్నారు. ప్రభుత్వానికి అలాంటి అభిప్రాయం లేదని, అలాంటి వుద్దేశం లేదని నేను మనవిజేస్తున్నాను. వారు వన్‌డిసిప్లిన్‌కు దారితీసే కార్యక్రమం తలపెట్టినప్పుడు, అటువంటి పరిస్థితి ఏర్పడి నప్పుడు ప్రభుత్వానికి విధిలేని పరిస్థితిలోనే వారిపై చర్య తీసుకోవడం జరిగిందని మనవిజేస్తున్నాను. వారిపై కక్ష సాధించవలసిన అవసరం లేదు. అటువంటి దృష్టి నాకుగాని, ఉన్నతాధికారులకు ఎవరికీ లేదని మనవిజేస్తున్నాను. ఈ వ్యవహారం యిప్పుడు కోర్టులో వుంది, ఇది సబ్‌జుడిస్ అవుతుంది కాబట్టి నేనుదానిపై మాట్లాడడం సరి కాదు.

శ్రీ ఎం. ఓంకార్ : వారికి క్షమాభిక్షపెట్టి, రికన్సిడర్‌చేస్తే కోర్టుకేమీ అడ్డం వుండదు.

శ్రీ సి. జగన్నాధరావు : ఈ రోజున యీ కేసెస్ కోర్టులో వున్నాయి కాబట్టి, సబ్‌జుడిస్ అవుతుంది కాబట్టి, నేను వానిపైచెప్పే పరిస్థితి లేదుని తప్ప, అది ఒక సాకుగా పెట్టుకుని వారికి న్యాయం చెయ్యము అని కాదు.

శ్రీ ఎం. ఓంకార్ : కేసు మెరిట్‌లోకి పోకుండా రిప్రెసెంటేషన్ చెయ్యవచ్చు, దాని గురించి చెప్పవచ్చు.

శ్రీ సి. జగన్నాథరావు : గౌ. సభ్యులు వచ్చి చెబితే, నేను ఆలోచిస్తాను,

శ్రీ కె. వెంకటేశ్వరరావు : వారిని తిరిగి సర్వీసులోకి తీసుకురావడంవలన కోర్టులో వున్న కేసెస్ ఇన్‌ఫ్రక్చుయస్ అవుతాయి, మానవతా దృష్టితో వారి సమస్యలు పరిష్కరించి, మీరు ఏ కండిషన్సు ఇంపోజ్ చేసినా, వారి సమస్యలుపరిష్కరించి, వారిని తిరిగి సర్వీసులోకి తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సి. జగన్నాథరావు : ఒకవైపు కోర్టుకు వెళ్తున్నారు, ఒకవైపు ప్రభుత్వంతో యిట్లా అంటారు. నాకు వారి పట్ల దురభిప్రాయంలేదు. వారు నావద్దకు వచ్చినప్పుడు చాలాసేపు వారితో చర్చించడం జరిగింది. నా వద్ద నుండి బయటకు వెళ్ళిన తరువాత మళ్ళీ ఒక నోటీసు పంపించారు. మేము సమ్మె చేస్తాం, ధర్నా చేస్తాం అని. ప్రభుత్వం సానుభూతితో వారి సమస్యలు పరిష్కరించడానికి ఆలోచిస్తుందని మనవిజేస్తున్నాను. పోలీసు బలగానికి దేశవ్యాప్తంగా చూస్తే, మన రాష్ట్రంలోనే చక్కని వేతనాలున్నాయని మనవిజేస్తున్నాను.

.00 p.m. వారి కోరికలేవైతే ఉన్నాయో వాటిని ప్రభుత్వం అంగీకరించి అమలుచేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. పోలీసు బలగానికి సంబంధించినంతవరకు, ఫైర్ సర్వీసెస్, జైల్సు గురించి కాదు, పోలీసులు ఏమి కోరినప్పటికి వారి కోరికలకు సంబంధించి ఒక కమిటీని వేసి వారు రికమెండ్ చేసినవిధంగా వారికి తృప్తికరంగా ఉండేట్లు అమలుచేసామని మనవి చేస్తున్నాను. వేతనాల విషయంలో కాని ఇన్సెంటివ్స్ విషయంలో కాని ఇండ్ల విషయంలో కాని వారికి కావలసిన విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఇండ్లవిషయం తీసుకుంటే ఇప్పుడు కన్‌స్ట్రక్షన్‌లో ఉన్న 4500 ఇండ్లను లెక్కలోనికి తీసుకుంటే, 48.62 శాతం వారికి ఇండ్లు కట్టించడం జరిగిందని మనవి చేస్తున్నాను. దీనివల్ల సమస్య పరిష్కారం అవుతుందని కాదు. ఇంకా చేయవలసింది చాలా ఉంది. వాటిని చేయడానికికూడా ప్రభుత్వం సిద్ధంగాఉంది. అందుకు కావలసిన నిధులు భారత ప్రభుత్వంనుండి 12.23 కోట్లవరకు తీసుకుని ఈ కార్యక్రమం వేగంగా పూర్తిచేసి వారికి వసతి గృహాలు ఏర్పాటుచేయాలని అభిప్రాయం ఉంది. ఆ విధంగా చేస్తే వారు సక్రమంగా వ్యవహరించ గలుగుతారనే అభిప్రాయం ఉంది. ఆ విధంగా చేస్తామని మనవిచేస్తున్నాను. ప్రజా ప్రతినిధులైన ఈ సభకు సంబంధించిన పెద్దలు కాని మరెవ్వరుకాని వారికి గల సమస్యలు తీర్చడానికి సలహాలు

చెబితే వాటి పట్ల ప్రభుత్వం సహృదయంతో ఆలోచించి పరిష్కారం చేయడానికి సిద్ధంగా ఉన్నామని మనవి చేస్తున్నాను. ట్రైనింగు ఏ విధంగా ఉండాలనే విషయమై చాలా మంది గౌరవ సభ్యులు చెప్పారు. తమరుకూడా ఈ సందర్భంలో సెలవిచ్చారు. ట్రైనింగుకు సంబంధించి, వారికి సక్రమమైన ట్రైనింగు ఇచ్చి సమాజంలో మౌలిక మైన మార్పు తేవడానికి ఏ విధంగా ఉపయోగపడతారని గౌరవ సభ్యులు చెప్పారో ప్రభుత్వం కూడా ఆ విషయంలో ఆలోచించి వారికి సక్రమమైన ట్రైనింగు ఇవ్వడానికి అధికారుల ద్వారా ట్రైనింగు ఇప్పించడం, షార్టెండు కోర్సులు పెట్టించి మౌలికమైన మార్పులు తేవాలని ఉద్దేశం ప్రభుత్వానికి ఉందని మనవి చేస్తున్నాను. రాజకీయ హత్య లకు సంబంధించి గౌరవ సభ్యులు చెప్పారు. ఎక్స్‌ట్రీమిస్టుల విషయం చెబుతూ మూడు నాలుగు వందల మందిని పోలీసువారు బంప్ ఆఫ్ చేసారని నరసింహారెడ్డిగారు చెప్పారు. చాలామంది మిత్రులు, ముఖ్యంగా జనార్ధనరెడ్డి గారు, ఈ సందర్భంలో వస్తుంటారు. సివిల్ లిబర్టీస్ సంఘం పక్షాన వారు రావడం జరుగుతూంటుంది. ఒక ప్రక్క సివిల్ లిబర్టీస్ అంటారు. మన చట్టాల పైన రాజ్యాంగంపైన ఎవరికి సంపూర్ణమైన విశ్వాసం లేదో వారు సివిల్ లిబర్టీస్ విషయం మాట్లాడుతూంటారు. ఎవరికి ఈ రాజ్యాంగంపైన విశ్వాసం ఉండి ఈ సమా జంలో ఏ మర్పునైనా రాజ్యాంగం ద్వారా తేవడానికి సిద్ధంగా ఉన్నారో వారు ఏమి కోరినప్పటికి చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను. చట్టరీత్యా ఏ కార్యక్రమం చేయ కుండా, దానిని ప్రతిఘటిస్తూ, విప్లవం ద్వారా కత్తి ద్వారా తుపాకి ద్వారా విప్లవం తెస్తాను, సమాజంలో మౌలికమైన మార్పు తెస్తాను అనే మాట అంటే ఎట్లా సాధ్యం అవుతుంది ? ఎన్‌కౌంటర్సు ఫేక్ అంటున్నారు. హ్యూమన్ సైకాలజీ విషయం చెబుతాను. ఎంతవరకు ప్రొవకేషను ఉండదో అంతవరకు మనం మరొకరిని ఒక మాట అనడానికి కూడా సాహసించము మాటగా బంప్ ఆఫ్ చేసారు, చంపివేసారు అనడం సులభంగా ఉండవచ్చు. అది యథార్థానికి దూరం అని మనవిచేస్తున్నాను. ఎక్కడైనా పొరపాటు జరిగితే నేను కూడా సిద్ధంగా ఉన్నాను తగిన చర్య తీసుకో డానికి. ఎక్కడైనా పొరపాటు జరిగినట్లు నా దృష్టికి వచ్చినా, గౌరవ సభ్యులు చెప్పినా. జుడిషియల్ ఇంక్వైరీకి కాని మెజస్టీరియల్ ఇంక్వైరీకి కాని నేను ఒప్పు కోడం జరుగుతోందని చెబుతున్నాను. పోలీసు బలగాన్ని అనవసరంగా రక్షించాలనే కోరిక అసలే లేదని చెబుతున్నాను.

శ్రీ పి. జనార్దన రెడ్డి :- మీదృష్టికి వస్తే చేసారు, సరే. మీదృష్టికి రాకుండా జరిగిన ఎన్‌కౌంటర్సు కంట్రీ మేడ్ బాంబ్స్‌తో......

శ్రీ సి. జగన్నాధరావు :- ఆయన వెళ్ళలేదు. నేను వెళ్ళలేదు. ఆయనకూ చెప్పిన మాటయే. నాకూ చెప్పిన మాటయే. అధికారులు అంత నిర్దాక్షిణ్యంగా

వ్యవహరించవలసిన అవసరం లేదు. వారికి కూడా పిల్లామేకా ఉన్నారు. అంత నిర్దాక్షిణ్యంగా వ్యవహరించి ఆత్మవంచన చేసుకోవలసిన అవసరం వారికి ఏమిటి? ఒక ప్రాణం తీయడమంటే కష్టతరమైన విషయం. ప్రాణం పోయిన తరువాత ఎవరితో పోట్లాడేది? పొరపాటు జరిగిన చోట సవరించడానికి సిద్ధంగా ఉన్నామని మనవి చేస్తున్నాను. ఫేక్ ఎన్‌కౌంటర్స్, బంప్ ఆఫ్ చేయడం వంటి భాష వాడడం దానివల్ల ఉద్యోగులలో నిరాశ, నిస్పృహ తేవడానికి ప్రయత్నం చేస్తున్నామేమో అని పిస్తుంది.

SRI S. JAIPAL REDDY: I think about fake encounters Mr. Jagannadharao also is not speaking with as much honesty as he is normally credited with.

శ్రీ సి. జగన్నాధరావు :- జయపాల్‌రెడ్డి గారు ఇప్పుడిప్పుడే వచ్చేసారు, వినలేదు.

SRI S. JAIPAL REDDY: I know the problem.

SRI C. JAGANNADHA RAO: I would like to be honest I am honest as far as possible. I don't say I am the embodiment. of total honesty. I will try my best to be honest.

ఓంకార్ గారు చాలావరకు వరంగల్లు, నల్గొండ జిల్లాలలో జరిగే హత్యలు గురించి ఆవేదనతో చెప్పారు. మేమూ ప్రయత్నం చేస్తున్నామని మనవి చేస్తున్నాను. అలజడి, రాజకీయ హత్యలు జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపైన, ముఖ్యంగా పోలీసు భాగంపైన ఎక్కువగా ఉందనే మాట నేను గ్రహిస్తున్నాను. అందుకు ప్రయత్నం కూడా జరుగుతోంది. ఏవి చర్యలు తీసుకుంటున్నామనేది ఇప్పుడు చెప్పడం మంచిది కాదు. తగిన చర్యలు తీసుకుంటాము గౌరవ సభ్యులం దరు, ఆ ప్రక్క ఈ ప్రక్క కూడా, సహకరిస్తే ఈ కార్యక్రమం సఫలం అవుతుంది. ఏ పక్షమైనప్పటికి, ఏవి రాజకీయ కార్యక్రమాలు వారు చేస్తున్నప్పటికి శాంతిభద్రతలు కాపాడడానికి ప్రభుత్వంతోపాటు సహకరిస్తే, దృఢ సంకల్పంతో వ్యవహరిస్తే, ఇటు వంటి కార్యక్రమాలు అదుపులో పెట్టడానికి జరుగకుండా చూడడానికి అవకాశం ఉం టుందని మనవి చేస్తున్నాను. పోలీసులపై పెద్ద అభాండం. అది సత్యం అంటారా? నేను కాదనను. కొంతవరకు సత్యం కావచ్చు. వారెప్పుడూ ఎక్సెస్ చేస్తుంటారు. నీతి నిజాయతీ లేదు వారిలో, వారు కరప్ట్ టు ది కోర్, నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తారు. స్త్రీల మానభంగాలు ఇతరత్రా వ్యవహారాలు వారే చేస్తారని చెప్పారు.

శ్రీ పి. జనార్దనరెడ్డి : మేము చెప్పలేదు. పోలీసులవలన 4 రేప్స్ జరిగి నట్లు వారి నోట్‌లో చెప్పారు

**Your own records show that.**

**SRI C. JAGANNADHA RAO: I am not disowning that. I am owning it. There are some bad people in every walk of life.**

అటువంటివారు వున్నారని గ్రహిస్తే ఈ సమస్య చాలవరకు పరిష్కార మవుతుంది. పోలీసులు అనగానే ఒక వాతావరణము తయారైనది. ఎప్పుడూ వారిలో వున్న చెడునే హైలైట్ చేయడమే కాకుండా మంచితనాన్ని సభలో కాని, పత్రికలలో కాని హైలైట్ చేయసందుచల్ల కొంతవరకు దానికి బాధ్యత నామీద వుందని మనవి చేస్తున్నాను. మా దృష్టికి వచ్చిన కేసులలో తప్పకుండా కఠిన చర్య తీసుకొంటాను. ప్రతివారిపైన దుమ్మెత్తిపోయడం మంచిది కాదు. దీనివల్ల పోలీసు వ్యవస్థలో డీమోర లైజేషన్ వస్తుంది. పోలీసులు అంటే సదుద్దేశ్యము లేదని కొంతవరకు ఫ్రస్ట్రేషన్‌కు దారి తీస్తుంది. పొరపాటు చేసినవారు ఎవరైనా వుంటే ఎక్స్‌పోజ్ చేయండి. అవసర మైలే ఉద్యోగమునుంచి తీసివేస్తాము. ఉద్యోగమునుంచి తీసివేస్తే మరల ఉద్యోగములో పెట్టుకోవాలని వారే అంటారు. తప్పు చేసినపుడు నిర్దాక్షిణ్యముగా చర్య తీసుకోవాలని చెప్పడం జరుగుతుంది.

**I am not trying to dispute what the Members have said. I am only trying to say these are the contradictions.**

శ్రీ ఎం. ఓంకార్ : రాజకీయ కారణాలవల్ల తీసివేస్తే తప్ప హత్యలు, మానభంగాలు చేసినవారిని ఉద్యోగంలోకి తీసుకొవాలని చెప్పామా ?

శ్రీ సి. జగన్నాధరావు: రాజకీయంగా కాదు. అది ఇన్‌డిసిప్లిన్‌కి దారి తీసినది. శాంతి భద్రతలను కాపాడవలసినవారే అశాంతికి దారి చూపించినట్లయితే వారిని రక్షిస్తే సమాజములో శాంతిభద్రతలు, నిత్య జీవనము ఎలా కొనసాగుతుంది ?

శ్రీ ఎం. ఓంకార్ : వారు తమ కోర్కెలను పురస్కరించుకొని ఆందోళనకు దిగారని మీ రిచ్చిన రిపోర్టులోనే వుంది. డిసిప్లిన్‌కి మెయింటెయిన్ చేయాలనే వారిలో మేము ముందు వుంటాము. ఉన్నతాధికారులలో డిసిప్లిన్ మానివేసి మంత్రులు బజారులో బట్టలు విప్పుకొని తిరుగుతూ వుంటే మామూలు కాన్‌స్టేబుల్ సంగతి ఏమి చెప్పాలి.

శ్రీ సి. జగన్నాధరావు : వారు అన్న ప్రకారం బట్ట విప్పి తిరుగుతున్నారు.

అంటే ఎక్కడ నుండి స్టార్ట్ అవాలో తెలియడం లేదు. [illegible] ఓంకార్‌గారి నుండి ప్రారంభమైతే నాయకుడు రావడానికి అవకాశం వుంటుంది.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి : ఎన్.జి.ఓ. స్పష్టంగా సమ్మె కాల్ ఇవ్వలేదు.

They have not issued the call for strike. Our Home Minister himself has admitted both in the Legislative Council and the Assembly that no call for strike as such was issued. Whatever incident that occured in Kurnool or in Hyderabad city occurred in the heat of the moment, on the spur of the moment. They were not inspired by anybody, or directed by anybody.

శ్రీ సి. జగన్నాథరావు : ధర్నా చేస్తున్నామని వారు చెప్పడం జరిగింది. ఇక్కడ చెప్పాను. కౌన్సిల్‌లో చెప్పాను. దానిని మనస్సులో పెట్టుకొని వారిపైన కక్ష సాధించాలనే మాట కాదు. కోర్టులో కేసు వుంది.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి : వారు వర్క్ పీరియడ్ రిప్రజెంటేషన్ పెట్టుకొంటే కన్సిడర్ చేస్తామని ఇదే సభలో హోం మంత్రిగారు అన్నారు. ఇప్పుడు కూడ కన్సిడర్ చేస్తామంటున్నారు.

శ్రీ సి. జగన్నాథరావు: ఈ సభ్య గౌరవసభ్యులు ఓంకార్‌గారు నాదగ్గరకు వచ్చారు. వారు విత్‌డ్రా చేసుకొనడానికి సిద్ధముగా వున్నారని, ఏ షరతులు విధించినా కాని దానికి సిద్ధముగా వున్నారని చెప్పారు. ఆ సమయంలో నేను ఒకటే మాట చెప్పాను. ఎవరి ప్రతిభవల్లనో ఉద్యోగము సాధించుకోవాలనే ఉద్దేశ్యముతో షరతులు తయారైతే అలాంటి షరతులు పెట్టవలచుకొనలేదని మనవిచేశాను. వారి యెడల ఎలాంటి దురుద్దేశ్యము వుండడానికి అవకాశం లేదు.

శ్రీ ఎస్ జైపాల్‌రెడ్డి : స్పష్టమైన విధాన ప్రకటన మంత్రిగారు చేయవలసిన అవసరం వుంది. విధాన నిర్ణయం తీసుకొనవలసిన అవసరం వుంది. ఇలా జగన్నాథరావుగారు దాటవేయడములో దిట్ట. నైపుణ్యాన్ని ప్రదర్శించడమువల్ల ప్రయోజనం లేదు. దానిని కరప్ట్ ఆఫీసర్స్ మీద చూపించండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి : యూనియన్ పెట్టుకొంటే ప్రభుత్వానికి నష్టము ఏమిటి? గవర్నమెంటు సర్వెంట్స్ యూనియన్ పెట్టుకొన్నారు. యూనియన్ ప్రెసిడెంటుతో మాట్లాడితే సరిపోతుంది కదా!

శ్రీ సి. జగన్నాథరావు : మాకు ఏది మంచిదో జనార్ధనరెడ్డిగారు సలవిస్తే

ఎట్లా? మేము నిర్ణయించుకోవాలి. నాకు సంబంధించిన ఉద్యోగులు నేను కూర్చొని ఆలోచించుకోవాలి. అయినా వారి సలహాను కాదనడంలేదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి : అన్ని రాష్ట్రాలలో యూనియన్ కావాలని కోరుతున్నారు.

SRI C. JAGANNADHA RAO : There is an Association already existing. Let there be elections and let them take over that Association. I welcome them. If they are in majority I welcome them.

శ్రీ ఎం. ఓంకార్ : పోటీ అసోసియేషన్ అవసరం లేదు. ఉన్న అసోసియేషన్‌తో క్రింద, మీద పడతారు. వారి గ్రీవెన్సెస్ చెప్పుకోడానికి ఒక వేదిక పెట్టుకొంటున్నారు. అనుభవముగల ఉద్యోగుల సర్వీసు మన రాష్ట్రానికి చాలా అవసరం. జీవకారుణ్య దృష్టిలో పరిశీలించి తీసివేసినవారిని ఉద్యోగములోకి తీసుకోండి. మంత్రిగారు ఒక ప్రకటనచేస్తే హైకోర్టులో కేసులు పోతాయి. డిసిప్లిన్ ఖచ్చితముగా అమలు చేయండి.

శ్రీ నిజాంవలీ (కదిరి) : పోలీసులు సమ్మె చేసినా వారిపైన ప్రతిపక్షము వారు చాల ఆదరణ చూపారు. దానికి నేను అనుకూలముగా లేను. ప్రభుత్వయంత్రాంగములో ప్రముఖపాత్ర వహించే పోలీసులు బొంబాయిలో కాని, కలకత్తాలో గాని ఎక్కడయినా కాని సమ్మె చేసినపుడు బలపరచటమంటే దేశములో ప్రజాస్వామికాన్ని మంటకలపడానికి ప్రయత్నంచేయడమే అవుతుంది. పోలీసులు సమ్మె చేయటానికి నేను వ్యతిరేకిని. ఎలాంటి సమ్మెను బలపరచవద్దని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి : సమ్మెలేకుండా చూచుకునే బాధ్యత ప్రభుత్వము మీద వుండాలి.

SRI S. JAIPAL REDDY : Sir, we have no difference of opinion with Mr. Nizam Vali on this issue. None of us would ever sympathise with or support any move on the part of a Disciplinary Force, like police Department to go on strike to resort to Dharnas or anything of this kind. But a distinction has to be drawn between a Union armed with Trade Union rights and an Association. "Armed with their own"-that is only to represent us. Here, we are laying stress on the role of an Association-not on a Trade Union rights of a Union. Even this problem of Association can be best resolved, provided, the department have active, coordinating, counselling units at various levels of the Department.

శ్రీ సి. జగన్నాధరావు :- అధవా, ఉద్యోగులకు సంబంధించిన వ్యవహారములో తొందరగా యీచ్ యిండివిడ్యూయల్ కేసును తప్పకుండా మెరిట్ పైన ఆలోచిస్తానని యిదివరకే మనవి చేశాను. ఆ ప్రకారం చేస్తాను. పోలీసుల ప్రవర్తనలో మార్పు రావాలి. పోలీసు స్టేషనుకు ఒకవ్యక్తి వెళ్ళి నాకు దెబ్బలు తగిలాయి అని రక్తముతో బాధపడుతూ వుంటే అతనినుండి నీవుఎంతడబ్బు యిస్తావు అని అడుగుతారు అనేవరకు వెళ్ళడం జరిగింది. అటువంటి కేసులు వుంటే వుండవచ్చు, స్పెసిఫిక్‌గా ఏదైనా కేసు వుంటే నేను డీల్ చేయడానికి సిద్ధంగా వున్నాను. గౌరవ సభ్యులు దృష్టికి తెచ్చినప్పుడు దానిమీద చర్య తీసుకోవడానికి అవకాశంవుంది. కాని యీ విధంగా అక్కడక్కడ ఏదో జరిగిన పక్షములో దానిని జనరలైజ్ చేసి చెప్పడం సమంజసం కాదు, ధర్మం కాదు. వారు ఇక్కడ డిఫెండు చేసుకోలేరు గాబట్టి వారిని ఈ విధంగా అనడం న్యాయం కాదని మనవి చేస్తున్నాను. కృష్ణా జిల్లాలో కొంతమంది ఎస్. ఐ లు బాగున్నారు. కొంతమంది బాగా లేరని నరసింహారెడ్డిగారు చెప్పారు. నేను యీ మధ్యన హోం మినిస్టరు అయిన తరువాత చాలామంది గౌరవ సభ్యులు నా వద్దకు వచ్చి ఫలానా వారు బాగా లేరు' నీతిపరులు కారు అని చెబితే మరికొంత మంది ఏ పరిస్థితులలోను వారిని అక్కడినుండి ట్రాన్స్ఫరు చేయడానికి వీలులేదని చెప్పడం జరిగింది. అందువల్ల యిబ్బందికరమైనటువంటి విషయం వున్నది. ఏది మంచో ఏది చెడో తెలుసుకోవడం చాలా కష్టతరముగా వుంది. ఏదైనా పోలీసులు డ్రెస్ వేసుకున్న తరువాత, మేము ప్రజా సేవకులము, ప్రజలకు అందగా వుంటాం ఎవరైతే కష్టముతో, బాధతో మా వద్దకు వస్తారో మేము వారికి సహాయం చేయడానికి ఎప్పుడూ సిద్ధంగా వుంటామనే ధోరణిలో వుండడానికి నేనుగాని డి.జి పి. గానీ ఇంకా మిగతా అధికార్లుగాని ప్రయత్నం చేస్తున్నామని మనవి చేస్తున్నాను. అంతేగాకుండా లోయరు లెవలులో మౌలికమైనటువంటి మార్పులు తీసుకువచ్చి వారిలో ప్రజాసేవకులం అనే ఫీలింగు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాము. పోలీసు బలగంకు సంబంధించినంతవరకు ఆ రోజు నుండి యీ రోజువరకు గౌరవసభ్యులు చెప్పినట్లు ప్రపోర్షన్‌గా పెరగనందువల్ల వారికి యిబ్బంది వున్నదని మనవి చేస్తున్నాను. ఒక పోలీసు స్టేషనులో సుమారు 11 మంది కానిస్టేబుళ్ళు వుంటారు. అందులో యిద్దరు, ముగ్గురు లీవ్‌మీద వుంటారు. యిద్దరు ముగ్గురు కోర్టు కచేరీలకు వెళ్ళడం జరుగుతుంది. మరో యిద్దరు ముగ్గురు పోలీస్ స్టేషనును నడపడం లేకపోతే లా అండ్ ఆర్డరును మేంటైన్ చేయడం జరుగుతుంది. అటువంటి పరిస్థితి వున్నప్పుడు ఏ విధంగా సాధ్యం అవుతుంది. వారి మీద ఎంత మెంటల్ టెన్షన్ పడుతుందో గౌరవసభ్యులు ఆలోచించాలి. దానిని పెంచాలని గౌరవ సభ్యులు అంటున్నారు. నేను కూడ పెంచాలనే అభిప్రాయం గలవాడినే, మా డి జి పి మిగతా అధికార్లు కూడా ఎప్పటివరకు అయితే పెంచరో అంతవరకు న్యాయం జరుగదు

అంటున్నారు. అయితే నిధుల విషయం వుంది. మన ఫైనాన్స్ మినిష్టరుగారు యిక్కడనే వున్నారు అది సాధ్యం కాదు అంటారు, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా హిత కార్యక్రమాలు చేయవలసిన అవసరం వుందని వారు చెబుతారు. తమ స్వార్థం కొరకు కాదు, లేక దురుద్దేశముతో వారు చెప్పడం లేదు. యీ బలగానికి కావలసిన సహాయం రాకూడదనే వుద్దేశముతో కాదు. కాని యీ రాష్ట్రములో అట్టడుగున వున్న సామాన్య ప్రజానీకంకు కావలసిన అవసరాలు తీర్చవలసిన అవసరం వుంది. దానికన్నా ఎక్కువ అవసరం వుందని మనవి చేస్తున్నాను. అందుకని యీ యిబ్బందులు వున్నవి. ఎస్.ఐ,కి ఎల్. ఎల్. బి. క్వాలిఫికేషను పెట్టాలని పరశురామనాయుడుగారు చెప్పారు. కాని సి. ఎన్. రెడ్డిగారు ట్రైబల్స్‌కు, హరిజనులకు అట్టడుగునవున్న వారికి యీ బలగములో సరైన ప్రాతినిధ్యం యివ్వాలన్నారు. అట్లా వారికి యిస్తే వారికి కావలసిన అవసరాలు తీర్చడానికి వారి సమస్యలు పరిష్కారం చేయడానికి వీలు అవుతుందని వారి ఐడెంటిఫికేషను వుండాలని మనవి చేస్తున్నాను అందుకని ఒకవైపు ఆ విధంగా మరొక వైపు యీ విధంగా వ్యవహారం వుంది గాబట్టి యీ రెండింటిని సమన్వయం చేసుకొని ఏ విధంగా అందరిని కూడగట్టుకొని చేయాలనేది చూడవలసి వుంది. దాని గురించి ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. దానికి కావలసిన ఏర్పాట్లు అన్ని చేస్తుందని మనవి చేస్తున్నాను. చాలామంది గౌరవసభ్యులు పోలీసు స్టేషన్సు కావాలని. వెహికల్స్ కావాలని చెప్పడం జరిగింది. అవి తిన్ని ఫేజ్డు మేనర్‌లో చేస్తున్నాము. ప్రయారిటీస్ ఏ విధంగా వుండాలనేది చూస్తూన్నాము. ఈ రోజు ఎక్స్‌ట్రీమిస్ట్స్ యాక్టివిటీస్ పెరిగాయని గౌరవసభ్యులు చెబుతున్నారు. మాకు రక్షణ కావాలి. మాకు గన్‌మెన్ కావాలని చెబుతున్నారు. ఆ ఏర్పాట్లు చేస్తూ ఎక్స్‌ట్రీమిస్ట్స్ యాక్టివిటీస్‌ను కంట్రోల్ చేయడానికి పోలీసు బలగాన్ని ఏర్పాటు చేయడం వాహనాలు ఇవ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఇవి అన్ని కార్యక్రమాలు వున్నవి. ఇంకా చాలా కార్యక్రమాలు వున్నవి. అవి అన్ని చేపట్టవలసిన అవసరం వుంది. వాటిని ప్రభుత్వం చేపడుతుందని మనవి చేస్తున్నాను. పోలీసులకు సంబంధించిన వ్యవహారములో గౌరవ సభ్యులు కొంత సానుభూతి చూపితే బాగుంటుంది. ఎప్పుడైనా ఒకమాట అయినా మంచి మాట చెబితే బాగుంటుంది.

శ్రీ గౌతులచ్చన్న : "సానుభూతి" అనే దానికంటే "సహనం చూపించండి" అంటే బాగుంటుంది.

శ్రీ సి. జగన్నాధరావు : సహనం విషయం వారు చెబుతున్నారు. నాకు కావలసింది సానుభూతి, కాస్తమంచి అభిప్రాయం. గౌరవ సభ్యురాంద్రు శ్రీమతి మల్లు

స్వరాజ్యం శ్రీమతి ధనసూర్యాపతిగార్లు స్త్రీలపట్ల చాలా యిగిగా వుందని చెప్పారు. అది కొంతవరకు నిజం అయినప్పటికి చాలా అతిశయోక్తిలో పలుకుతున్న మాట. అనవసరంగా హైలైట్ చేసి దానికి అనవసర ప్రాధాన్యత యివ్వడం మంచిది కాదు. దాని వల్ల ఒక విధమైన నిరాశ, నిస్పృహ వస్తుందని మనవి చేస్తున్నాను. ప్రత్యేకంగా సిటీ గురించి వైండింగ్ అప్‌లో శ్రీ నరసింహారెడ్డి గారు చెప్పారు. సిటీకి సంబంధించినంత వరకు ఒకమాట మనవి చేస్తాను. నేను హోం మినిస్టరు అయిన తరువాత-అంతకు ముందు కూడ బాగానే వుంది- చాలావరకు రాష్ట్ర ముఖ్యపట్టణములో వాతావరణం చాలా సుముఖంగా తయారు అయింది. అది నాకు గాని నా అధికారులకు గాని పరిమితం అయిందని గాకుండా గౌరవసభ్యులందరి, అన్ని ప్రతిపక్షాలవారి సహాయసహకారాలవల్ల జరిగింది వారి సహాయసహకారాలవల్ల ముఖ్య పట్టణములో శాంతిభద్రతలు కాపాడడమేగాకుండా మతకల్లోలాను అదుపులో పెట్టడం జరిగింది. శాంతి భద్రతలు చాలా చక్కగా వున్నవని మనవి చేస్తున్నాను. క్రైమ్ విషయములో కొంత బాధపడినా యీ రోజు యిన్ జనరల్ తక్కువగా వుందని మనవి చేస్తున్నాను. 85 డెకాయిట్ కేసులను పట్టుకోవడం జరిగింది. దానిలో 90వేల రూపాయల ప్రాపర్టీస్‌ను రికవరుచేయడం జరిగింది. బోధన్‌లో జరిగిన హింసాత్మకమైనటువంటి సంఘటన గురించి ఆచూకి తీసుకొని నిందితులను పట్టుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. రాష్ట్రములో గౌరవసభ్యులు అనుకున్నంతమేరకు కాకపోయినా సర్వసాధారణంగా పరిస్థితి బాగుందని మనవి చేస్తున్నాను.

6.30 p.m.

శ్రీ యం. ఓంకార్: బోధన్ విషయం అన్నారు. ఎవరైనా పట్టుబడ్డారా ? పట్టుకోబోతున్నారా? మీ దృష్టికి తెస్తున్నాను. అది ఎంతవరకు నిజమో అబద్ధమో సబ్జెక్టు టు కరక్షన్ అంతకుముందున్న ఎస్.పి గారు, నేను 15 రోజుల్లో పట్టుకోకపోతే నేను ఎస్.పి.ని కాను అన్న మూడు రోజులకే ఆయనను ట్రాన్స్‌ఫర్ చేశారు.

శ్రీ సి. జగన్నాధరావు: అది యాధార్థం కాదు. అక్కడ యిప్పుడున్న ఎస్.పి. ఆయనే. ఇప్పుడు ఆయన నిజామాబాదులోనే వున్నాడు. వారి ట్రాన్స్‌ఫరు జరుగలేదు. వారు తప్పకుండా పట్టుకుంటారనే విశ్వాసం వుంది. ఆ విషయం సభ దృష్టికి తమద్వారా తెస్తాను. పోలీసుకు సంబంధించినంతవరకు గౌరవసభ్యులు కోరిన మేరకు నేను గాని నా బలగం గాని అందుకోలేకపోవచ్చు. కాని సదుద్దేశ్యంతో ప్రయత్నం చేస్తున్నాము. ఎలాంటి కల్మషంలేకుండా నిష్పక్షపాతంగా ప్రయత్నం చేస్తున్నాము.

గౌరవసభ్యులందరి సహకారం లభిస్తే యీ కార్యక్రమం జయప్రదం చేస్తామని మనవి చేస్తున్నాను.

ఇకపోతే ఫైర్ సర్వీసెస్ విషయం, జైల్సు విషయం వుంది. మిగతా విషయాలు చెప్పకుండా జైల్సుకు సంబంధించినంతవరకు చెప్పేదేమంటే అనంత నారాయణ్ ముల్లా ఆధ్వర్యములో యం. పి. ల కమిటీ వచ్చింది, జైల్సుకు సంబంధించినంతవరకు వారు సెలవిచ్చారు. జైల్సు రిఫార్మ్సు కొరకు దేశవ్యాపితంగా వారు తిరుగుతున్నారు. వారు యిక్కడికి వచ్చినప్పుడు ఒక మాట చెప్పడం జరిగింది. అదేమంటే దేశవ్యాపితంగా ఎన్నో జైళ్ళను చూడడం జరిగింది, గాని ఆంధ్ర రాష్ట్రములో చాలా చక్కగా జరుగుతున్నవని ప్రసంశించారు. ఫైరు సర్వీసెస్‌కు సంబంధించినంతవరకు యీ మధ్యన కొత్త ఎక్విప్‌మెంటును సాధించడం జరిగింది-7 టేబుల్ ల్యాడర్ అని-ఇంకా 70 లక్షల ఎల్. ఐ. సి. నుండి తీసుకొని ఫైర్ సర్వీసెస్‌కు సంబంధించిన ఎక్విప్‌మెంటును సాధిస్తున్నాము. చాలా స్థలాల్లో ఫైరు సర్వీసెస్ స్టేషన్సు కావాలని చెప్పడం జరిగింది. యిన్ ఎఫేజ్డు మేనర్ ఎక్కడెక్కడైతే అవసరమో ఆ విధంగా చేపడుతామని మనవి చేస్తున్నాను. జ్యుడిషియరీకి సంబంధించినంతరవరకు యిండిపెండెంట్ వ్యవహారము చేయాలనే మాట వుంది. దానిలో ఎలాంటి యింటర్‌ఫియరెన్సు లేదని మనవి చేస్తున్నాను. లీగల్ ఏడ్‌కు సంబంధించినంతవరకు యీ స్కీము అమలులో వుంది. కావలసిన నిధులలో యిప్పటికే అయిదు లక్షలు యివ్వడం జరిగింది. ఒక లక్ష 75 వేల రూపాయలు గవర్నమెంటు ఆఫ్ యిండియా యివ్వడం జరిగింది. దానిద్వారా అట్టడుగున వున్న సామాన్య ప్రజలకు లీగల్ ఏడ్ యివ్వడానికి ప్రయత్నం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఏడ్వకేట్సు వెల్ఫేరు అని చెప్పారు. అది యిప్పటికి అమలులో వుందని మనవి చేస్తున్నాను. దానిని రేషనలైజు చేయాలనే మాట చెప్పడం జరిగింది గౌరవ సభ్యులు. అది కూడ అమలులో పెట్టబోతున్నాము.

శ్రీ యం. ఓంకార్ : న్యాయశాఖ విషయములో పోయినసారి ప్రభుత్వము లీగల్ ఏడ్ టు ది పూర్ అనేది, ఎస్. సి, బి. సి, ఎస్. టి. అడ్వకేట్సుకు నాలుగు సంవత్సరాల దాకా స్టయిఫండు యివ్వాలనే సమస్య మీద, లోయరు కోర్ట్సు పెక్యునరీ లిమిట్సును 30 వేల రూపాయలవరకు వుంచాలని, అటువంటి బిల్లులు దాదాపు అయినవి అని గాని అవుతున్నవని గాని హామీ యివ్వడం జరిగింది. వాటి స్థితి చెప్పండి.

శ్రీ సి. జగన్నాథ రావు : పెక్యునరీ జ్యూరిస్‌డిక్షను రు. 15 వేల నుండి

80 వేల వరకు అనేది బిల్లు ఫైనలైజేషనులో వుంది, అతి త్వరలో సాధ్యమైతే యీ సెషనులో లేకపోతే వచ్చే సెషనులో తీసుకురావడానికి ప్రయత్నం చేస్తాము. జ్యుడిషియల్ ఎకాడమీ ఒకటి ఏర్పాటు చేయాలనే విషయం చెప్పడం జరిగింది. దానికి 16 లక్షల 17 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. అది 11. 4. 81 నాడుచేయడం జరిగింది. ఆ ఎకాడమీ కానిస్టిట్యూట్ అవుతుందని మనవి చేస్తున్నాను. సుప్రీంకోర్టు బెంచి యిక్కడ తీసుకురావాలని చెప్పడం జరిగింది. సుప్రీంకోర్టు యిలాంటిది పెట్టడానికి వీలు లేదని చెప్పినందున సాధ్యం అయ్యే అవకాశం లేదు. జ్యుడిషియల్ ఆఫీసర్స్‌కు ఎకామొడేషను ఏర్పాటు చేయాలనే మాట చెప్పడం జరిగింది. దానికి 4 కోట్లు పెట్టు యిన్ ఎఫీజు మేనర్ ఎక్కడెక్కడైతే కోర్టులు వున్నవో అక్కడ వారికి వసతి గృహాలు ఏర్పాటు చేయాలనే పథకాలు ఏర్పాటు చేసి త్వరలో యీ కార్యక్రమం జరుపబోతున్నామని మనవి చేస్తున్నాను.

شری محمد امان اللہ خاں - اسپیکر صاحب شری جنار دھن راؤ صاحب عدالتوں کے تعلق سے جو کہا ہائی کورٹ میں ایک بھی مسلمان جج نہیں ہے۔ مقتدر صاحب وظیفہ پر جانے کے بعد آج تک ہائی کورٹ میں ایک مسلمان جج نہیں ہے۔ ایڈیشنل جج بھی قریب قریب وظیفہ کے قریب آگئے ہیں۔ سارے آندھرا پردیش میں مسلمانوں کے تحفظ کے تعلق سے ناانصافی ہو رہی ہے اس تعلق سے آپ کیا فرمائیں گے۔

శ్రీ కె. వెంకటరామయ్య : గుత్తిలో సబ్‌కోర్టు విషయం చెప్పాను.

శ్రీ సి. జగన్నాథరావు : ఎస్. Yes, you have asked about a sub-court in Gooty and as and when the finances are available we will do it...

అందుకని చెప్పలేదు.

శ్రీ సి. జగన్నాథరావు : ఆ విషయం కూడా ప్రభుత్వ దృష్టిలో వుంది. తప్పకుండా సమయం వచ్చినప్పుడు ఎపాయింటు చేయడం జరుగుతుంది.

శ్రీ బి. నిరంజనరావు : మొన్న రెవిన్యూ మంత్రిగారు వారి పద్దు మీద మాట్లాడుతూ 150 క్వార్టర్సు రెవిన్యూ యినస్పెక్టర్సుకు కడుతున్నామని చెప్పారు. అనేక గ్రామాల్లో పోలీసు స్టేషన్సు హౌస్ ఆఫీసర్సుకు క్వార్టర్సు లేనందున ప్రైవేటు యిండ్లలో వుండడంవల్ల చాలా చిక్కులు వస్తున్నాయి. ఇప్పటికైనా ఆలోచనచేసి ఒక ఫేజ్డు ప్రోగ్రాం ప్రకారం యిండ్లు కట్టిస్తారా? కొత్త తాలూకాలను ఏర్పాటు చేశారు. మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు ఏర్పాటు చేస్తారా?

శ్రీమతి మల్లు స్వరాజ్యం : సూర్యాపేటలో సబ్‌కోర్టు విషయం అడిగాము. అక్కడి లాయర్సు అంతా వచ్చి రిప్రజెంటుచేశారు. హైకోర్టు కూడా ఒప్పుకుంది. అది సాంక్షన్ చేసారా?

శ్రీ సి. జగన్నాధరావు : అలాంటివి పెట్టాలనే అభిప్రాయం ప్రభుత్వానికి వుంది. స్థానికంగా సామాన్య ప్రజలకు అందుబాటులో వుండేట్లు కోర్టు పెట్టాలని వుద్దేశం ప్రభుత్వానికి వుంది. కాని నిధులపై అంక్షవల్ల యిన్ ఎ ఫేజ్డు మేనర్ ఎక్కడైతే అవసరం వుందో ఎక్కడైతే లిటిగేషను ఎక్కువగా వుందో దాన్నిప్రకారం ఆలోచనచేసి యీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. పోలీసు సిబ్బందికి యిండ్లు కట్టించవలసిన అవసరం వుందని నిరంజనరావుగారు అన్నారు. తప్పకుండా వారికి యిండ్లు కట్టిస్తున్నాము. సుమారు 49 పర్సెంటువరకు యీ సంవత్సరాంతం వరకు యిండ్లు కట్టించడం జరుగుతుంది. ఆ తరువాత మిగతా 50 పర్సెంటు యిన్ ఎ ఫేజ్డు మేనర్ చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ : అలంపూర్‌లో మున్సిఫ్ కోర్టు సగం కట్టి ఆపుజేశారు. కొన్ని లక్షలు ఖర్చు పెట్టారు. దానిని ఎప్పుడు పూర్తి చేస్తారు? రెండవది, డి.ఎస్.పి. సెలక్షను విషయం, కమాండెంట్సును ఎమాల్గమేట్ చేస్తారా, మదరాసు లోలాగా.

శ్రీ సి. జగన్నాధరావు : దానిపైన డిపార్టుమెంటులో ఎగ్జామినేషను జరుగుతున్నది. తప్పకుండా డెసిషను తీసుకుంటాము.

శ్రీ జయరాములు (వనపర్తి) : మహబూబ్‌నగర్‌జిల్లా అలంపూరు తాలూకా ఎర్రవల్లిపాడు గ్రామంలోని దేవాలయంలో 3 విగ్రహాలు దొంగిలించారు. ఆ విగ్రహాం ఆమాకి తీసి పట్టుకున్నారు. ఆ దొంగలను పట్టుకుని శిక్షవేసారా?

శ్రీ సి. జగన్నాధరావు : గౌరవసభ్యులు నాకు ఆ ఇన్ఫర్మేషను ఇస్తే నేను తెలుసుకుంటాను.

శ్రీ జయరాములు : వనపర్తిలో సబ్‌కోర్టు పెట్టాలని గవర్నమెంటు అంగీకరించింది. కాని ఇప్పుడు అక్కడ పెట్టడం లేదు. అది ఎందుకు పెట్టడం లేదు? వనపర్తి అని తాలూకాలకు మంచి సెంటరు. కాబట్టి అక్కడ పెడతారా?

శ్రీ ఎస్. వెంకటరామయ్య : నేను మాట్లాడినప్పుడు 2,3 విషయాలు చెప్పాను. మంత్రిగారు వాటికి సమాధానం చెప్పలేదు. ట్రాన్స్‌ఫర్ ఆఫ్ హైకోర్టు జడ్జెస్ విషయంలో మాట్లాడాను. పాలసీ విషయం నాకు తెలుసు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేయాలి.

What are the views of the State Government? Is it going to help or is it going to deffer the issue? What is the policy which we are to take up? The police stations must be located near the villages.

విలేజెస్‌ను ఇగ్నోర్ చేస్తున్నారు. క్రయిం అంతా గ్రామాలలో జరుగుతున్నది: కాని పట్టణాలలో పోలీసు స్టేషన్స్ పెడుతున్నాము. దానిని గురించి మార్పు రావాలి. ఆది ఏమి చేస్తున్నారు?

శ్రీ సి. జగన్నాధరావు : ఈ జడ్జెస్ ట్రాన్స్‌ఫర్ వ్యవహారం సుప్రీంకోర్టుకు సంబంధించిన విషయం. వారు రాష్ట్ర ప్రభుత్వం వ్యూస్ అడిగితే మేము మా వ్యూస్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. వారు మా వ్యూస్ అడగకుండా మేము ఇవ్వడం బాగుండదు.

శ్రీ కె. వెంకటరామయ్య : హైకోర్టు బెంచి కూడా ఒక రిజల్యూషను పాస్ చేసారు. ఆ విధంగా అందరూ పాస్ చేసారు. అది మంచి ప్రిన్సిపుల్.

We must have a clear thinking about this. Our State Govt., has already been asked for this and this is not a new thing.

SRI C. JAGANNATHA RAO : Sir, I am the Home Minister and even. we are having clear thinking about that point, what is the purpose of my opinion? These are the views which are not asked for.

శ్రీ సి. దాస్ : ఫైర్ స్టేషను సత్యవేడులో లేదు. ఈ మధ్య అక్కడ 100 ఇళ్ళు కాలిపోయాయి. దిక్కులేదు. ఆ ఫైరు ఇంజన్లు 36 మైళ్ళ దూరంలో ఉన్న పుత్తూరు నుంచి కాని కాళహస్తి నుంచి కాని రవాలి. అది బోర్డరు ఏరియా, బ్యాక్‌వర్డు ఏరియా. అక్కడ డబ్బు కట్టమంటే కట్టే పరిస్థితులలో లేరు. కాబట్టి బ్యాంక్‌వర్డు

ఏరియా కన్సిడరేషను క్రింద సత్యవేడులో ఫైర్ స్టేషను పెడతారా?

శ్రీ సి. జగన్నాధరావు :- అధ్యక్షా, నేను హోం మినిష్టరును. నేను నర్సా పురంకు చెందినవాడిని. నా దగ్గర కూడా ఫైర్ స్టేషను లేదు. నేను ఏమి చేయాలి. ఫేజ్డు మానర్‌లో చేయాలి.

It has got to be done in a phased manner. I have appreciation for what the Hon' ble Member has said. I would like to say that the Fire Station is given to the Sathyaweedu and for the remaining plans, the Finance Minister has got to release the funds.

శ్రీ బి. మశ్చీంద్ర రావు : జుడిషియల్ డిపార్టుమెంటులో రూలు ఆఫ్ రిజర్వేషను అమలు చేయడం లేదు. దానిని తప్పకుండా అమలు చేయాలి. సికింద్రాబాద్ కంటోన్మెంటులో ఒకటి, కాచిగూడ పోలీసు స్టేషను దగ్గర ఒకటి లేడిస్ పోలీసు స్టేషన్సు పెట్టారు. అదేవిధంగా సిటిలో ఇంకమైనా లేడిస్ పోలీసు స్టేషన్సు పెట్టే ఆలోచన ఉందా ? పోలీసు ఆర్డర్లీలకు ఎలవెన్సు ఇవ్వడం లేదు. పోలీసు ఆఫీసర్సు ఆర్డర్లీ ఎలవెన్సు తీసుకొంటున్నారు. వారు పోలీసును ఉపయోగించు కుంటూ అర్డర్లీ ఎలవెన్సు తీసుకొంటున్నారు. అందుచేత పోలీసు వారికి కూడా ఆ ఎలవెన్సు ఇవ్వాలని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. జగన్నాధ రావు : లేడిస్ పోలీసు స్టేషన్ విషయం ప్రభుత్వ ఎగ్జామినేషనులో ఉంది. ఈ ఆర్డర్లీల వ్యవహారం యదార్థం కాదు. ఆఫీసర్సుకు ఆ ఎలవెన్సు దొరుకుతున్నది. వారు వారి మనుషులను పెట్టుకొని వ్యవహారం చేసుకొంటు న్నారు. రూలు ఆఫ్ రిజర్వేషను అక్కడ ఉంది.

It is being followed and I cannot ignore it.

శ్రీ వి. ఎలయ్య (సంతనుత్తలపాడు) : మన రాష్ట్రంలో హరిజనుల, వెనుకబడిన తరగతులవారి మీద జరుగుతున్న దౌర్జన్యాల సందర్భంలో కేసులు పెడుతున్నారు. కాని దౌర్జన్యం చేసినవారు వచ్చి పోలీసువారికి కలిస్తే కేసులు పోతున్నాయి కోర్టులలో. అందుచేత ఎక్కడైతే కేసులు బుక్ చేసారో ఆ కేసులు సక్రమంగా చేయకపోతే వారిపైన తగు యాక్షను తీసుకోవాలి. ఎక్కడైతే దౌర్జన్యం జరుగుతుందని ఫోనుద్వారాకాని వైర్లెస్‌ద్వారా కాని అక్కడున్నటువంటి సిబ్బందికి తెలియజేస్తే దానిని కంట్రోలు చేయడానికి ఆ సిబ్బంది అక్కడికి వెళితే లా అండ్ ప్రోబ్లంను కంట్రోలు చేయడానికి వీలుగా ఉంటుంది. ఈనాడు గ్రామాలకు, 20,-30 మైళ్ళదూరంలో పోలీసు స్టేషను ఉంటున్నది.అక్కడున్నటువంటి ఎస్.ఐ కి ఎటువంటి

వాహనంలేదు. అది ఏర్పాటు చేస్తామని మంత్రిగారు చెబుతున్నారు. పోలీసు స్టేషన్సుకు స్వంతబిల్డింగ్సు ఉండడం లేదు. అద్దె బిల్డింగ్సులో ఉంటున్నాయి. అందుచేత వాటికి స్వంతబిల్డింగ్సు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. పోలీసువారు బుక్ చేసిన కేసులలో 90% ఫెయిల్ అవుతున్నాయి. అవిధంగా ఫెయిల్ కాకుండా తగు చర్యలు తీసుకొని వాటికి న్యాయం జరిగేట్లు చూస్తారా ?

శ్రీ కె. నరసింహారెడ్డి (భువనగిరి) : నేను గత మూడు సంవత్సరాల నుంచి ఒక విషయం మనవిచేస్తున్నాను. మాదగ్గర షరిలాంటి ఇన్సిడెంటు జరిగి నప్పుడు జరిగిన కేసులు ఉపసంహరణ గురించి మంత్రిగారు ఏమీ చెప్పడం లేదు. దానిని గురించి ఒక నిర్ణయం తిసుకున్నారు కాని ఇంతవరకు ఇంప్లిమెంటు కాలేదు. అది ఎంతవరకు వచ్చింది ? ఆ కేసులను విత్ డ్రా చేయాలని కోరుతున్నాను. శ్రీ ప్రభాకర రెడ్డిగారు హోం మినిస్టరుగా ఉన్నప్పుడు అడిగితే విత్ డ్రా చేసామని అన్నారు కాని జరగలేదు. పోలీసు స్టేషన్సుకు సరైన స్టేషనరి ఇవ్వడం జరగడం లేదు. పోలీసువారు తమ జేబులలోనుంచి స్టేషనరీకి పెట్టాలంటే మనం అవినీతిని ప్రోత్సహించినట్లు అవుతుంది. అందుచేత వారికి సరిపోయేదంత స్టేషనరీ సప్లయి చేస్తారా, లేదా ?

శ్రీ బి. రామారావు (జగ్గయ్యపేట) : పోలీసు స్టేషన్స్ వారు జిల్లా హెడ్ క్వార్టర్సుకువెళ్ళి స్టేషనరీ తెచ్చుకునే పరిస్థితి ఉంది. అక్కడికి వెళితే వారికి రు.30.40ల విలువగల స్టేషనరీ ఇస్తారు. అక్కడనుంచి జిల్లా హెడ్‌క్వార్టర్సుకు వెళ్ళడానికి రు. 30.40లు ఖర్చు అవుతుంది. అందుచేత వారికి కావలసిన స్టేషనరీని అక్కడే కొనుక్కునే పరిస్థితి ఏర్పాటు చేస్తారా? పోలీసులకు ఏదైతే రిస్కు ఎలవెన్సు ఇస్తున్నారో అది ఫైర్ సర్వీసు ఎంప్లాయీస్‌కు కూడా ఇవ్వాలి. ఫైర్ సర్వీసు ఎంప్లాయీస్ కూడా 12 గంటల డ్యూటీ చేస్తున్నారు. కనుక పోలీసువారితో సమానంగా రిస్కు ఎలవెన్సు ఇవ్వాలి. అదే విధంగా Risk Allowance to the Fire Services people and surrendering of Earned Leave facilities etc., కూడా ఇప్పించే ఏర్పాటు చేస్తారా?

డా॥ ఎస్. చంద్రమౌళి : నేను ఫైనాన్షియల్ కమిట్‌మెంటు లేనిది ఒక సూచన చేసాను. జాంద్రపేటలో పోలీసుస్టేషను లేదు. కాని 11 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈపురుపాలెంకు ఎటాచ్ చేశారు. అందుచేత ఆ విధంగా కాకుండా చీరాలకు కాని రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న వేటపాలెంకు కాని దానిని ఎటాచ్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ జగన్నాధరావు: జాండ్రపేట వ్యవహారం చెప్పారు. అది చేస్తున్నాము.

డా॥ ఎస్. చంద్రమౌళి : చీరాల బస్సుస్టేషను చాలా కంజెస్టెడ్‌గా ఉంది. ఆ ప్రక్కనే పోలీసు క్వార్టర్సు ఉన్నాయి. అవి నిరుపయోగముగా ఉన్నాయి. అది మొత్తం కలిపి ఒక ఎకరంపైన ఉంటుంది. దానిని బస్ కాంప్లెక్స్ చేయమని అడిగాము. దానికి డివిజినల్ మేనేజరు అనుకూలంగా రిపోర్టు ఇచ్చారు. పోలీసు క్వార్టర్సు గోష్ఠి అనే ప్రదేశానికి తరలించాలిని దీనికి గోష్ఠి వారు కూడా సుముఖంగా ఉన్నారు. అది చేస్తే కంజెషను తగ్గుతుంది.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు : ఒక నేరానికి శిక్షగాని జైలులో శిక్ష అనుభవించే విషయంలోగాని హేబిట్యువల్ క్రిమినల్‌కి ఏదో ఒక స్పర్ ఆఫ్ ది మొమెంటులో అనుకోకుండా సోషియో ఎకనామిక్ పరిస్థితిలో గాని ఏదైనా ఇవెన్సు కమిట్ చేస్తే దీనికి కొంత డిఫరెన్షియేట్ చేసి వారి మానసిక దృక్పథంలో మార్పు తీసుకువచ్చేదానికి పనికివచ్చేటట్లు చేస్తే బాగుంటుంది. తరువాత మా వుయ్యూరులో పోలీసు స్టేషను అక్కడ కె.సి.పి. మేనేజిమెంటు పోలీసు స్టేషను కట్టడానికి ప్రోమిస్ చేసింది కాని మీరు దానికి పర్మిషన్ ఇవ్వలేదట. వారు కట్టడానికి సిద్ధముగా ఉన్నారు. తగిన అర్డర్సు ఇప్పించమని కోరుతున్నాను.

శ్రీ సి. జగన్నాధరావు : షకీలా బీ విషయం చెప్పడం జరిగింది. కేసుకి సంబంధించిన విషయం. దానిని విత్‌డ్రా చేయమన్నారు అది కోర్టులో ఉంది.

శ్రీ ఎన్ నరశింహారెడ్డి : కోర్టులో అది అమాయకుల మీద పెట్టారు. ఇది వరకు ముఖ్యమంత్రిగారు కూడా కేసులు ఉపసంహరించుకుంటామని చెప్పి హవుసులో చెప్పడం జరిగింది. వీరంతా అలవాటుగా ఆందోళనచేసే వారు కాదు. ఇప్పటికి మూడు సంవత్సరాలనుంచి నల్గొండకు తిరుగుతున్నారు. లేకిపు మీద కూడా పెట్టారు. వారంతా కష్టము చేసుకుని బ్రతికే వారు.

శ్రీ సి. జగన్నాధరావు : నేను తప్పకుండా ఏదైతే ఇదివరకు హామీలు ఇవ్వడం జరిగిందో ఆ విధంగా దానిమీద తగు చర్య తీసుకుంటామని మాత్రం మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్: ఇది వరకు చర్చలు జరిగాయి. ఈ రోజున మళ్ళీమేము అడుగుతున్నాము. అన్నివైపులనుంచి కోరుతున్నాము. ఆనాడు ఒక సంఘటన జరిగింది. రాష్ట్రమంతా కలవర పరచిన సంగతే. మా అందరి సహాయమంతో పరిస్థితి

ప్రశాంతించింది. అటువంటప్పుడు ప్రజలమీద మరల మీరు పెట్టే కేసులు ఉపసంహరించుకోండి. అదే మా కోరిక.

శ్రీ జగన్నాధరావు : పోలీసు స్టేషను పైన పబ్లిక్ ప్రోపర్టీపైన కాని అటువంటి దానిపైన ఏమైనా జరిగినప్పుడు గాని ఏ ప్రభుత్వం గాని ఊరుకోదు.

శ్రీ ఎం. ఓంకార్: షరీఫాబీబీని రేప్ చేసినందుకు గాని ఆమె భర్తను హింసించినందుకు గాని హత్య చేసినందుకు గాని ఏ పోలీసు మీద కేసు పెట్టారు?

శ్రీ సి. జగన్నాధరావు : ఆ కేసు వచ్చింది. నా ప్రిడిసెసర్సు ఏమైనా హామీ ఇచ్చిన పక్షంలో నేను బద్ధుడనవుతాను. తప్పక చూస్తాను. రికార్డులో చూడకుండా నేను ఇక్కడ హామీలు ఇవ్వలేను. గౌరవసభ్యులు రామారావుగారు ఫైర్ సర్వీస్ గురించి చెప్పడం జరిగింది. దానికి నేనుపైనాన్సు మినిష్టరు గారితో మాట్లాడతాను. వారితో సమావేశముజరిపి వీరి న్యాయమైన కోరికలు ఏవైతే ఉన్నాయో అని అన్నీ ఒప్పుకుంటాం జైలు డిపార్టుమెంటుకి సంబంధించిన సమస్యలు కూడా పరిష్కారం చేస్తామని మనవి చేస్తున్నాను. హేబిట్యుయల్ క్రిమినల్సుకి ఏదో ఉద్రేక పరిస్థితులలో క్రైమ్ చేసిన వారి డిఫరెన్షియేషన్ ఉండాలి అన్నారు. అటువంటిది ఎప్పుడూ ఉంటుంది, వుయ్యూరు. పోలీసు స్టేషనుకి మేము ఒప్పుకోవడం జరిగింది. అది నిర్మాణం జరుగుతుంది.

శ్రీ కె. వెంకటేశ్వరరావు (కోల్లాపూర్) : పోలీసు ఎన్.జి.ఓ.ల ఎసోసియేషన్‌తో సంబంధం ఉన్న అధికారులను తొలగించబడినవారిని ప్రోంప్టుగా, పోజిటివ్‌గా రీఇన్‌స్టేటు చేసే ఆలోచనతో నిర్ణయం తీసుకోడానికి అంగీకరిస్తారా?

శ్రీ ఎన్. నరశింహారెడ్డి : ప్రతి పోలీసు స్టేషనుకి ఒక వెహికిలు ఉండాలి అని అన్నారు. పర్టిక్యులర్‌గా సిటీలో ముషీరాబాదులో ఒక వెహికిలు కావాలని ఎంత కాలం నుంచో రిప్రజెంటు చేస్తున్నాము. అది హెవీ పోలీసుస్టేషను. దానికి తొందరగా ఒక వెహికిలు ఇప్పిస్తారా?

శ్రీ సి. జగన్నాధరావు : గౌరవసభ్యులు వారికి తీసుకుని నా దగ్గరకు వచ్చారు. ఒక సమావేశము ఏర్పాటు చేశాము. అది ఈ రోజుకి పోస్టుపోన్ చేయడం జరిగింది. సమావేశము జరిగిన తరువాత ఈ సమస్యలు అన్ని పరిష్కరించే ఉద్దేశంతో ఉన్నాము. అక్కడ ఇవి అన్ని సార్టు అవుట్ చేసి ఏ విధంగా పరిష్కరించాలో ఆలోచిస్తామని మనవి చేస్తున్నాను.

p.m. శ్రీ కె. ప్రభాకరరావు : లక్ష్మీకాంతమ్మ గారిక్కి ఎవరు చెప్పారోగాని, మినిమం పెన్షన్ రు. 15 ఇస్తున్నారని అన్నారు. నాకు తెలిసినంతవరకు రు. 100 లు మినిమం పెన్షన్ ఇస్తున్నారు. నాకు ఆ.జీ.ఓ. చూపిస్తే చూస్తాను.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ : రు. 15 లు పెన్షన్ పుచ్చుకొన్న వ్యక్తిని కూడా తీసుకొని వస్తాను. పాత డిస్ట్రిక్ట్ బోర్డులో పనిచేస్తున్నాడు అతను.

శ్రీ కె. ప్రభాకరరావు : మినిమం రు. 100లు ఇస్తున్నాము. మొన్న డి.ఎ. పెంచిన ప్రకారం వాళ్ళకు రు. 140 లు అయింది. ఓంకార్‌గారు కొన్ని టెక్నికల్ డిఫికల్టీస్ వున్నాయని అన్నారు. పెన్షన్ పేమెంట్ విషయంలో ఇప్పుడు చాలా సింప్లిఫయి చేశాము. రిటైర్‌మెంట్‌కు 18 నెలల ముందుగా పెన్షన్ పేపర్స్ తయారుచేయడం కంప్లీటు చేయాలి. ఆరు నెలల ముందుగా ఏ.జి.కి వెళ్ళాలి. రిటైర్‌మెంటు నాటికి అవన్ని పూర్తి చేయాలి. ఆవిధంగా రూల్సును కూడా మార్చి చేశాము. అంతేకాకుండా 90 పర్సెంట్ ప్రాబబుల్ పెన్షన్ వెంటనే రిలీజ్ చేయాలి. సర్వీసు రిజిష్టర్సు ఎక్కడయినా మిస్‌ప్లేస్ అయితే అఫిడవిట్‌లో కొల్లేటరల్ ఎవిడెన్స్ తీసుకొని, హెడ్ ఆఫ్‌ది డిపార్టుమెంట్ సర్టిఫికెట్ ఇస్తే చాలు. ఈ విధంగా ప్రొసీజరును సింప్లిఫయి చేశాము. యింకా ఏమైనా చేయవలసి వుంటే, చేస్తాము, ఒవైసీగారు మోతీగల్లీలో పెన్షన్ పేమెంట్ ఆఫీసు చాలా దూరంగా వుందని, అది చాలా రద్దీగా వుందని అన్నారు. దాన్నిప్పుడు డీసెంట్రలైజ్ చేశాము. నాలుగుచోట్ల పెట్టాము. యింకా అవసరమైతే 2-3 చోట్ల పెట్టడానికి ప్రయత్నము చేస్తాము. చంద్రమౌళిగారు వృద్ధాప్య పెన్షన్ గురించి చెప్పారు. దీనికి ప్రత్యేకంగా సిబ్బందిని పెంచాము ఎస్.సి కి సంబంధించినంతవరకు సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంట్ ఒక కొత్త సూచన చేసింది. దాని ప్రకారం డైరెక్టర్ జనరల్, పోస్టాఫీసెస్‌తో మాట్లాడుతున్నారు. అది ఏమిటంటే జిల్లాకు సంబంధించిన వృద్ధాప్య పెన్షన్ కేసులన్నీ మంజూరు చేసినవి, జిల్లా హెడ్‌క్వార్టర్ పోస్టాఫీసుకు పోతాయి. వృద్ధాప్య పెన్షన్ దారులు ఏఏ గ్రామాలలో వుంటారో అక్కడ పోస్టాఫీసులో సేవింగ్ అకౌంట్ ఓపెన్ చేస్తారు. దానిలో మంజూరు అయిన పెన్షన్ కెడిట్ అవుతూ వుంటుంది. మధ్యలో రూపాయి గాని, ఐదు రూపాయలు గాని డ్రా చేయటానికి మరొకరికి అవకాశముండదు. ఈ విధంగా ప్రొసీజరును సింప్లిఫయి చేశాము.

శ్రీ బి. నిరంజనరావు : ఇది ఆదర్శవంతంగా బాగా వుంది. కాని కనీసము సంవత్సరానికి ఇవ్వవలసిన ఎమౌంట్ అయినా పోస్టాఫీసు ఎకౌంటులో జమకాకపోతే పోస్టు మాష్టరును కొడతారు. ఎకౌంట్సులో పడేటట్లు చూడాలి.

**(Mr. Deputy Speaker in the Chair)**

శ్రీ కె. ప్రభాకరరావు :- తప్పుగ బిగే వారికి పెన్షను యివ్వడం లేదు. వృద్ధులకు ఇస్తున్నాము.

శ్రీ ఎం. ఓంకార్ :- డి. ఆర్. డి. ఎ. స్కీములో అకౌంట్స్ ఆఫీసర్లు వుంటున్నారు. ఈ మధ్యన వాళ్ళను పేరెంట్ బాడీకి పంపాలనే ఒక ఆలోచన వున్నట్లు కనబడుతున్నది. అది చేస్తే రెండు రకాల నష్టాలువస్తాయి. ఒకటి, డి. ఆర్. డి. ఎ. వండ్సుని ఆపి అమలు జరిపే విషయంలో అకౌంట్స్ ఆఫీసర్లు లేకపోతే, వుండి, చేయవలసిన కంట్రోల్, డిసిప్లిన్ పోతుంది. అరాచకం ఏర్పడుతుంది. రెండవది, వాళ్ళు మరల పేరెంట్ బాడికి వస్తే ప్రమోషన్ ఎవెన్యూస్ వాళ్ళల్లో మిగతావాళ్ళకు దెబ్బతీస్తాయి. ఇది దృష్టిలో పెట్టుకొని వాళ్ళను వాపసు పంపకుండా, అక్కడే కొనసాగేటట్లు చేసారా ?

శ్రీ కె, ప్రభాకరరావు :- ప్రథమంగా నా దృష్టికి తెచ్చారు. ఆలోచన చేస్తాను

శ్రీ బి. రామారావు :- పి. ఎ. ఓ. ఆఫీసులో బిల్స్ చాలా పెండింగులో పడుతున్నాయి. అంటీకరప్షన్ డిపార్టుమెంటు వాళ్ళు కూడా కొంత పే చేసి బిల్సు తీసుకొని వస్తున్నారు. పి. ఎ. ఓ. ఆఫీసులో సక్రమంగా పనిచేసేటట్లు చేస్తారా ? లేకపోతే ఫయినాన్స్ డిపార్టుమెంట్ నుండి డైరెక్టుగా బిల్సు ఇచ్చే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ పి. అమ్మిరెడ్డి :- ప్రతి తాలుకా హెడ్‌క్వార్టరులో కూడా ట్రెజరీ ఓపెన్ చేస్తామని అన్నారు. మా రాయవరం తాలూకా ఏర్పడి 8 సంవత్సరాలు అయింది. కాని ఇంతవరకు ట్రెజరీ ఓపెన్ చేయలేదు. వెంటనే ఓపెన్ చేసే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ కె. ప్రభాకరరావు :- నేను ఒక విషయం చెప్పడం మరచాను. కోరిన కోరికలన్నీ తీర్చాలంటే ఎన్నో కోట్లు కావాలి అని ఒకసారి అంచనా వేశాను. ఈ చర్చల సందర్భములో సభ్యులు చెప్పిన సూచనలన్నీ ఇంప్లిమెంట్ చేయాలని అంటే ఎన్ని వేల కోట్లు కావాలో ఒకసారి సభ్యులముందు పెడతాను, అన్ని వేల కోట్లు ఎట్లా తెస్తారో మీరే సలహాలివ్వండి. రామారావు గారు పి. ఎ. ఓ. ఆఫీసులో బిల్సు పెండింగు చాలా కాలం పడుతున్నదని అన్నారు, ఒక పర్టికులర్ కేసులో పి. ఎ. ఓ. సరిగ్గా చేయలేదని వారు ఏదయినా చెబితే, దానిని గురించి చర్య తీసుకోవచ్చు. ఫలాని వారి దగ్గర నుండి లంచాలు తీసుకొంటున్నారని అంటే సూచన చెబుతాను అందుకు.

శ్రీ బి. రామారావు :- పోలీసు డిపార్టుమెంటు వారు లంచాలు యిచ్చి, బిల్సు తీసుకొని రావలసి వస్తున్నది. మరి మిగతావారి కథ ఏమి చెప్పాలి ?

(జవాబు లేదు)

శ్రీ వి. వెంకటేశ్వరరావు :- అధ్యక్షా స్టేషనరీ ఎండ్ ప్రింటింగ్‌కుసంబంధించి ఒక రిద్దరు గౌరవ సభ్యులు తమ అభిప్రాయలను చెప్పారు. సమాధానముకూడా అంత వరకే పరిమితం చేస్తున్నాను. మిగతా విషయాలు డిమాండ్సు నోట్సులో పొందుపర చడం జరిగింది. ఓంకారు గారు చెబుతూ, ప్రింటింగ్ మిషిన్స్ పూల్‌గా యుటిలైజ్ కావడం లేదని, అందులో సెంట్రల్ ప్రెస్‌లో దాదాపు పది మిషన్స్ చెడిపోయి వృధాగా పడివున్నాయని అన్నారు. అదేవిధంగా, 14 లినోటైపు మెషిన్స్ అందులో 8 పనికిరాకుండా పోయాయని అన్నారు. ప్రింటింగ్ సెక్షన్‌లో విరవిగా ప్రింటెడ్ మెటీరియల్ ఫయిలప్ అయిందని వాటిని లిఫ్ట్ చేయాలని ఇట్లాంటి విషయాలు అన్నారు. ఇందుకుగాను, ప్రింటింగు ప్రెస్‌లో సెంట్రల్ ప్రెస్‌కు సంధించినంతవరకు వారు చెప్పింది వాస్తవము. అందులో పది మిషిన్సే కాదు. ఇంకో అఫ్‌సెట్, రెండు ఆప్టో మెషిన్స్ పనికిరాని స్థితిలో వున్నాయి. అంటే దాని లైఫ్ అయిందిపోయింది అన్నమాట. ప్రింటింగ్‌సెక్షన్‌లో అన్నిచోట్ల మొత్తము 87 వుండగా ఇందులో 50 పర్సెంట్ ఎక్కువగా పూర్వము హైదరాబాదు కాలములో కొన్నవే వున్నాయి. ఒక్కొక్క మిషన్‌కు ఎఫెక్టివ్ లైఫ్ 20 సంవత్సరములుంటుందని ఎక్స్‌పర్ట్స్ చెబు తున్నారు. మనం 40-50 సంవత్సరాలయినా వాటిని వాడుతున్నాము. ఇపుడు చెప్పిన సంఖ్య 10, మరో రెండు మెషిన్స్ వాటి లైఫు దాటినా వాడుతున్నామంటే, దానికి సంబంధించిన ఆర్డరు ఏదైతే ప్లేస్ చేస్తున్నామో, దానిని గురించి ఎక్స్‌పర్ట్స్, క్రొత్త మిషన్స్ అంత సులభంగా రావడం లేదని అన్నారు, ఇంపోర్ట్ చేసుకొనే విషయంలో ఇది చాలా దీర్ఘకాలంతో కూడుకొన్నది. అసలు అది సాధ్యము కాకుండా వుంది. కేంద్ర ప్రభుత్వము కూడా, ఇతర దేశాలనుండి ఈ మెషిన్స్ తెప్పించే విషయాన్ని అంతగా ప్రోత్సహించడం లేదు. దేశంలో తయారయ్యేవాటికి ఎక్కువ ప్రోత్సాహము యిస్తున్నది.

ఈ ప్రింటింగు మిషనరీ కొరకు మనదేశంలో తయారయ్యే వాటికి మాత్రమే ఆర్డర్సు యిస్తున్నాము. ఈ ప్రింటింగు మిషీన్స్‌ను హెచ్. ఎం. టి. సంస్థ కూడా తయారుచేస్తున్నది. ఆ సంస్థకు కూడా ఆర్డర్సు యివ్వడం జరిగింది.

శ్రీ ఎం. ఓంకార్ :- ఇప్పుడు గవర్నమెంటు ప్రెస్‌లలో ఉన్న ప్రింటింగు

మిషనరీ లైఫ్ అయిపోయింది. అందువల్లనే అవి మూలపడి పోయినవి అనే మాట మంత్రిగారు అన్నారు. టెక్నికల్‌గా ప్రింటింగు మిషనరీ లైఫ్ అయిపోయింది అనే దానిలో వివాదము లేదు.

శ్రీ వి. వెంకటేశ్వరావు : ఇప్పుడు యీ మిషనరీకి లైఫ్ అయిపోయింది అంటే డబ్బు శాంక్షన్ చేయము అంటారు. అందువల్ల ఆ మాట అంటే ప్రమాదం ఉంది.

శ్రీ ఎం. ఓంకార్ : మంత్రిగారి సానితనం ఒప్పుకున్నారు అన్ని భరించవల సిందే. పాత మిషనరీ లైఫ్ అయిపోయింది కాబట్టి కొత్త మిషనరీ కొనడం అనేది చాలా అవసరం. ఎందు కంటే ఇపుడు చిన్న చిన్న విడిభాగాలు మార్చడానికి కూడా 6 సంవత్సరాలు కాలం పడుతున్నది. ఇది చేతకాని తనంగానూ, అసమర్థతగానూ తయారు అయింది. ఆ పాయింటునే నేను నొక్కి చెబుతున్నాను. ఇపుడు ఒక ఆనెస్టు ఆఫీసరును పంపి వెరిఫై చేయిస్తే యీ విషయంలో ఆయన ఏమి చెబుతాడో చూడండి. ప్రింటింగ్ అండ్ స్టేషనరీ డైరెక్టర్ స్వయంగా యీ విషయం చెప్పారు. ప్రయివేటు ప్రెస్‌లు అయితే యీ విధంగా జరుగదు. ఇది ఏదో పబ్లిక్ సొమ్ము కాబట్టి వృధాగాపడి ఉంటున్నది. బాధ్యతగా దానిని ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ వి. వెంకటేశ్వరరావు : ఫుల్ యుటిలైజేషన్ ఆఫ్ మిషనరీ లేదనేదీ, తరుచుగా అది రిపైర్స్ వస్తున్నదనేది వాస్తవమే. చిన్న రిపైర్ అయినా కాని దానిని రిపైర్ చేయడానికి మూడురోజులు పడుతుంది.

శ్రీ ఎం. ఓంకార్ : రోజులు కాకుండా రెండు, మూడు నెలలు, సంవత్స రాలు కూడా రిపైర్స్ చేయడానికి టైము పడుతున్నది.

శ్రీ వి. వెంకటేశ్వరరావు : అట్లాగు ఏమీ జరగడంలేదు. సగానికి పైగా ఉన్న మెషనరీ చాలా పురాతనమైనది కనుక చాలా ఫ్రీక్వెంట్‌గా పాడైపోతున్నాయి. అందువల్ల ఫుల్ యుటిలైజేషన్ జరగడంలేదు. ఇపుడు క్రొత్తగా మెషనరీ కొనడానికి ఆర్డర్సు చేయడం జరిగింది. ఇక్కడ సెంట్రల్ గవర్నమెంటు ప్రెస్‌కు 2. హైకోర్టు ప్రెస్‌కు రెండు, కర్నూలు ప్రెస్‌కొరకు 8 మెషన్లు ఆర్డర్సు వేయడం జరిగింది. ఈ కొత్త మెషన్లు యింకా రాలేదు. వచ్చిన తరువాత యీ జరుగుతున్న ప్రింటింగు జాప్యంలో నివారణ జరగవచ్చును. ఇక వర్కు టరన్ ఓవర్ విషయంలో అంతగా జాప్యం లేదు. 1979-80లో 8,000 జాబ్స్ చేసారు. 1980-81లో 8682 జాబ్, 1981-82 సంవత్సరంలో 8882 జాబ్స్ చేయడం జరిగింది. అంటే దాదాపు గత

సంవత్సరం జరిగిన వర్కు యీ సంవత్సరం కూడా జరిగింది. ఇక పెండింగులో వర్కు ఉండడానికి కారణం ఏమిటంటే యీ మధ్య ఎలక్షన్సు వచ్చినవి. సివిల్‌బాడీ కో-ఆపరేటివ్ ఎలక్షన్సు కొరకు బాలెట్ పేపర్సు అచ్చు వేయడానికి ప్రాయారిటీ యిచ్చినందువల్ల యీ జాప్యం జరిగింది.

శ్రీ ఎం. ఓంకార్ : ఏదో మంత్రిగారు ఒకటి చెప్పారు కాబట్టి దానిని వారు సమర్థించుకోవచ్చును. కాని 1979 సంవత్సరం నుంచి పెండింగు జాబ్ ఆర్డర్సు 2846 వరకూ ఉన్నాయి. అసలు ఏ ప్రెస్ కూడా యీ పని చేయలేకపోతున్నది. 1971 సంవత్సరంలో పెండింగులో ఆర్డర్సు ఉన్నాయనీ అవే పెండింగు ఆర్డర్సు కంటిన్యూ అవుతున్నాయని అని మంత్రిగారు సమర్థించుకుంటే అది జవాబు అనిపించు కోదు.

శ్రీ వి. వెంకటేశ్వరరావు : ఓంకార్‌గారు అన్నమాట వాస్తవమే. కాని నేను టరన్ ఓవర్ విషయం చెప్పాను. గత 8 సంవత్సరాల నుంచి 10,000 జాబ్ ఆర్డర్సు చేయవలసి ఉంటే యింకా 2,000 జాబ్ ఆర్డర్సు పెండింగులో ఉన్నాయి. దానికి కారణాలు ఏమిటంటే యీ వర్కర్సు ఆబ్‌సెంటీస్ కూడా జరగడంవల్ల కూడా జాప్యం జరిగింది. దానిని అరికట్టడానికి రూడా ఓవర్‌టైమ్ పేచేస్తున్నాము. అందువల్ల 80 శాతంవరకూ ఆబ్‌సెంట్ అయ్యే పరిస్థితి తగ్గింది. ఇకపోతే బైండింగ్ సెక్షన్‌లో ప్రింటింగ్ మెటీరియల్ ఫైల్ అప్ అవడం విషయంలో అది కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామి నేషన్స్ ప్రింటింగు వర్కు. వారికి వారి ప్రింటింగ్ మెటీరియల్ లిఫ్ట్ చేసుకోవలసిందిగా 4,5 సార్లు రిమైండ్ చేయడం జరిగింద.

శ్రీ ఎం. ఓంకార్ : ఈ బైండింగు సెక్షను-వర్కు-వేరు, కమీషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్‌కు సంబంధించిన వర్కు వేరు. అదే కాకుండా ప్రెస్‌లోని పేపర్ దగ్గర వేస్టు మెటీరియల్ పనికిచ్చేది కూడా కుప్పగా పడి ఉంది. ఈ మూడు వేరు వేరు అంశా లుగా తీసుకోవాలి. అంతేకాకుండా చాలా వర్కు పెండింగులో ఉందని 80,40 లక్షల రూపాయలు ఓవర్‌టైము వర్కర్సుకు యిస్తున్నారు. అయినా కాని యింకా ఎందుకు వర్కు పెండింగులో ఉంటోంది?

శ్రీ వి. వెంకటేశ్వరరావు : రు. 40 లక్షలు ఓవర్‌టైము ఎలవెన్సు క్రింద-యిచ్చినది కూడా వాస్తవమే. ఈ సంవత్సరం రు. 80 లక్షల దాకా యిచ్చాము. పంచా యతీరాజ్ ఎలక్షన్సులో బాలెట్ పేపర్సు ఎక్కువగా ప్రింటింగు కావలసి రావడంవల్ల ఓవర్‌టైము పేమెంటు చేయవలసి వస్తున్నది. అంతేకాకుండా ప్రతీ సంవత్సరం బడ్జెటు మూలంగా కూడా ఓవర్ టైముకు వర్కర్సును తీసుకోవలసి వస్తున్నది. ఇక్కొన్నిక్కువుడు

రాత్రిపూట కూడా ఫుల్‌గా పనిచేయించవలసి వస్తున్నది. దీని ఫలంగా ప్రతీ సంవత్సరం సగటున ఓవర్‌టైము ఎలవెన్సు క్రింద 30,40 లక్షలు గాను ఖర్చు జరిగింది.

శ్రీ సి. దాస్ : ఓవర్‌టైము పేమెంటు యీ సంవత్సరం 80 లక్షలు పే చేసినట్లు మంత్రిగారు చెబుతున్నారు. ఈ సంవత్సరం రీజినల్ ప్రెస్‌లు వరంగల్, విశాఖపట్నం, తిరుపతిలో పెడుతూ యీ సెంట్రల్ ప్రెస్‌ను వికేంద్రీకరణ చేయాలని ప్రపోజల్ ఉంది. అంతేకాకుండా విజయవాడ ప్రెస్ కన్‌స్ట్రక్షన్ ప్రారంభం అయింది. దానికి మెషనరీ ఏమైనా వచ్చిందా? దానిని ఎప్పుడు స్టార్టు చేస్తారు? ఈ ప్రెస్‌ల నిర్మాణం జరిగితే ఓవర్‌టైము పేమెంటు చేయవలసిన అవసరం లేకుండా ఉంటుంది కదా?

శ్రీ వి. వెంకటేశ్వరరావు : విజయవాడ ప్రెస్ యీ సంవత్సరం డిసెంబరు ఆఖరులోగా ప్రారంభం కావచ్చును. ఇపుడు బిల్డింగు పని, ఎలక్ట్రిసిటీ వైరింగ్ యితర కార్యక్రమాలు అన్నీ జరుగుతున్నవి. అత్యవసరమైన సిబ్బంది నియామకం కూడా అక్కడ జరిగింది. మెషనరీకి కూడా ఆర్డర్సు చేయబడ్డవి. అందులో ఒక మెషీను కూడా వచ్చింది. అది ఇన్‌స్టాలేషన్ జరుగుతోంది. ఇక వరంగల్ విషయం యిదివరకే మనవి చేసాను. విశాఖపట్నం విషయంలో కూడా వేరే ప్రెస్ పెట్టాలని ప్రపోజల్ ఉండి ఉండేది. కాని గతసంవత్సరం ఆ ప్రపోజల్‌ను ఆమోదించలేదు దానిని ఏర్పాటు చేయడానికి డబ్బు కొరతవల్ల పోస్టుపోను చేయవలసి వచ్చింది. ఈ సంవత్సరం మాత్రం మరల ఆ ప్రపోజల్‌ను పునరుద్ధరించాలని ప్రయత్నిస్తున్నాము. ఈ విషయంలో డైరెక్టరు ఆఫ్ ప్రింటింగు ప్రాథమిక చర్యలు తీసుకుంటున్నారు. తిరుపతిలో కూడా ఒక ప్రెస్ స్టార్ట్ చెయ్యాలనే ప్రపోజల్ వుంది. అది కూడ కన్సిడర్ చెయ్యడం జరుగుతుంది.

శ్రీ బి. మచ్చేందరరావు : ఆఫ్‌సెట్ మెషినరీని టెండర్సు పిలిచే కొంటున్నారా? అలాగే లినో టైపు విషయం కూడా వుంది. డిపార్టుమెంటు ఆడిట్ చేసింది. అప్పుడు బయటకు వచ్చిన వాటిని ఎట్లా పరిష్కరిస్తున్నారు?

శ్రీ వి. వెంకటేశ్వరరావు . లినో టైపు మెషిన్స్ మొన్నటివరకు తెలుగు ముద్రణకొరకు వుపయోగించలేదు. ఐతే వీటిని వద్దనే వుంచకుండా, ఇతర భాషల కొరకు వుపయోగించడం జరిగింది. మొన్ననే తెలుగుకు సంబంధించి రిసెర్చి సెల్ ఒక లిపి తయారుచెయ్యడం జరిగింది. అది ప్రయోగానికి సిద్ధంగా వుంది. ఇప్పుడు లినోటైపు తెలుగుకు సంబంధించి కూడా వాడటం జరుగుతున్నది. ఐతే, దానిని నడపడానికి ట్రెయిన్ వ్యక్తులు దొరకడం లేదు. అందుకొరకు, ట్రెయినింగ్ యిచ్చే కార్య

క్రమం కూడా తీసుకోవడం జరుగుతున్నది. శోభనాద్రీశ్వరరావుగారు లైన్ లైపు మెషినరి గురించి సందేహాలు వెలిబుచ్చారు. వాటన్నింటినీసక్రమంగా వుపయోగించ డానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. సభ్యులు యిచ్చిన కట్‌మెషిన్సు విత్‌డ్రా చేసుకొని, యీ డిమాండును పాస్ చెయ్యవలసిందిగా కోరుతున్నాను.

Mr. Deputy Speeker the Question is :

To reduce the allotment of Rs. 11,05,64,600/- for Administration of Justice by Rs. 100:-

For not providing legal aid to the poor and for not providing the first class Munsiff Magistrate Courts in all Taluk Headquarters and for not separating the Judiciary from the executive.

To reduce the allotment of Rs. 11,05,64,600/- for Adinistration of Justice by Rs. 100/-

ప్రభుత్వం అనేక పర్యాయములు పేదలకు న్యాయ సహాయ పథకం అమలు చేస్తున్నామని ప్రకటనలో తప్ప ఆచరణలో ఏమీ కన్పించటంలేదు. ఈ పథకం అమలు పర్చేదానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు. ఎంతమాత్రం ఆసక్తి చిత్తశుద్ధి లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 11,05,64,600/- for Administration of Justice by Rs. 100/-

కృష్ణా జిల్లా వుయ్యూరు తాలూకా కృష్ణాపురం గ్రామ శివారు మగ్గాని మాలపల్లి హరిజన వాడకు రహదారి ఎక్విజిషన్‌కు ల్యాండ్ ఓనర్‌కు హైకోర్టు స్టే యిచ్చినప్పుడు హరిజనులు తమ వాదన విన్పించుకొనుటకు లీగల్ ఎయిడ్ కోసం అర్జీ పెట్టుకోగా తిరస్కరించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 11,05,64,600/- for Administration of Justice by Rs. 100/-

వేలాది కేసులు కోర్టులలో పేరుకొని ఉండి సంవత్సరాల తరబడి పరిష్కరించకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 11,05,64,600/- for Administration of Justice by Rs. 100/-

మెదక్ జిల్లా నర్సాపూర్ తాలుకాలో ఇంతవరకు మునిసిఫ్ కోర్టు నిర్మాణంచెయ్యనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 11,05,64,600/- for Administration of Justice by Rs. 100/-

ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టులో ఎప్పటినుండి ఖాళీగా వున్న న్యాయమూర్తుల పదవులను భర్తీచేసి ఎంతోకాలంగా అపరిష్కృతంగావున్న కేసుల సంఖ్యను తగ్గించుటకు తగు చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 11,05,64,600/- for Administration of Justice by Rs. 100/-

సామాన్య ప్రజానీకమునకు భారంగా పరిణమించిన కోర్టు ఫీజును తీసుకోని రాష్ట్రప్రభుత్వ ఉదాసీన వైఖరి పట్ల నిరసనగా.

To reduce the allotment of Rs. 11,05,64,600/- for Administration of Justice by Rs. 100/-

గుంటూరు జిల్లా గుంటూరులో ప్రజల సౌలభ్యం నిమిత్తం హైకోర్టు బెంచి ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 11,05,64,600/- for Administration of Justice by Rs. 100/-

కృష్ణా జిల్లాలో నూతనముగా ఏర్పరచబడిన తాలూకా కేంద్రమైన నూయూరులో మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టును ఏర్పరచక పోవడంపట్ల,సదరు కోర్టుకు అవసరమైన భవనము నిర్మించుటకు బడ్జెటులో ప్రొవిజన్ పెట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 11,05,64,600/- for Administration of Justice by Rs. 100/-

ఆంధ్ర ప్రదేశ్ హైకోర్ట్ వారికి వర్యాల జిల్లా వరంగల్లుకో కోర్ట్ భవనము కొరకు స్థలముయిచ్చినప్పటికి నేటివరకు భవన నిర్మాణము చేపట్టనందులకు మరియు ప్రభుత్వము వారు తగిన శ్రద్ధ చూపనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 11,05,64,600/- for Administration of Justice by Rs. 100/-

For not observing rule of reservation in appointment of certain posts in the judiciary as public Prosecutors, Assistant Public Prosecutors etc.

To reduce the allotment of Rs. 74,26,95,000/- for Police Administration by Rs. 100/-

మన రాష్ట్రములో చాలా మంది యువకులను గ్రామాల్లో ఎన్‌కౌంటర్స్ పేరు మీద చంపినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 74,26,95,000/- for Police Administration by Rs. 100/-

రాష్ట్రంలో విచ్చలవిడిగా తాండవించుచున్నట్టి లంచగొండితనాన్ని, బ్లాక్ మార్కెట్‌ను అరికట్టలేకపోయిన ప్రభుత్వ అసమర్థతను ఖట్టి.

To reduce the allotment of Rs. 74,26,95,000/- for Police Administration by Rs. 100/-

Failure to take criminal action against the owner of Jai Hind Khandsari Factory in Vikarabad Taluk in Ranga Reddy district against his criminal acts in beating and assaulting Sri Pochi Reddy and other cane growers when they went to his factory to demand payment of cane price.

To reduce the allotment of Rs. 74,26,95,000/- for Police Administration by Rs. 100/-

For obstruction of legitimate collection of seniorage at the Koppaka Quarry, Anakapalli Taluk, Visakhapatnam District by local police in collsuion with the transport contractors.

To reduce the allotment of Rs. 74,26,95,000/- for Police Administration by Rs. 100/-

The Police department has been practically converted into a Volunteer wing of the Ruling classes and Ruling party. It has miserably failed to maintain law and order owing to its political partiality and corrupt practices. Some of the police personnel and officers themselves are indulging in rapes, decoities and murders even in the Police Stations besides abeting and encourageing the anti-social elements commiting such offences. Court orders are being violated by the Police. No recognition to the Police N.G.Os. Association has been accorded as yet. The assurances given by the Chenna Reddy Ministry regarding their grievances have not been implemented. Revengeful steps are taken against those who would and took part in the police agitation. Ban has not been lifted against Mareechika Novel.

To reduce the allotment of Rs. 74,26,95,000/- for police Administration by Rs. 100/-

In Nalgonda and Warangal districts especially in Narsampet erstwhile Police circle areas the congress (I) and Naxallites with the direct help of the Police have been intensifying unprecedented repression against the peoples movement led by the C.P.I. (M) with a view to liquidate it. During the last about 3 years. 35 C.P.I. (M) workers and supporters were killed in that area besides attacking about 200villages, torturing about 3,000 people, foisting false cases against 3000. people, raping 15 womon, looting or damaging the properties worth about Rs. 18 lakhs and driving out hundre of families from their houses. The death toll in Warangal district rose ю 45.

To reduce the allotment of Rs. 74,26,95,000/- for Police Administration by Rs. 100/-

నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాలలో రాజకీయ హత్యలు చేయుటకు హంతక దళాలు సాయుధంగా తిరుగుతున్నా చూచి చూడనట్లు ఉంటున్న విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 74,26,95,000/- for police Administration by Rs. 100/-

కృష్ణా జిల్లా వుయ్యూరు పోలీసు స్టేషన్ పరిధిలో జూదము, బ్రాకెట్టు కాటన్ మార్కెట్‌లు నడపబడుచూ పర్యవసానంగా గృహ దొంగతనములు. అరాచక చర్యలు పెరగడానికి దోహద పడుతూ వున్న పరిస్థితికి నిరసనగా.

To reduce the allotmant of Rs. 74,26,95,000/- for police Administration by Rs. 100/-

ప్రజా బాహుళ్యమునకు ధన, మాన, ప్రాణ రక్షణ కల్గించి ప్రజాస్వామ్య ప్రభుత్వ పరిపాలనా విధానము, రాజ్యాంగముల పట్ల ప్రజలలో విశ్వాసము కల్గించ వలసిన పోలీసు డిపార్టుమెంటులో హద్దులేని అవినీతి, దుర్నడక, క్రమశిక్షణా రాహిత్యం, పైశాచిక ప్రవృత్తి పెచ్చురిల్లి పోలీసు స్టేషన్లలోనే మానభంగములు అనవసరంగా తుపాకి కాల్పులు జరుపుతూ వుండటం పట్ల నిరసనగా.

To reduce the allotment of Rs. 74,26,95,000/- for police Administration by Rs. 100/-

రాష్ట్రంలో మానభంగములు విపరీతంగా పెరిగిపోతున్నవి. యిట్టి దురాగతుల చర్యలు సకాలములో అరికట్టటంలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 74,26,95,000/- for Police Administration by Rs. 100/-

రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడటంలో సంపూర్ణంగ విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 74,26,95,000/- for Police Administration by Rs. 100/-

వారాలు నెలలు లాకప్‌లలో వేసి చిత్రహింసలు పెట్టుచున్న పోలీసు అధికార్ల పై చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 74,26.95,000/- for Police Administration by Rs. 100/-

మధ్యయుగాల నాటి నేర పరిశోధన విధానాలే అమలు చేస్తూ ఏ నేరంచేయని పౌరులను గొడ్లను బాదినట్లు బాదుచున్నప్పటికి పట్టించుకోని ప్రభుత్వం విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 74,26,95,000/- for Police Administration by Rs. 100/-

నల్లగొండ జిల్లా మునికుంట్ల హరిజనుడు బుచ్చయ్యను కొట్టినందుకు పెద్దకొండారం సబ్ ఇన్స్పెక్టరుపై చర్య ఇంతవరకు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 74,26,95.000/- for Police Administration by Rs. 100/-

నల్లగొండ జిల్లా రాయినిపాలెం హరిజనులను 28-6-82 నుండి 15 రోజులు అక్రమ నిర్బంధంలో ఉంచి చిత్రహింసలు పెట్టి నవాడపల్లి ఎస్.ఐ గారిపై చర్య తీసుకోనందుకు.

To reduce the allotment fo Rs. 74,26,95,000/- for Police Administration by Rs. 100/-

నరహరి అనే టీచరు చెయ్యి విరుగగొట్టి అతని కుమారులను నిర్బంధించి అక్రమంగా చిత్రహింసలపాలైన నల్లగొండ ఎస్.ఐ. బషీర్‌పై చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 74,26,95,000/- for Police Administration by Rs. 100/-

The Police has failed in tracing the killers of Dr. Sinha and his family killed in Hyderabad in 1980.

To reduce the allotment of Rs. 74,26,95,000/- for Police Administration by Rs. 100/-

రాష్ట్రములో పోలీసు సిబ్బంది విచక్షణా రహితంగా, కాల్పులు లాఠీ చార్జీలు మానభంగాలు, అవినీతి, ఆశ్రిత పక్షపాత వైఖరి బాధ్యతా రహిత విధానము, నిర్లక్ష్య వైఖరి గూర్చి ఎన్ని సార్లు ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పటికి ప్రభుత్వ చర్య లేకపోవుటకు నిరసనగా.

To reduce the allotment of Rs. 74,26,95,000/- for Police Administration by Rs. 100/–

1-5-82 నాడు పట్టపగలు శ్రీ టి.ఎన్. మోహన్‌రెడ్డి అను విద్యార్థిని చంపివేస్తారని పోలీసుకు తెలిసికూడ, హంతకులను ముందు అరెస్టు చేయక మరియు అతనికి సరియైన రక్షణ కల్పించటం విఫలం చెందినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 74,26,95,000/- for Police Administration by Rs. 100/-

వరంగల్లు జిల్లా పర్కాల తాలూకా వెంకటాపురం గ్రామములో పోలీసు క్యాంప్ మే 1982 నుండి ఉండగా, జూన్ నెలలో సి. లక్ష్మణ్‌రావు యింట్లో బి.జె.పి. కార్యకర్తలు దొంగతనము చేసినట్లు అసత్యము కేసుపెట్టి నేటి వరకు పోలీసు కేసు ఉపసంహరించుకోనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 74,26,95,000/- for Police Administration by Rs. 100/–

మే 1982 లో బి. జె. పి. సర్పంచ్ శ్రీ బాపురావు గారిని మధ్యాహ్నము 1 గంటకు హత్యచేసిన హంతకులతో కుమ్మక్కై లోకల్ పోలీసు హంతకులను గ్రామమునకు తీసికొని పోలేదు మరియు కేసు మీద సరిగా విచారణ జరపటం లేదు దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 74,26,95,000/- for Police Administration by Rs. 100/-

వరంగల్లు జిల్లా చిట్యాల తాలూకా చైనుపాక గ్రామములో మేలో శ్రీ రాజయ్యగారి భార్యను, చెల్లెలును మానభంగముచేసి బావిలో పారవేసినారని, అతను ఎస్. పి. గారికి మొరపెట్టుకున్నప్పటికి సరియైన విచారణ జరపక కేవలము కాకతాళీయముగా జరిగినదని పోలీసు చిత్రించి సరియైన విచారణ జరపనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 74,26,95,000/- for Police Administration by Rs. 100/-

26-6-82 నాడు పర్కాల తాలూకా గోవిందాపురం వరంగల్లు జిల్లాలో శ్రీ రామస్వామినిహత్యచేసిన సర్పంచ్ చిన్న గ్రామములవలన పర్కాల నుండి వరంగల్లు ఎం. జి. ఎం. కు తరలించగా, పోలీసు దొరకక పారి పోయినాడు. ఇది పోలీసు యొక్క అశ్రద్ధ కారణం. అతనిపై సరియైన కేసును ఆమోదము చేయనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 74,26,95,000/- for Police Administration by Rs. 100/-

అవినీతి ప్రాబల్యము పెరిగిపోయినందుకు దానిని ప్రభుత్వం అరికట్టలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 74,26,95,000/- for Police Administration by Rs. 100/-

Failure of the Governments to attach Jandrapet to Vetapalem Police Station which is nearer than Epripalem to which it is now attached. (in Praksam District).

To reduce the allotment of Rs. 5,35,90,000/- For Jails Administration by Rs. 100/-

No progressive reforms have been brought forth to charge the Jail conditions converting them into reform centres. No minimum needs of the prisoners are met with Even the meagre ration being given is being largely misapporiated by the Jail authorities. No progressive literature is being allowed into Jails. Undertrail prisoners are being kept in Jails for years together with out trial or release. Jail jawans demands are not conceded.

To reduce the allotment of Rs. 5,35,90,000/- for Jails Administration by Rs. 100/-

అనేక దుర్ఘటనలకు పూర్వం నిర్మించబడిన సెంట్రల్ జైళ్ళు జిల్లా

జైళ్ళు, తాలుకా జైళ్ళలో ఖైదీల ఉపయోగార్థము సెప్టిక్ లెట్రిన్స్ నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5,35,90,000/- for Jails Administration by Rs. 100/-

జైళ్ళలో ఖైదీలకు సక్రమమైన తిండి పరిశుభ్రమైన వసతితో పాటు వారి అపరాధాలందు పెరోల్ ఇవ్వడంలో జాప్యం చేస్తున్న విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 5,35,90,000/- for Jails-Administration by Rs. 100/-

Failure of the Goverment to prevent corrup tion and nepotisn in Jails Administration.

DEMAND NO. XV — STATIONERY AND PRINTING: DEPARMENT : Rs. 20,70,34,000/-

To reduce the allotment of Rs. 20,70,34,000/- for Stationery & Printing Department by Rs. 100/-

No Government Printing Press has been established in Warangal and Visakhapatnam. The work at Vijayawada is very tardy. The efficiency of the press at Hyderabad and Kurnool is failing down day by day. the efficiency of the Government Press is not being increased to cope with our needs. Mismanagement and corruption is rempant.

To reduce the allotment of Rs. 20,70,34 000/- for Stationery and Printing Department by Rs. 100/-

అధునాతనముద్రణా యంత్రాలు ప్రవేశ పెట్టి సకాలంలో పాఠ్య పుస్తకాలు ముద్రించలేని విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 20,70,34,000/- for' Stationery and Printing Department by Rs. 100/-

Government's failure to mintain . efficiency and prevent corruption in the Printing Department.

DEMAND NO. XVII-FIRE SERVICES- Rs. 4,15,87,000/-

To reduce the allotment of Rs. 4,15,87,000/- for Fire Services by Rs. 100/-

For not providing atleast one Fire Station at the Headquarters of eveiy taluk.

To reduce the allotment of Rs. 14,15,87,000/- for Fire Services by Rs. 100/-

Expansion of Fire Services not even to minimum extent. Many taluk Headquarters are withhout fire service stations. In the existing stations old and condemned vehicles have not been replaced with new ones. The demands of the fire service staff have not been conceded.

To reduce the allotment of Rs. 4,15,87,000/- for Fire Services by Rs. 100/-

కృష్ణాజిల్లా వుయ్యూరు గ్రామంలో య. 1-00 శెంట్లు స్థలమును ఫైరు స్టేషను నిమిత్తము కొని డైరెక్టరు, ఫైర్ సర్వీసు వారి పేరున రిజిస్టరు చేసివప్పటికి, 1982-83 బడ్జెట్‌లో వుయ్యూరులో ఫైర్ స్టేషన్ స్థాపించుటకు నిర్ణయం తీసికొనసందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4,15,87,000/- for Fire Services by Rs. 100/-

ముస్నాబాదులో ఫైర్ సర్వీస్ నెలకొల్పనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4,15,87,000/- for Fire Services by Rs. 100/-

For not providing a Fire Service Station at Ponnur.

To reduce the allotment of Rs. 8,28,94,500/- for Treasury & Accounts Administration by Rs. 100/-

నల్లగొండ జిల్లా నకిరేకల్ తాలూకాలో ఇంతవరకు సబ్-ట్రెజరి ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 8,28,94,600/- for Treasury & Accounts Administration by Rs. 100/-

Government's failure to stop wasteful expenditure.

To reduce the allotment of Rs. 50,24,91,000/- for Pensions by Rs. 100/-

The disposal of pension cases is very turdy and the pensioners are being harassed.

To reduce the allotment of Rs. 50,?4,91,000/ for Pensions by Rs 100/

Since the Government have not accepted to enhance the the pension to the minimum Rs. 200/- per month and the pension rules have not been revised suitably enhancing the pensioners to get their pensions sanctioned and drawn without being subjected to prolonged cumbersome procedure and harassment.

To reduce the allotment of Rs. 50,24,91,000/- for Pensions by Rs. 100/-

For inordinate delay in disbursing pensions.

To reduce the allotment of Rs. 14,82,50,000/- for Loans to Government Servants and other miscellaneous loans by Rs. 100/-

To prevent corruption in granting loans.

Mr. Dy. Speaker: The Cut motions are negatives

MR. DEPUTY SPEAKAR : The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 11,05,64,600 under Demand No. III- Administration of Justice.',

"That the Governmant be granted a sum not exceeding Rs. 74,26,95,000 under Demand No. XIII- Police Administration."

That the Government be granted a sum not exceeding Rs. 5,35,90,000 under Demand No. XIV- Jails Administration."

"That the Government be granted a sum not exceeding Rs. 4,15,87,000 under Demand No. XVII- Fire Services."

"That the Government be granted a sum not exceeding Rs. 8,28,94,500 under Demand No. XVI- Treasury nd Accounts Administration."

"That the Government be granted a sum not exceeding Rs. 50,24,91,000 under Demand No.XVIII- Pensions."

"That the Government be granted a sum not exceeding

Rs. 14,82,50,000 under Demand No. LII– Loans to Government Servants and other Miscellaneous Loans."

"That the Government be granted a sum not exceeding Rs. 9,96,36,000 under Demand No. XV–Stationery and Printing Department."

The Motion was adopted and the Demands were granted.

7.28 p.m. MR. DEPUTY SPEAKER : The House now stands adjourned till 8.30 a.m. tomorrow, the 31st August, 1982.

(The House, then adjourned till 8.30 a m. on 31st August-1982.)

-o—